RNI No. APTEL/2006/17880 www.bharathasakthi.com



# భారత శక్తి

తెలుగు దినపత్రిక
VOICE OF INDIAN
Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal



సంపుటి: 19 సంచిక:235 హైదరాబాద్, ఆదివారం, 23 మార్చి 2025 పేజీలు: 12 వెల: 1.00

# వారి డామినేషన్ వద్దు.. ఆ మార్గాలను అనుసరించాల్సిందే అన్న రేవంత్

చెన్నై, మార్చి 22: డీలిమిటేషన్‌లో అన్యాయం జరగకుండా దక్షిణాది రాష్ట్రాలు ఉమ్మడిగా పోరాటం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ( పిలుపునిచ్చారు. ఫెయిర్ డిలిమిటేషన్ జేఏసీ సమావేశంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. దక్షిణాది రాష్ట్రాలు ఉద్యోగ ఉపాధి కల్పనల్లో పాటు జీడీపీ పెరుగుదల సంక్షేమ పథకాల అమలు వంటి అన్నిటిలోనూ ముందంజలో ఉ ందన్నారు. బీహార్ ఒక రూపాయి కేంద్రానికి పన్ను కడితే ఆరు రూపాయలు పొందుతోందని.. ఉత్తరప్రదేశ్ రెండు 30 పైసలు పొందుతోందని తెలిపారు. అయితే కర్ణాటక 26 పైసలు, తమిళనాడు 16 పైసలు, తెలంగాణ 42 పైసలు పొందుతోందని చెప్పుకొచ్చారు. జనాభా ప్రాతపదికన డీలిమిటేషన్‌ను దక్షిణాది రాష్ట్రాలు అంగీకరించవని వెల్లడించారు.

యూపీ, ఎంపీ, బీహార్ తదితర రాష్ట్రాల డామినేషన్ అంగీకరించేది లేదన్నారు. 2026లో మోడీ డీలిమిటేషన్ అమలు చేయదలిస్తే ఇందిరాగాంధీ, వాజ్‌పేయి మార్గాలు అనుసరించాలని చెప్పుకొచ్చారు. డీలిమిటేషన్ రాష్ట్రాల అంతర్గతంగా చేస్తూ మహిళా రిజర్వేషన్, ఇతర రిజర్వేషన్లు అమలుకు పూనుకోవాలని అన్నారు. ప్రస్తుత 534 సీట్లలో దక్షిణాదికి 130 సీట్లు ఉందని... అంటే 24 శాతం ఉందన్నారు. దీన్ని 33 శాతానికి పెంచాలని... ఆ విధంగా దక్షిణాది రాష్ట్రాల సీట్లు మరింత పెంచాలని సీఎం రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

పునర్విభజనపై తమిళనాడు సీఎం స్టాలిన్ (%ఋఎఔశ్రీఋఒబ జవీ శ్ఖశ్రీఱఅ%) కీలక వ్యాఖ్యలు చేశారు. పునర్విభజన న్యాయసమ్మతంగా జరిగే వరకు తాము దానిని అంగీకరించలేమని స్పష్టం చేశారు. పార్లమెంట్ స్థానాలను తగ్గించడం తీవ్రమైన ముప్పుగా మారుతుందన్నారు. జనాభా నియంత్రణలో విజయం సాధించినందుకు తమకు శిక్ష విధించబడుతోందన్నారు. ఇప్పటికే మణిపూర్‌కు పార్లమెంట్‌లో పరిమిత ప్రాతినిధ్యం ఉండటం వల్ల



వారి గొంతుక నిశ్శబ్దం చేయబడుతోందని సీఎం స్టాలిన్ చెప్పుకొచ్చారు.

కాగా.. తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన చెన్నైలో దక్షిణాది రాష్ట్రాల సమావేశం జరిగింది. డీలిమిటేషన్‌పై దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ప్రతిపక్షాల నేతలు సమావేశమై చర్చించారు. ఈ సమావేశానికి సీఎం రేవంత్, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ గౌడ్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి హాజరవగా... కేరళ సీఎం పినరయి విజయన్, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కూడా ఇందులో పాల్గొన్నారు.

# జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల జరిగితే.. దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం : కేటీఆర్

చెన్నై : డీలిమిటేషన్ వలన దక్షిణాదికి జరగనున్న నష్టాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అద్భుతంగా తెలియచెప్పారు. ఇది కేవలం పార్లమెంటులో ప్రాతినిధ్యానికి సంబంధించిన అంశం మాత్రమే కాదు. నిధులు కేంద్రీకృతం కావడంతో పాటు.. ఆర్థిక నియంతృత్వానికి దారి తీస్తుందని%ౌ% దక్షిణాది భవిష్యత్తును కాలరాస్తుందని కేటీఆర్ వివరించారు. దేశం ప్రజాస్వామిక దేశమైనా%ౌ% భిన్న అస్తిత్వాలు, సంస్కృతులు కలిగిన ఒక సమాఖ్య రాష్ట్ర అన్న విషయాన్ని కేటీఆర్ గుర్తుంచుకోవాలన్నారు.

కేవలం జనాభా ఆధారంగా సీట్ల పెరుగుదల గనుక జరిగితే దేశ సమాఖ్య స్ఫూర్తికి తీవ్ర విఘాతం కలిగే ప్రమాదం ఉన్నది అని కేటీఆర్ అన్నారు. మనమందరం భారతీయులం.. అయితే మనందరికీ ఆయా ప్రాంతాల అస్తిత్వం ఉందన్న విషయాన్ని మర్చిపోవద్దు. విభిన్న భాషలు సాంస్కృతిక అస్తిత్వాలతో కూడిన ఒక సమైక్య దేశం అన్న విషయాన్ని మర్చిపోకూడదు అని కేటీఆర్ సూచించారు. చెన్నైలో జరుగుతున్న డీలిమిటేషన్ సదస్సులో కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు.

హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది..

కేసీఆర్ ఆధ్వర్యంలో 14 సంవత్సరాల పాటు తెలంగాణ ఉ ద్యమం నడిపించారు. మెజార్టీ నియంతృత్వం మందబలం ఉ న్నప్పుడు జరిగే నష్టాలు మా తెలంగాణ ప్రజలకు తెలుసు.. తెలంగాణ ఉద్యమ కాలంలో ఢిల్లీలో ఉన్న మందబలంతో పాటు సమైక్య రాష్ట్రంలోని మెజార్టీ నాయకత్వం పైన పోరాటం చేసి 14 సంవత్సరాల అనంతరం తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చుకున్నాము. దీనివల్లనే 14 సంవత్సరాలు పట్టింది అనేక ఉద్యమాలు చేయాల్సి వచ్చింది. తమిళనాడు ప్రజల నుంచి అనేక అంశాలు స్ఫూర్తి తీసుకుంటాము. అస్తిత్వం కోసం, హక్కుల కోసం కొట్లాడడంలో తమిళనాడు స్ఫూర్తినిచ్చింది.. ద్రవిడ ఉద్యమం సమైక్య దేశంలో తమ హక్కులు సాధించుకోవడానికి రాష్ట్రాలకు ఒక దిక్సూచి లెక్క పనిచేస్తుంది అని కేటీఆర్ పేర్కొన్నారు.

వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు..

కేంద్ర ప్రభుత్వ ప్రస్తుత డిలిమిటేషన్ వల్ల అనేక నష్టాలు జరుగుతున్నాయి. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ వివక్షపూరిత విధానాల వలన దక్షిణాదికి అనేక నష్టాలు జరుగుతున్నాయి. దేశ అభివృద్ధి కోసం పని చేసినందువలన ఈరోజు నష్టం జరుగుతుంది. మనమంతా ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థలో ఉ న్నాం. ప్రజాస్వామ్యం మందబలం ఆధారంగా నడవరాదు. మందబలం ఉన్నందువలన నియంతృత్వం రావద్దు. దేశ అభివృద్ధిలో ముందు వరుసలో ఉన్న రాష్ట్రాలకు నష్టం



కలిగిస్తూ%ౌ% దేశాన్ని వెనక్కి నడుస్తున్న రాష్ట్రాలకి ఈ డిలిమిటేషన్ విధానం లాభం చేకూరుస్తుంది. పరిపాలన ఆర్థిక అభివృద్ధిలో దక్షిణాది రాష్ట్రాలు దేశానికి ఆదర్శంగా ఉన్నాయి కానీ దానివల్లనే తీవ్రమైన నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని కేటీఆర్ పేర్కొన్నారు.

దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి..

దేశానికి 36 శాతం జిడిపిలో భాగస్వామ్యం ఉన్న దక్షిణాది రాష్ట్రాలు శిక్షింపబడుతున్నాయి. డీలిమిటేషన్ అంశం కేవలం పార్లమెంట్ ప్రాతినిధ్యం తగ్గడానికి పరిమితం కాదు. ఆర్థికపరమైన నిధుల కేటాయింపుల్లో కూడా తీవ్రమైన నష్టం జరగబోతుంది. వీటి కేటాయింపుల్లో కూడా అధికారం పూర్తిగా కేంద్రీకృతమై నియంతృత్వం వైపు దారితీసే అవకాశం ఉన్నది. ఆర్థిక వనరుల కేంద్రీకృతం జరగడం వలన భవిష్యత్తులోనూ ప్రస్తుతం ఉన్న దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న నిధుల కేటాయింపులు అన్యాయం మరింతగా పెరుగుతుంది. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వ వివక్ష కొత్త కాదు. కానీ ఈ మధ్యకాలంలో ఈ వివక్ష అన్యాయం మరింత పెరిగింది అని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

అభివృద్ధి చెందిన రాష్ట్రాలు, ప్రాంతాలకు నష్టం..

ప్రస్తుతం బీజేపీ సారథ్యంలోని కేంద్ర ప్రభుత్వం దీన్ని మరింత పెంచేలా డీ లిమిటేషన్ అంశాన్ని ముందుకు తీసుకువచ్చింది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన బుల్లెట్ రైలు వంటి ప్రాజెక్టులన్ని ఉత్తరాదికే పరిమితం అవ్వడం ఇందుకు ఒక ఉదాహరణ. బీజేపీ సారథ్యంలోని కేంద్రం ఈ విధంగా దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయం పైన పుండుపైన ఉప్పురుద్దినట్టుగా వ్యవహరిస్తున్నది. ఆదర్శవంతమైన సమైక్య రాష్ట్ర దేశంలో ఒక ప్రాంతం ఇంకో ప్రాంతం పైన ఆధిపత్యం చలాయించే విధంగా ఉండరాదన్నది ప్రజాస్వామ్యస్ఫూర్తి . ఇది కేవలం ఉత్తర దక్షిణాది రాష్ట్రాల వ్యవహారం కాదు అభివృద్ధి చెందిన రాష్ట్రాలు ప్రాంతాలకు నష్టం జరుగుతున్న అంశం అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తాం.. కేసీఆర్ కీలక వ్యాఖ్యలు

హైదరాబాద్ : రాబోయే రోజుల్లో అధికారం మళ్లీ బీఆర్ఎస్‌దే అని పార్టీ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తేల్చిచెప్పారు. రాష్ట్రంలో సింగిల్‌గానే మళ్లీ అధికారంలోకి వస్తామని స్పష్టం చేశారు కేసీఆర్. 'గోదావరి కన్నీటి గోస' పేరుతో గోదావరి నది నుంచి కొండపోచమ్మసాగర్ వరకు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పాదయాత్ర నిర్వహించి.. ఇవాళ మధ్యాహ్నం



ఎర్రవెల్లిలోని కేసీఆర్ వ్యవసాయ క్షేత్రానికి చేరుకున్నారు. వ్యవసాయ క్షేత్రంలో కోరుకంటి చందర్ పాదయాత్ర బృందంతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేసీఆర్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు.

%బెల్లం ఉన్న దగ్గరకే ఈగలు వస్తాయి. తెలంగాణను దోచుకోవడానికి కొందరు సిద్ధంగా ఉన్నారు. పదేళ్లు తెలంగాణలో ఎలాంటి ఇబ్బందులు లేవు. తెలంగాణ ఇప్పుడు సమస్యల వలయంలో చిక్కుకుంది. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. తెలంగాణ హక్కుల కోసం పోరాడాలి. అందరూ ఒక్కో కేసీఆర్‌లా తయారు కావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

కాంగ్రెస్ నోటికొచ్చిన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చింది. కానీ ఒక్క హామీ కూడా నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో పెట్టనున్న రైతు బంధు, కల్యాణ లక్ష్మీ ఇచ్చిన ఘనత బీఆర్ఎస్‌దే. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి అని కేసీఆర్ సూచించారు.

ఏపీలో కూటమి లేకుంటే చంద్రబాబు గెలిచేవాడు కాదు. బలవంతంగా మనల్ని ఆంధ్రాలో కలిపారు. ఈ నేలపై ఎవరు శాశ్వతం కాదు. ఆనాడు మోడీ నా మెడపై కత్తి పెట్టిన తెలంగాణ కోసం నేను ఎక్కడ వెనకడుగు వేయలేదు. తెలంగాణ కోసం ఎప్పటికైనా పోరాడేది బీఆర్ఎస్ మాత్రమే. రామగుండంలో గెలిచిన ఎమ్మెల్యే ఓ సన్నాసి. తెలంగాణని ఆనాడు ఇందిరాగాంధీ మోసం చేసింది అని కేసీఆర్ ధ్వజమెత్తారు.

# ఆ రేసులో నేను లేను.. తేల్చిచెప్పేసిన బండి సంజయ్

హైదరాబాద్, మార్చి 22: తెలంగాణ బీజేపీ నూతన అధ్యక్షుడి ( ఎంపిక త్వరలోనే జరుగనుంది. ఈ పదవి కోసం పార్టీలోని ఆశావాహులు ఎదురుచూస్తున్న పరిస్థితి. ఆ పదవి తమకే రావాలని పలువురు సీనియర్ నేతలు కోరుకుంటున్నారు. ఇదిలా ఉండగా... తెలంగాణ రాష్ట్ర నూతన బీజేపీ అధ్యక్షుడిగా బండి సంజయ్ ( అంటూ గత కొద్దిరోజులుగా ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ క్రమంలో బీజేపీ అధ్యక్షుడి పదవిపై వస్తున్న వార్తలకు కేంద్రమంత్రి ఫుల్‌స్టాప్ పెట్టేశారు. 'నేను రాష్ట్ర అధ్యక్ష రేసులో లేను, నాకే రావాలని కోరుకోవడం లేదు' అని తేల్చి చెప్పేశారు. అలాగే సోషల్ మీడియా, మీడియాలో వచ్చే పేర్లపై, ప్రచారం చేసుకునే నేతలపై అధిష్టానం సీరియస్‌గా ఉందని కేంద్రమంత్రి వెల్లడించారు.



బండి సంజయ్ ఇంకా మాట్లాడుతూ.. డీలిమిటేషన్‌పై చెన్నైలో తమిళనాడు సీఎం స్టాలిన్ అధ్యక్షతన జరుగుతున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంపై స్పందించారు. స్టాలిన్ మీటింగ్‌లో ఉన్నది అందరూ దొంగలే అంటూ కామెంట్స్ చేశారు. లిక్కర్ స్కామ్, ల్యాండ్ స్కామ్ ముఠాలు మీటింగ్ పెట్టుకున్నాయని దుయ్యబట్టారు. మీటింగ్‌లో పాల్గొన్న పార్టీలకు అవినీతి చరిత్ర ఉందన్నారు. కేసీఆర్ కుటుంబానికి నోటీస్ ఎందుకు ఇవ్వవు రేవంత్ అని ప్రశ్నించారు.

# తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు.. పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క సెటైర్లు

హైదరాబాద్: అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డిపై మంత్రి సీతక్క ( ఆగ్రహం వ్యక్తం చేశారు. 'తమ్ముడూ నీ లైఫ్ స్టైల్ వేరు..నా లైఫ్ స్టైల్ వేరు' అని సీతక్క చెప్పారు. ములుగు నియోజకవర్గంలో తాను తిరిగినట్లు నువ్వు తిరగలేవు అని చెప్పారు. ప్రజలకు ఎవరు ఎక్కువ అందుబాటులో ఉంటారో తేల్చుకుందామని సవాల్ విసిరారు. సన్నవడ్లకు బోనస్ ఇవ్వడం లేదన్న కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను మంత్రి సీతక్క ఖండించారు.



హైదరాబాద్‌లో తిరిగే వాళ్లకు రైతులకు బోనస్ వస్తుందో లేదో తెలుస్తుందా అని ప్రశ్నించారు. రైతులతో సంబంధం లేకుండా హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నేతలు తిరుగుతున్నట్లు ఉందని విమర్శించారు. బోనస్ ఇస్తామని చెప్పి రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం బోగస్ చేసిందని ఆరోపించారు. వరి వేస్తే ఉరి అన్నది మాజీ సీఎం కేసీఆర్ కాదా అని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం సన్నవడ్లకు రూ.1200 కోట్లు బోనస్ ఇచ్చిందని గుర్తుచేశారు. ఇంకా ఎవరికన్నా రాకపోతే అవి కూడా ఇస్తామని స్పష్టం చేశారు. రైతు కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇస్తున్నామని ప్రకటించారు. భూమి లేని వాళ్లకే కూలీ భరోసా ఇస్తున్నామని చెప్పారు. కొంత భూమి ఉన్న కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇవ్వాలనే అంశం పరిశీలనలో ఉందని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# చెన్నైలో బీఆర్ఎస్, కాంగ్రెస్ చెట్టాపట్టాల్ ?

హైదరాబాద్, మార్చి 22

సీఎం రేవంత్, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య ఏ అంశంలోనూ ఏకాభిప్రయం ఉండదని అనుకుంటారు. కానీ.. దక్షిణాదికి అన్యాయం విషయంలో ఇద్దరి మధ్య ఏకాభిప్రాయం వచ్చింది. స్టాలిన్ నేతృత్వంలో పోరాడేందుకు వారు సిద్ధమయ్యారు. శనివారం చెన్నైలో నిర్వహించిన దక్షిణాది రాష్ట్రాలకు చెందిన కీలక పార్టీల నేతల సమావేశానికి రేవంత్ తో పాటు కేటీఆర్ కూడా హాజరయ్యారుభారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం చెన్నైకి వెళ్లింది. డీలిమిటేషన్ విధానంపై చర్చించేందుకు చెన్నైలో జరగనున్న దక్షిణాది రాష్ట్రాల సమావేశంలో పాల్గొన్నారు. ఈ సదస్సులో ప్రస్తుత డీలిమిటేషన్ విధానం వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న , భవిష్యత్తులో జరగబోయే నష్టాలను ఎండగడుతూ, ఈ అన్యాయాన్ని నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై కేటీఆర్ ప్రసంగించారు. కేటీఆర్ నాయకత్వంలో పలువురు బిఅర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులతో కూడిన బృందం ఈ సమావేశంలో పాల్గొంది. ప్రస్తుత డీలిమిటేషన్ విధానం దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యాన్ని బలహీనపరుస్తుందని, దీని వల్ల దేశ ఆర్థికాభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్న ఈ రాష్ట్రాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేటీఆర్ ఈ సందర్భంగా హెచ్చరించారు. ఆది నుంచి ఈ విధానాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్న బీఆర్ఎస్, తన పార్టీ విధానాన్ని సమావేశంలో వివరించింది. దక్షిణాది రాష్ట్రాలకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి, దాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, ఈ అంశంలో అందరికన్నా ముందుండి పోరాడుతున్న పార్టీ భారత రాష్ట్ర సమితి అని కేటీఆర్ పేర్కొన్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి, దేశ ప్రగతికి బాటలు వేసిన ఈ రాష్ట్రాల ప్రజల భవిష్యత్తు కోసం కలిసి నిలబడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సమావేశం దక్షిణాది రాష్ట్రాల ఐక్యతను బలోపేతం చేసి, కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదిస్తున్న డీలిమిటేషన్ విధానంపై బలమైన వ్యతిరేకతను కేంద్రానికి చాటనుందని బీఆర్ఎస్ నాయకత్వం భావిస్తోంది.మరో వైపు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ హాజరయ్యారు. కర్ణాటక నుంచి డిప్యూటీ సీఎం శివకుమార్ హాజరు కాగా... తెలంగాణ సీఎం కూడా హాజరవ్వాలని శుక్రవారమే నిర్ణయించుకున్నారు.. స్టాలిన్ ఇండియా కూటమిలో కీలక నేత. ఆయన నిర్వహించే సమావేశానికి స్థాయి తగ్గకుండా వెళ్లాలని హైకమాండ్ సూచించడంతో రేవంత్ కూడా వెళ్లారు. ముందుగా పీసీసీ చీఫ్ ను పంపాలనుకున్నారు.ఇప్పుడు ఇద్దరూ చెన్నైకి చేరుకున్నారు.ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ తెలంగాణలో కాంగ్రెస్ పై పోరాడుతోంది.మరో వైపు ఆ పార్టీ తో కలిసి బీజేపీపై పోరాడేందుకు సిద్ధమవుతోంది. ఇది తెలంగాణలో కొన్ని రాజకీయ సమీకరణాలను మార్చే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటి వరకూ బీజేపీని .. బీఆర్ఎస్ పల్లెత్తు మాట అనడం లేదు. ఇప్పుడు కాంగ్రెస్ తోనూ కలిసి పని చేయాల్సిన పరిస్థితి వచ్చింది. దీన్ని బీఆర్ఎస్ ఎలా తన రాజకీయ విధానాలకు అనుగుణంగా మార్చుకుంటారన్నది ఆసక్తికరం.

## జల్లెడ పట్టి మరీ ఏరేస్తున్నారు...

ఐదు దశాబ్దాలుగా దేశంలో అతి పెద్ద శాంతిభద్రత సమస్యగా కొనసాగిన మావోయిస్టు ఉద్యమం చివరి దశకు చేరుకుందా? అవుననే అనిపిస్తోంది. 2026 మార్చి నాటికి 'మావోయిస్టు రహిత భారత్'గా దేశాన్ని మారుస్తామని గత ఏడాది కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఏ ఉద్దేశంతో ప్రకటించారో తెలియదు కానీ అప్పటినుంచి మావోయిస్టులకు స్థావరంగా ఉన్న బస్తర్ ప్రాంతంలో పెద్ద ఎత్తున మావోస్టులను ఏరివేస్తున్నారు. గురువారం ఒకే రోజు ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, కాం కేర్ జిల్లాల్లో జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో పెద్ద సంఖ్యలో మావోయిస్టులు మృతి చెందినట్లుగా వార్తలు వస్తున్నాయి. ఈ ఎదురు కాల్పుల్లో ఓ జవాను కూడా చనిపోయినట్లు చెబుతున్నారు. గత ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మావోస్టుల ఏరివేత ఉధృతమైంది. ఓ నివేదిక ప్రకారం ఈ ఏడాది జనవరి 22 నాటికి 344 మంది మావోస్టులు మృతి చెందగా ఒక్క ఛత్తీస్‌గఢ్‌లోనే 283 మంది చనిపోవడం గమనార్హం. ఛత్తీస్‌గఢ్‌లో ఈ ఏడాది చోటు చేసుకున్న అతిపెద్ద ఘటనల్లో తాజా ఎన్‌కౌంటర్ రెండోది. గత ఫిబ్రవరి 9న బీజాపూర్ జిల్లాలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 31మంది మావోయిస్టులు మృతి చెందా రు. ఈ ఏడాది మూడు నెలల్లోనే దాదాపు 90 మంది నక్సల్స్ మృతి చెం దినట్లు అంచనా. వీరిలో పలువురు మావోయిస్టు అగ్రనేతలు కూడా ఉన్నారు. 2026 మార్చి చివరినాటికల్లా దేశాన్ని 'మావోయిస్టు రహిత భా రత్'గా మారుస్తామని అమిత్ షా ప్రకటించడం వెనుక పక్కా ప్రణాళిక ఉ న్నట్లు కనిపిస్తోంది. గత దశాబ్దకాలంగా ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితంగా మావోయిస్టు ఉద్యమం గణనీయంగా బలహీనమయినట్లు అమిత్ షా చెబుతున్నారు. గత ఏడాది కాలంగా బస్తర్‌లో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో పౌరులు, భద్రతా జవాన్ల మర ణాలు అతి తక్కువగా ఉన్న మాట వాస్తవమే. అదే సమయంలో పెద్ద సం ఖ్యలో మావోయిస్టు కేడర్, నేతలు పోలీసుల ఎదుట లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిశారు. అయినా ఇంకా కొందరు మాత్రం లొంగి పోవడానికి ఇష్టపడడం లేదని, వారు తీవ్ర పరిణామాలను ఎదుర్కోవలసి వస్తుందని అమిత్ షా అనేక సందర్భాల్లో హెచ్చరించారు. ఒకప్పుడు భద్రతా దళాలు అడుగు పెట్టడానికి భయపడే బస్తర్ ప్రాం తంలో మావోయిస్టు ఉద్యమం అంతిమ దశకు చేరుకోవడానికి కారణాలేమిటి? ప్రభుత్వం అనుసరిస్తున్న మూడంచెల వ్యూహమే దీనికి ప్రధాన కారణం. మావోయిస్టుల హింసను అదుపు చేయడానికి కౌంటర్ టెర్రరి జం దళాల ఆపరేషన్‌ను పెద్ద ఎత్తున చేపట్టడంతో పాటు స్థానిక ప్రజలను మావోయిస్టునుంచి దూరం చేయడానికి ప్రభావిత ప్రాంతాల్లో పెద్ద ఎత్తు న అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయడం, లొంగిపోయే మావోయిస్టులకు పునరావాసం కల్పించడం ద్వారా వారిని జనజీవన స్రవంతిలోకి తీసుకు రావడం ఈ వ్యూహంలోని ప్రధాన అంశాలు. ఛత్తీస్‌గఢ్‌లోని బీజే పీ ప్రభుత్వం స్థానిక ప్రజల హక్కులు, భూమి హక్కులను కాపాడడంపై ప్రధానంగా దృష్టిపెట్టడం దీనికి మరింత బలం చేకూరుస్తోంది. 2014 నుంచి ఇప్పటివరకు ఓ వైపు 1700 మందికి పైగా మావోయిస్టులు హతం కాగా, మరోవైపు 6,487 మందిని అరెస్టు చేయడం జరిగింది. 11,413 మంది లొంగిపోయారు. అయితే మావోయిస్టులు కొన్ని ప్రాంతాలకే పరిమితమైన నేపథ్యంలో ఇంత పెద్ద ఎత్తున ఎన్‌కౌంటర్లు జరగడంపై విమర్శ లు వస్తున్నాయి. ఉద్యమం బలహీనమైనందున మావోయిస్టులతో చర్చలకు ఎందుకు ప్రయత్నించడం లేదన్న ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. అయితే ప్రభుత్వం ఇప్పు డు చూపిస్తున్న దూకుడును గమనిస్తే చర్చలకు అవకాశమే లేదని అర్థమవుతుంది. గత పదేళ్లలో మొత్తం 343 మంది మావోయిస్టు నేతలు మృతిచెందారు. ఇదే భద్రతా బలగాలకు వరంగా మా రింది. నక్సల్స్‌ను టార్గెట్‌గా చేసుకుని ఏరివేస్తున్నారు. ఛత్తీస్ గఢ్‌లోని కాంకేర్, నారాయణ్ పూర్ అటవీ ప్రాంతంలో జరిగిన ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు మృతి చెందారు. బీనగుండా, పురుష్కోడు అటవీ ప్రాంతంలో ఉత్తర బస్తర్ మాద్ డివిజన్ కమిటీ సభ్యులు ఉన్నారన్న సమాచారంతో బీఎస్ఎఫ్, డీఆర్‌జీ సంయుక్త బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. ఈ ఎదురుకాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతిచెందగా, డీఆర్‌జీ జవాను ఒకరు వీరమరణం పొందారని ఉ న్నతాధికారులు తెలిపారు. మావోయిస్టుల మృతదేహాలతో పాటు భారీగా పేలుడు పదార్థాలు, ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. మావోయిస్టులు రెండు ప్రాంతాల్లో క్యాంపులను ఏర్పాటు చేసుకొని సమావేశం అయ్యారన్న సమాచారంతో పోలీస్ సెర్చ్ ఆపరేషన్ మొదలుపెట్టారు. గురువారం ఉ దయం బలగాలకు మావోయిస్టులు ఎదురుపడడంతో ఇరువైపుల నుంచి కాల్పులు కొనసాగాయి. గురువారం మధ్యాహ్నం వరకు కొనసాగిన ఎదురుకాల్పుల్లో ఓ చోట 26 మంది, మరో ఎన్ కౌంటర్ లో నలుగురు మావోయిస్టులు చనిపోయినట్లు బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు. వెల్లడించారు.

# రాధా... రాం...రాం..



విజయవాడ, మార్చి 22, (వంగవీటి రాధా.. ఈ పేరు ఉమ్మడి కృష్ణా, గుంటూరు, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో చాలా ఫేమస్. అందుకు కారణం ఆయన తండ్రి రంగా. కాపుల కోసం ఎన్నో ఉద్యమాలు చేసిన రంగా.. దారుణ హత్యకు గురయ్యారు. ఆ తర్వాత రాజకీయాల్లోకి వచ్చిన రాధా.. ఒక్కసారి ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత ఏ పదవీ రాలేదు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోనే రాజకీయ రాజధాని విజయవాడ. అలాంటి బెజవాడలో రాజకీయంగా చక్రం తిప్పింది వంగవీటి కుటుంబం. వంగవీటి రాధా (రంగా సోదరుడు) హత్య తర్వాత విజయవాడ రాజకీయం పూర్తిగా మారిపోయింది. రంగా ప్రవేశంతో వేడెక్కింది. 1985లో రంగా కాంగ్రెస్ పార్టీ తరఫున ఎమ్మెల్యే అయ్యారు. ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో.. రంగా జైలుకు వెళ్లాల్సి వచ్చింది. రంగా జైల్లో ఉండగానే.. 1988 జులై 10న జరిగిన కాపునాడు సభలో ఆయనను తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. ఆ తర్వాత జైలు నుంచి విడుదలైన రంగా.. జనచైతన్య యాత్ర చేసి ఎన్.టి.రామారావు ప్రభుత్వ విధానాలను ఎండగట్టారు. పోలీసులు ఆధిపత్యం చెలాయిస్తున్నారని పోరాడారు. పేదల కోసం, బలహీన వర్గాల కోసం ఆయన అనేక ఉద్యమాలు చేశారు. విజయవాడలోని గిరిపురంలోని పేదల ఇళ్ల పట్టాల కోసం ఆయన నిరాహార దీక్ష చేశారు. కాపు సామాజిక వర్గాన్ని ఏకతాటిపైకి తెచ్చేందుకు ప్రయత్నించారు. 1988 డిసెంబర్ 26న పేదల ఇళ్ల పట్టాల కోసం నిరాహార దీక్ష చేస్తున్న రంగాను.. ప్రత్యర్థులు దారుణంగా హత్య చేశారు. ఆయన హత్య తర్వాత కోస్తాంధ్రలో పెద్ద ఎత్తున హింస చెలరేగింది. కేసులు, అరెస్టులు, గొడవలు, ధర్నాలు జరిగాయి. చాలా రోజుల తర్వాత రంగా కుమారుడు రాధా రాజకీయ రంగప్రవేశం చేశారు. 2004లో ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆ తర్వాత చిరంజీవి స్థాపించిన ప్రజారాజ్యం పార్టీలో చేరారు2009లో విజయం దక్కలేదు. ఆ తర్వాత కొన్నాళ్లకు జగన్ సారథ్యంలోని వైసీపీలో చేరారు వంగవీటి రాధా. 2014లోనూ అదృష్టం వరించలేదు. 2019 ఎన్నికలకు ముందు టీడీపీలో చేరారు. అప్పుడు ఎక్కడా పోటీ చేయలేదు. పార్టీ అధికారంలోకి వస్తే.. ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం జరిగింది. కానీ.. టీడీపీ అధికారంలోకి రాలేదు. ఎమ్మెల్సీ పదవి ఇవ్వలేదు. 2019 నుంచి 2024 వరకూ ఆయన తెలుగుదేశం పార్టీలోనే కొనసాగారు. 2024 అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఎక్కడా పోటీ చేయలేదు. కానీ.. పార్టీకోసం ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని పలు నియోజకవర్గాల్లో ప్రచారం చేశారు. ముఖ్యంగా కాపులు ఎక్కువగా ఉన్న ప్రాంతాల్లో రాధా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కూటమి అధికారంలోకి వచ్చింది. ఇక రాధాకు పదవీ ఖాయం అని ఆయన అనుచరులు అనుకున్నారు. మొదటి నామినేటెడ్ పోస్టు వస్తుందని ఆశించారు. రాలేదు. ఆ తర్వాత రాజ్యసభకు పంపుతారనే ప్రచారం జరిగింది. అదీ కుదరలేదు. ఇక ఇటీవల జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల్లో రాధాకు ఎమ్మెల్యే కోటాలో అవకాశం వస్తుందని ఊహించారు. అదీ జరగలేదు. దీంతో ఆయన అనుచరులు.. తీవ్ర అసంతృప్తితో ఉన్నారనే టాక్ ఉంది. ఇన్నాళ్లుగా ఏ పదవి లేదని.. ఇప్పుడు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఇవ్వడం లేదని రాధా అనుచరులు ప్రశ్నిస్తున్నారు. అటు రాధా కూడా ఆయనకు కనీస గౌరవం దక్కలేదని, తన సేవలను గుర్తించలేదని తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నట్లుగా తెలుస్తోంది. దీంతో ఏ పార్టీలోకి వెళ్లినా ఇదే పరిస్థితి ఉంటుందని భావించిన రాధా.. రాజకీయాలకు పూర్తిగా గుడ్ బై చెప్పే యోచనలో ఉన్నారని ప్రచారం జరుగుతోంది. ఈ మధ్య రంగా, రాధా మిత్రమండలి సమావేశంలో కూడా తీవ్ర నైరాశ్యంతో మాట్లాడినట్టు సోషల్ మీడియాలో పోస్టులు వచ్చాయి. దీంతో ఆయన రాజకీయాలకు గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నారనే వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.. 'రాధా రాజకీయాలకు ఎందుకు గుడ్ బై చెప్తారు.. అలాంటిది ఏం లేదు. ఆయన చాలా కంఫర్ట్‌గా ఉన్నారు. రాధాకు ఎప్పుడు ఏ పదవి ఇవ్వాలో పార్టీ నిర్ణయిస్తుంది. అప్పటివరకు ఓపికగా ఉంటాం. కొందరు కావాలని తప్పుడు చేస్తున్నారు. రాధా రాజకీయాల్లోనే ఉంటారు. ఆ మధ్య కాస్త అనారోగ్య సమస్యల వల్ల యాక్టివ్‌గా లేరంతే' అని రాధా మిత్రుడు చెప్పారు.

# విశాఖపట్టణం కోసం మాస్టర్ ప్లాన్

విశాఖపట్టణం, మార్చి 22,

విశాఖపట్నం.. వేగంగా అభివృద్ధి చెందే నగరం. అందుకే ప్రభుత్వం వైజాగ్‌పై స్పెషల్ ఫోకస్ పెట్టింది. తాజాగా మంత్రి నారాయణ విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయం తీసుకున్నారు. 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందించనున్నట్టు స్పష్టం చేశారు. నాలుగు నెలల్లో విశాఖపట్నం మహా నగరపాలక సంస్థ కొత్త మాస్టర్ ప్లాన్ తయారు చేస్తామని.. పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ వెల్లడించారు. విశాఖ కొత్త మాస్టర్ ప్లాన్‌పై సచివాలయంలో ఆయన అధికారులు, విశాఖపట్నం ఎమ్మెల్యేలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడారు.

'మే నెలాఖరులోగా విశాఖపట్నం మెట్రో రైలు టెండర్లు పూర్తి చేయాలని నిర్ణయించాం. ఫైనాన్షియల్ సిటీ విశాఖ మాస్టర్ ప్లాన్‌పై సమీక్ష నిర్వహించాం. ప్రజలు, నేతల అభిప్రాయాలతో నాలుగు నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రూపొందిస్తాం. విశాఖ మెట్రో రైల్‌పైనా సమావేశంలో చర్చించాం. టీడీఆర్ బాండ్ల విషయంలో గతంలో అక్రమాలు జరిగాయి. విశాఖలో 600కు పైగా టీడీఆర్ బాండ్లు పెండింగ్‌లో ఉన్నాయి. వీటిని విశాఖ కలెక్టర్ త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించాం. భోగాపురం విమానాశ్రయానికి ఇబ్బంది లేకుండా రోడ్లు ఏర్పాటు చేస్తాం. వైసీపీ హయాంలో మాస్టర్ ప్లాన్‌కు విరుద్ధంగా డీవియేషన్ జరిగింది' మంత్రి నారాయణ ఆరోపించారు.

6 ముఖ్యమైన అంశాలు..

1. విశాఖపట్నం అభివృద్ధికి వీఎంఆర్‌డీఏ కొత్త విజన్‌ను రూపొందించింది.

2. విశాఖపట్నంలో ట్రాఫిక్ సమస్యను తగ్గించడానికి కొత్త మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నారు.

3. విశాఖపట్నం, విజయనగరం జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు ఇటీవల అసెంబ్లీలో రోడ్ల అభివృద్ధి గురించి ప్రశ్నలు వేశారు.

4. విశాఖపట్నం మాస్టర్ ప్లాన్‌లో అవకతవకలు జరిగాయని, 4 నెలల్లో కొత్త మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తామని మంత్రి నారాయణ చెప్పారు.

5. విశాఖపట్నం మహా నగర ప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) రూపొందించి, అమలు చేస్తున్న మాస్టర్ ప్లాన్-2041పై కొత్త ప్రభుత్వం దృష్టిసారించింది.

6. విశాఖపట్నం, భీమునిపట్నం, భోగాపురం, విజయనగరం, అనకాపల్లి, అచ్యుతాపురం తదితర ప్రాంతాల్లో వందలాది ఎకరాలు కొనుగోలు చేసిన వైసీపీ నేతలు వాటికి భవిష్యత్తులో మేలు జరిగేలా మాస్టర్ ప్లాన్‌ను మార్చుకున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

విశాఖ అభివృద్ధికి ఏం చేయాలి..

మెరుగైన రహదారులు, వంతెనలు, ప్రజా రవాణా వ్యవస్థను నిర్మించాలి. నీటి సరఫరా, మురుగునీటి పారుదల, విద్యుత్ వంటి ప్రాథమిక సదుపాయాలను మెరుగుపరచాలి. విమానాశ్రయం, ఓడరేవులను విస్తరించాలి. ఐటీ, ఫార్మాస్యూటికల్స్, పర్యాటక రంగాలను అభివృద్ధి చేయడానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలి. చిన్న, మధ్య తరహా పరిశ్రమలను ప్రోత్సహించడానికి రాయితీలు, ప్రోత్సాహకాలు అందించాలి. విశాఖపట్నాన్ని ఒక ఆర్థిక కేంద్రంగా అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకోవాలి.

ప్రోత్సాహం ఇవ్వాలి..

విశాఖపట్నం సహజ అందాలను, చారిత్రక ప్రదేశాలను ప్రోత్సహించడానికి చర్యలు తీసుకోవాలి. పర్యాటకుల కోసం మెరుగైన వసతి, రవాణా సౌకర్యాలు కల్పించాలి. యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడానికి నైపుణ్యాభివృద్ధి శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. విశ్వవిద్యాలయాలు, కళాశాలల్లో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించాలి. కాలుష్యాన్ని తగ్గించడానికి, పర్యావరణాన్ని పరిరక్షించడానికి చర్యలు తీసుకోవాలి. చెట్లు నాటడం, పచ్చదనాన్ని పెంచడం వంటి కార్యక్రమాలు చేపట్టాలి. అప్పుడు విశాఖ తొందరగా అభివృద్ధి చెందుతుందని నిపుణులు చెబుతున్నారు.

# చెరువుల తవ్వకాలకు బ్రేక్...

కాకినాడ, మార్చి 22,

ఒకప్పుడు ఆహ్లాదకరమైన సువిశాల సాగర తీరం ఉండేది. సునామీ, తుపాన్లు వంటి విపత్తుల నుంచి కాపాడేలా ఇసుక తెన్నెలు పుష్కలంగా కనపడేవి. కానీ ఇప్పుడు కనుచూపు మేరలో చెరువులే కనిపిస్తున్నాయి. తీరం వెంబడి పచ్చని గోడలా సరుగుడు తోటలతో గ్రీన్ బెల్ట్ ఉండేది. కానీ ఇప్పుడు మొత్తం ఆక్వా కాలుష్యంతో నిండిపోయింది. ఏకంగా సముద్రానికి ఆనుకుని మరీ చెరువులు తవ్వేయడం ఆందోళనకరంగా మారింది. ఈ అక్రమ కార్యకలాపాల వల్లనే సముద్రకోతకు గురి అవుతోంది. సీఆర్‌జడ్ పరిధి నానాటికీ ముందుకు చొచ్చుకు వచ్చే పరిస్థితి ఉత్పన్నమైంది. విచిత్రమేంటంటే సీఆర్‌జడ్ పరిధిలోకి వచ్చే ఈ ఆక్వా చెరువులకు ఎటువంటి అనుమతులు లేవు. అయినా ప్రభుత్వం అందించే సబ్సిడీ విద్యుత్తు సరఫరా పుష్కలంగా లభిస్తోంది. ఆక్వా చెరువుల దందాపై కొందరు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్‌ను ఆశ్రయించారు. దీంతో గ్రీన్ ట్రిబ్యునల్ సభ్యులు అంబేడ్కర్ కోనసీమ జిల్లా సఖినేటిపల్లి మండల పరిధిలోని అంతర్వేదిలో పర్యటించారు. స్వయంగా అక్కడ జరిగే అక్రమాలను సభ్యులు పరిశీలించారు. తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. తీరం వెంబడి అక్రమంగా తవ్వేసిన ఆక్వా చెరువులను ధ్వంసం చేసి పూడ్చాలని ఆదేశించారు. లేకుంటే స్థానిక అధికారులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. స్పందించిన జిల్లా యంత్రాంగం ఆదిశగా చర్యలకు ఉపక్రమించింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిధిలో అంతర్వేది నుంచి తుని మండలం అద్దరిపేట వరకు సముద్ర తీరం విస్తరించి ఉంది. ఇందులో అంబేడ్కర్ కోనసీమ జిల్లావ్యాప్తంగా విస్తరించి ఉన్న సముద్రతీరం వెంబడి విచ్చలవిడిగా చెరువులు తవ్వకాలు చేసి ఆక్వాసాగు చేస్తున్నారు. ప్రధానంగా అంతర్వేది గ్రామ పరిధిలో తీరప్రాంతం మొత్తం ఆక్వాసాగుగా మారిపోయింది. ఈ చర్యల వల్ల భారీగా తీరం కోతకు గురవుతోంది. ఈ అక్రమ ఆక్వా చెరువులపై జిల్లా అధికారులకు ఎన్నోసార్లు ప్రజలు ఫిర్యాదు చేశారు. చెరువులు ధ్వంసం చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రయోజనం లేకపోవడంతో రాజోలు ప్రాంతానికి చెందిన ఎన్ఆర్ఐ యనుమల రాజా గ్రీన్ ట్రిబ్యునల్‌లో పిటిషన్ వేశారు. హైకోర్టును కూడా ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ట్రిబ్యునల్ క్షేత్రస్థాయిలో పరిశీలనకు ఆదేశాలు జారీ చేసింది. జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ బృందం ఈ ప్రాంతాన్ని పరిశీలించింది. అంతర్వేది సముద్ర తీరం మొత్తం ఆక్వాపరం కావడంతో ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. ఇప్పుడు తాజాగా జిల్లా కలెక్టరు, ఎస్పీలకు ఆక్వాచెరువులను ధ్వంసం చేయాలని ఆదేశాలు జారీ చేసింది. ఉత్తర్వులు జారీ చేయడంతో అధికారులు తక్షణ చర్యలకు ఉపక్రమించారు. అయితే కొందరు దీనిని అడ్డుకోవడంతో అధికారులు భారీ పోలీసు బందోబస్తుతో చెరువుల ధ్వంసం చేస్తున్నారు. అంతర్వేది సముద్రతీర ప్రాంతంలోనే కాకుండా అంబేడ్కర్ కోనసీమ, కాకినాడ జిల్లాల పరిధిలోని తీరం వెంబడి ఉన్న ఆక్వాచెరువులు ధ్వసం చేయాలని డిమాండ్ వినిపిస్తోంది. కోనసీమవ్యాప్తంగా సఖినేటిపల్లితోపాటు మలికిపురం, మామిడికుదురు, అల్లవరం, కాట్రేనికోన, ముమ్మిడివరం, ఐ.పోలవరం, తాళ్లరేవు మండలాల పరిధిలో తీరానికి ఆనుకుని ఉన్న అక్రమ ఆక్వాచెరువులు ధ్వంసం చేయాలని పర్యావరణవేత్తలు డిమాండ్ చేస్తున్నారు..

## కాలుష్యంతో అల్లాడుతున్న మూల స్వయంవరం గ్రామం

### గ్రామస్థులను వెంటనే తరలించాలని డిమాండ్

పరవాడపరవాడ మండలం కలపాక పంచాయతీ మూల స్వయంవరం గ్రామాన్ని వెంటనే సురక్షితమైన ప్రాంతానికి తరలించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి జి కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. శనివారం ఆయన గ్రామంలో పర్యటించారు. ఈ సందర్భంగా మహిళలు వృద్ధులు గ్రామంలో ఎన్టిపిసి కాలుష్యం వలన పడుతున్న ఇబ్బందులను వివరించారు. ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ మూల స్వయంవరం గ్రామం అత్యంత కాలుష్య కారకమైన గ్రామంగా ఉందని వెంటనే తరలించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. కిడ్నీ, చర్మ సంబంధిత, కంటి, ఊపిరితిత్తులు, గుండె, క్యాన్సర్ వంటి వ్యాధులతో తీవ్రమైన కాలుష్యంతో ప్రజల అల్లాడుతున్నారని కూటమి ప్రపంచం ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఈ గ్రామాన్ని తరలించాలని కోటేశ్వరరావు డిమాండ్ చేశారు లేనిపక్షంలో సిపిఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. నివాసముంటని ఇండ్లు కూడా ఈ ఉప్పునీటి వలన పై కప్పులు పడిపోతున్నాయని ఇల్లులు నివాసయోగ్యం కాకుండా తయారవుతున్నాయని వ్యవసాయం పడడం లేదని మంచినీరు దొరకడం లేదని ప్రజలు తెలియజేస్తుంటే గుండె తరుక్కుపోతుందని ప్రభుత్వాలు ఇప్పటికైనా ప్రజల సమస్యలను పట్టించుకోవాలని అన్నారు.

## కర్ణాటకలో లైంగిక విద్య... వచ్చే విద్యాసంవత్సరం నుంచే అమలు..

బెంగళూరు, మార్చి 22, (న్యూస్ పల్స్)

పాఠశాల స్థాయి విద్యకు సంబంధించి కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పాఠశాలల్లో 8వ తరగతి నుంచి 12వ తరగతి వరకు లైంగిక విద్యను ప్రవేశపెట్టనుంది. కౌమారదశలో ఉన్న విద్యార్థులకు శారీరక భావోద్వేగ ,హార్మోన్ల మార్పులు గురించి కనీస పరిజ్ఞానం ఉండాల్సిన అవసరముందని ప్రభుత్వం స్పష్టంచేసింది. దీంతో పాఠశాలల్లో లైంగిక విద్యను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రంగా కర్ణాటక రాష్ట్రం నిలిచింది. వీటితోపాటు సైబర్ పరిశుభ్రత, విద్యార్థుల వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రభుత్వం దృష్టి సారించింది. పాఠశాల విద్యలో 8వ తరగతి నుంచి 12వ తరగతుల విద్యార్థులకు లైంగిక విద్యను వచ్చే విద్యాసంవత్సరం నుంచి బోధించనున్నట్లు కర్ణాటక విద్యాశాఖ మంత్రి ప్రకటించారు. విద్యార్థుల్లో కౌమార దశలో చోటుచేసుకునే శారీరక, భావోద్వేగ, హార్మోన్ల మార్పుల గురించి అవసరమైన జ్ఞానాన్ని అందించే లక్ష్యంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఆయన తెలిపారు. వైద్య నిపుణుల ద్వారా వారానికి రెండుసార్లు లైంగిక విద్య తరగతులు నిర్వహించనున్నాట్లు మంత్రి చెప్పారు. ఏడాదికి రెండుసార్లు విద్యార్థులు ఆరోగ్యం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు. పరిశుభ్రతపై విద్యార్థులకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది అవగాహన కల్పిస్తారని చెప్పారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది విద్యార్థులకు పరిశు భ్రత, అంటు వ్యాధులు, డ్రగ్స్ వినియోగం, ప్రమాదాల గురించి అవగాహన కల్పిస్తారని చెప్పారు. లైంగిక విద్యతో పాటు.. డిజిటల్ ఎడిక్షన్, ప్రీమెచ్యూర్ సెక్సువల్ యాక్టివిటీ, టీనేజ్ ప్రెగ్నెన్సీ వంటి సమస్యలపై ప్రత్యేక తరగతులు ప్రారంభించాలని ప్రభుత్వం భావిస్తోంది. మరోవైపు 1వ తరగతి నుంచి 10వ తరగతి వరకు విద్యార్థులకు నైతిక విద్య సబ్జెక్టును తప్పనిసరి చేయనుంది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి వారానికి రెండుసార్లు సెషన్‌లు నిర్వహించే అవకాశం ఉంది. ఈ పాఠ్యాంశాలు సమగ్రత, నిజాయితీ,సహనం వంటి విలువలను విద్యార్థుల్లో అలవర్చేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి అన్నారు

# పోసాని చుట్టూ కేసుల వలయం

గుంటూరు మార్చి 22,

పోసాని కృష్ణమురళికి సీఐడీ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో పోలీసులు ఇప్పటికే ఆయనను ఓ రోజు కస్టడీకి తీసుకుని విచారించారు. బెయిల్ పిటిషన్ దాఖలు చేయడంతో విచారణ జరిపిన కోర్టు బెయిల్ మంజూరు చేసింది. మార్ఫింగ్ ఫోటోలు చూపించి చంద్రబాబు,లోకేష్, పవన్ లను దూషించిన వ్యవహారంపై ఆయనపై ఓ టీడీపీ నాయకుడు కేసు పెట్టారు. సమాజంలో వర్గాల మధ్య ద్వేషాన్ని పెంచి అల్లర్లు చెలరేగే కుట్ర చేశారన్న కారణంగా ఆయనను అరెస్టు చేశారు. ఇప్పటికే ఆయనపై ఇతర కేసులు చాలా ఉన్నాయి. వాటిలో ఆయనకు బెయిల్ మంజూరు అయింది. ఇక కర్నూలు జైలు నుంచి విడుదల అవుతారు అనుకున్న సమయంలో సీఐడీ పోలీసులు పీటీ వారెంట్ పై అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు. సీఐడీ కోర్టులో హాజరు పరిచినప్పుడు 70 ఏళ్ల వయసులో తనను అనేక ప్రాంతాల్లో తిప్పుతున్నారని... అసలు ఎన్ని కేసులు ఉన్నాయో చెప్పడంలేదని వాపోయారు. అన్యాయంగా వాదనలు వినిపిస్తున్న పబ్లిక్ ప్రాసిక్యూటర్‌కు తనకు లైడిటెక్టర్ పరీక్షలు నిర్వహించాలని కోర్టుకు విన్నవించుకున్నారు. తనకు ఆరోగ్యం సరిగా లేదని ఇప్పటికే రెండుసార్లు స్టంట్లు వేశారని గొంతు చికిత్స కూడా జరిగిందని ఆరోగ్యం సహకరించడం లేదని పోసాని న్యాయమూర్తికి చెప్పుకున్నారు. తాను తప్పు చేసినట్టు తేలితే నరికేయాలని కోరారు. రెండు రోజుల్లో బెయిల్ ఇవ్వకపోతే ఆత్మహత్య చేసుకుంటున్నారు.పోసానిపై ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా 30కిపైగా ఫిర్యాదులు వచ్చాయి. అందులో 17 కేసులు నమోదు అయ్యాయి. ఫిబ్రవరి 26న అన్నమయ్య జిల్లా ఓబులవారిపల్లె పీఎస్‌లో నమోదైన కేసులో ఆయన అరెస్ట్ చేశారు. అప్పట్నుంచి రాష్ట్రంలోని పలు



పోలీస్ స్టేషన్లకు తిరుగుతూనే ఉన్నారు. ఇంకా పోసానిపై ఇంకా అనేక చోట్ల కేసులు నమోదు అయి ఉన్నందున ఆయనను ఏ జిల్లా నుంచి అయినా పోలీసులు వచ్చి పీటీ వారెంట్‌తో అదుపులోకి తీసుకుంటారా లేకపోతే విడుదలవుతారా అన్న ఉత్కంఠ ఏర్పడింది. ఏ పోలీస్ స్టేషన్ నుంచీ ఎవరూ పీటీ వారెంట్ తో రాకపోతే శనివారం ఉదయం పోసాని విడుదలయ్యే అవకాశం ఉంది. పోసాని కృష్ణమురళి వైసీపీలో అత్యంత అసభ్యంగా మాట్లాడే నేతగా గుర్తింపు తెచ్చుకున్నారు. గతంలో ఆయనపై కోర్టులు కూడా కేసులు పెట్టాలని ఆదేశించాయి. నారా లోకేష్ మంగళగిరి కోర్టులో ప్రైవేటు పిటిషన్ కూడా దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కూడా ఆయన అదే భాషను కొనసాగించారు. అయితే పలు చోట్ల కేసులు నమోదు కావడంతో తూచ్ అన్నారు. తనకు ఇక రాజకీయాలతో సంబంధం లేదని ప్రకటించారు. ఆ తర్వాత సైలెంట్ అయ్యారు. కానీ పోలీసులు మాత్రం ఆయనను వదిలి పెట్టలేదు. ఇంకా ఆయన చుట్టూకేసుల వలయం ఉందని భావిస్తున్నారు.

# కర్ణాటకను కుదిపేస్తున్న హనీ ట్రాప్

బెంగళూరు, మార్చి 22,

కర్ణాటక సహకార శాఖ మంత్రి కె.ఎన్. రాజన్న అసెంబ్లీలో రాజకీయ నేతలపై హనీ ట్రాప్ జరిగిందని ఆరోపించారు. 48 మంది రాజకీయ నాయకులు హనీ ట్రాప్ లో పడ్డారన్నారు. వీరిలో రాష్ట్ర నాయకులతో పాటు కేంద్ర స్థాయి నాయకులు కూడా ఉన్నారని చెప్పారు. స్వయంగా మంత్రి అసెంబ్లీలో ఇలాంటి వ్యాఖ్యలు చేయడంతో రాజకీయవర్గాల్లో కలకలం రేగింది. విచారణ చేయించాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి. ప్రతిపక్ష బీజేపీ ఎమ్మెల్యేలు సీడీలను చూపించి హనీ ట్రాప్ వీడియోలు అని ఆరోపించారు. అయితే రోజుల్లో సీడీలు, సీడీ ప్లేయర్లు లేవు కాబట్టి .. వాటిని వినియోగించేవారు దాదాపుగా లేరు కాబట్టి అవన్నీ ఉత్తవేనని భావిస్తున్నారు.సహకార మంత్రి రాజన్న చేసిన ఆరోపణలపై హోం మంత్రి జి. పరమేశ్వర్ స్పందించారు. తోటి మంత్రి చేశారు కాబట్టి ఆధారాలను తీసుకుని దర్యాప్తు చేయిస్తామని ప్రకటించారు. అవసరమైతే ఉన్నత స్థాయి దర్యాప్తును ఆదేశిస్తామని ప్రకటించారు. కానీ ఇంకా విధి విధానాలు ప్రకటించలేదు. హనీ ట్రాప్ రాజకీయాలు కర్ణాటకలో కొత్తేమీ కాదు. పరువులు రాజకీయ నేతలు గతంలో హనీ ట్రాప్ లో ఇరుక్కున్నారు. 2019లో బెంగళూరు పోలీసులు ఒక హనీ ట్రాప్ గ్యాంగ్‌ను అరెస్టు చేశారు. ఈ గ్యాంగ్ రాజకీయ నాయకులు మరియు వ్యాపారవేత్తలను లక్ష్యంగా చేసుకుని, వారి వ్యక్తిగత క్షణాల వీడియోలను రికార్డ్ చేసి బ్లాక్‌మెయిల్ చేసిందని పోలీసులు ప్రకటించారు. అయితే సహకార మంత్రి రాజన్న రాజకీయ ఉద్దేశాలతో హనీ ట్రాప్ ఆరోపణలు చేశారన్న అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత పోరు ఈ ఆరోపణలకు కారణం అని భావిస్తున్నారు. బీజేపీ నాయకుడు బసనగౌడ పాటిల్ ఈ హనీ ట్రాప్ ఆరోపమలు.. ఓ కాంగ్రెస్ సీనియర్ సీఎం పదవి కోసం చేస్తున్న రాజకీయం అని ఆరోపించారు. హనీ ట్రాప్ ఆరోపణలపై సీఎం సిద్దరామయ్య స్పందించారు. హనీ ట్రాప్ కు ఎవరైనా పాల్పడి ఉంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. కానీ స్వతంత్ర దర్యాప్తునకు ఆదేశించాలని విపక్షాలు డిమాండ్ చేశాయి.

## స్థానిక ఎన్నికలు అప్పుడే

హైదరాబాద్ ప్ర

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ తేదీలపై మరోసారి ప్రచారం మొదలైంది ఇన్నాళ్లు బీసీ రిజర్వేషన్, ఎస్సీ వర్గీకరణను పూర్తి చేయాలనే లక్ష్యంతో స్థానిక సంస్థల ఎన్నికలను తాత్కాలికంగా వాయిదా వేశారు.

ఈ రెండింటికీ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం చట్టబద్ధత కల్పించింది. అసెంబ్లీలో బీసీ, ఎస్సీ వర్గీకరణ బిల్లులను ప్రవేశపెట్టి ఆమోదించారు. ఒకటి రెండు రోజుల్లో గవర్నర్ఆంతకం చేశాక గెజిట్ విడుదల కానుంది. రాష్ట్రంలోని అన్ని స్థానిక సంస్థల పాలకవర్గాల గడువు ఇప్పటికే ముగిసింది. దీంతో ఒక్కొక్క దానికి ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం పట్టుదలతో ఉంది. రాష్ట్రంలోని ఏ స్థానిక సంస్థలకూ పాలకవర్గాలు లేవు. వచ్చే ఏడాది జనవరి, ఫిబ్రవరిలో జీహెచ్ఎంసీకి సైతం ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఆ సమయం వరకు అన్ని స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అందుకే జులైలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించారు. మొదట జెడ్పీటీసీ, ఎంపీటీసీ. ఆ తరువాత సర్పంచ్, అనంతరం మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇలా వరుసగా మూడు రకాల ఎన్నికలు జరగనున్నాయి.

ప్రధాని మోదీకి వినతిపత్రం..

బీసీ బిల్లుపై ప్రధానమంత్రి నరేంద్రమోదీని కలిసి వినతిపత్రం ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ సందర్భంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కోరనున్నారు. అన్ని రాజకీయ పార్టీలు కలిసి అసెంబ్లీలో తీర్మానం చేసినందున, ఆయాపార్టీల ప్రతినిధులు వినతి మేరకు బీసీ బిల్లులకు ఆమోదం వస్తుందనే అంచనాలో కాంగ్రెస్ అధినాయకత్వం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని, అప్పటివరకు స్థానిక సంస్థల ఎన్నికల జోలికి వెళ్లవద్దని, కేంద్రానికి 2, 3 నెలల సమయం ఇచ్చాక.. అప్పటికీ కేంద్రం షెడ్యూల్‌–9లో చేర్చకుంటే తదుపరి కార్యాచరణపై ఆలోచించాలని ప్రభుత్వ పెద్దలుత చూస్తున్నారు.

ముగిసిన పాలకవర్గాలు:గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేక ఏడాది కావొస్తోంది. ఇక జెడ్పీ, మండల పరిషత్‌లకు 8 నెలలు కావొస్తుంది. మున్సిపాలిటీల పాలకవర్గాల గడువు ముగిసి రెండు నెలలు అయ్యింది. వీటితో పాటు సహకార సంఘాల పదవీకాలాన్ని 6 నెలల పాటు పొడిగించారు. ఇవన్నీ పూర్తయిన తర్వాత సహకార సంఘాల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది.

బీసీ గణనతో మార్చిలో ఎన్నికలు మిస్.అనుకున్న షెడ్యూల్ ప్రకారం మార్చిలో ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఎన్నికల నిర్వహణకు అన్నిరకాల ఏర్పాట్లు జరిగాయి..కానీ, చివరి నిమిషంలో బీసీ గణనకు మరో సారి గడువు ఇవ్వడం, దానికి చట్టబద్ధత కల్పించడం కోసం ఎన్నికలు వాయిదా పడ్డాయి. ఇప్పుడు బీసీ బిల్లుపై కేంద్రం స్పష్టత, మరోవైపు వేసవిలో తాగు, సాగునీరు , విద్యుత్ సమస్యలు సహజంగానే ఉండే అవకాశం ఉన్నది. అందుకే జూన్మధ్య నుంచి ఎన్నికల రిజర్వేషన్అధికారిక ప్రక్రియను ప్రారంభించడంతో జులైలో ఎన్నికలు జరుగుతాయని పార్టీ నాయకులు చెబుతున్నారు. అప్పటికల్లా వర్షాలు కురుస్తాయని, విద్యుత్, సాగు, తాగు నీటి సమస్యలు తీరుతాయని పార్టీనాయకులు అంచనా వేస్తున్నారు. ఫలితంగా అధికార పార్టీకి అనుకూలమైన వాతావరణం ఏర్పడుతుందని భావిస్తున్నారు. ఇలా చేయడం వలన పార్టీకి సానుకూల ఫలితాలు వస్తాయని విశ్లేషిస్తున్నారు.నిధుల రావాలంటే ఎన్నికలు జరగాల్సిందే,స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర ప్రభుత్వం నిధుల విడుదలను నిలిపేసింది. మరోవైపు గ్రామాల్లో అభివృద్ధి పనులు చేపట్టాలంటే పాలకవర్గం ఆమోదం తప్పనిసరి.

# తండ్రి బాటలో మహేష్ బాబు

హైదరాబాద్, మార్చి 22, (న్యూస్ పల్స్)

నిర్మాతల హీరో అని అప్పట్లో సూపర్ స్టార్ కృష్ణ ని పిలిచేవారు. ఒక్క మాటలో చెప్పాలంటే నిర్మాతలకు కృష్ణ ఒక దేవుడు. ఒక సినిమా అట్టర్ ఫ్లాప్ అయితే, మరుసటి సినిమాకు అదే నిర్మాతను పిలిచి ఉచితంగా సినిమా చేసేవాడు. కృష్ణ పారితోషికం తీసుకోకుండా సినిమాలు చేస్తానని చెప్పినా అప్పట్లో కొంతమంది నిర్మాతలు 'మా దగ్గర కొబ్బరి కాయ కొట్టడానికి కూడా డబ్బులు లేవు సార్..ఏమి సినిమా తియ్యమంటారు చెప్పండి' అని అనేవారట. అప్పుడు కృష్ణ తానే ఫైనాన్షియర్స్ ని పిలిపించి, ఇతనికి డబ్బులు ఇవ్వండయ్యా.., నేను గ్యారంటీ గా ఉంటాను అని సంతకాలు పెట్టేవాడట. అలా నష్టపోయిన నిర్మాతలతో సినిమాలు చేసి, వాళ్లకు సూపర్ హిట్స్ ని అందించి వాళ్ళ జీవితాలను నిలబెట్టాడు. అలాంటి వాళ్లంతా ఇప్పుడు ఇండస్ట్రీ లో ఉన్నత స్థాయిలో ఉన్నారు. దేశంలో ఏ హీరో అయినా ఇలా ఉంటాడా చెప్పండి?.కృష్ణ లాంటి అతి మంచి తనం చూపించకపోయిన, ఆయన తనయుడు సూపర్ స్టార్ మహేష్ బాబు చాలా కాలం నుండి నిర్మాతలను ఆదుకునేందుకు ఒక సరికొత్త పద్దతిని అనుసరిస్తున్నాడు. స్టార్ హీరోలందరూ అడ్వాన్స్ ఇస్తే కానీ డేట్స్ ఇవ్వని పరిస్థితి ఉన్న ఈరోజుల్లో, మహేష్ బాబు ఒక్క రూపాయి అడ్వాన్స్ కూడా తీసుకోకుండా సినిమాలు చేస్తున్నాడట. దూకుడు నుండి ఆయన ఇదే ఫార్ములా ని అనుసరిస్తూ ఉన్నాడు. సినిమా కి బిజినెస్ జరిగి, అది విడుదలై సూపర్ హిట్ అయిన తర్వాత మాత్రమే ఆయన వచ్చే లాభాల్లో వాటాలు తీసుకుంటాడట. నష్టాలు వస్తే తీసుకోడట. ఇప్పుడు రాజమౌళి తో చేస్తున్న సినిమా విషయం లో కూడా ఆయన ఇదే ఫార్ములా ని అనుసరిస్తున్నాడు. సినిమా విడుదలై సూపర్ హిట్ అయ్యాక లాభాల్లో 35 శాతం మహేష్ కి వెళ్తుంది. ఈ సినిమా బంపర్ హిట్ అయితే మహేష్ బాబుకు వందల కోట్ల రూపాయిలు వచ్చి చేరుతాయి.ఫ్లాప్ అయినా కూడా వస్తాయి కానీ, అది చాలా తక్కువ మొత్తంలో మాత్రమే ఉంటుందట. మహేష్ బాబు లాగా మిగతా హీరోలు ఎందుకు చేయకూడదు?, నిర్మాతల మేలు కోరి అడ్వాన్స్ తీసుకోకుండా ఉండలేరా. ఒక హీరోకి అడ్వాన్స్ ఇస్తే, సదరు నిర్మాత ఆ సినిమా పూర్తి అయ్యి బిజినెస్ జరిగే వరకు వడ్డీలు కడుతూ ఉండాలి, ఎంత నష్టం మీరే ఆలోచించండి?, అదే హీరోలు అడ్వాన్స్ తీసుకోకుండా చేస్తే నిర్మాతకు బోలెడంత ఒత్తిడి తగ్గుతుంది. నిర్మాత లేనిదే సినిమా లేదు, సినిమా ఇండస్ట్రీ లేదు. నిర్మాత దేవుడితో సమానం అంటారు, మన మానవ జాతి మనుగడకు రైతు ఎంత ముఖ్యమో, సినీ ఇండస్ట్రీ కి నిర్మాత కూడా అంతే ముఖ్యం. అలాంటి నిర్మాతను మహేష్ బాబు తరహాలో ఆలోచించి ఇతర స్టార్ హీరోలు కూడా అనుసరిస్తారో లేదో చూడాలి.

# ఆత్రేయపురం పూతరేకులకు కల్తీ నెయ్యి

అమలాపురం, మార్చి 22,

స్వీట్లలో ఆత్రేయపురం పూతరేకులకున్న పేరు అంతా ఇంతా కాదు. చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు ఇష్టంగా తినే మిఠాయి. నోట్లో పెట్టుకుంటే ఇట్టే కరిగిపోయే పూతరేకులంటే చాలా మందికి మక్కువ. దేశ విదేశాలకు కూగా ఎగుమతి అవుతోన్న ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్‌కు భౌగోళిక గుర్తింపు కూడా దక్కింది. అంతటి పేరున్న ఈ పూతరేకుల్లో కల్తీ రేకులు కూడా చేరుతున్నాయి. పూతరేకుల్లో కల్తీ అనేది కేవలం ఆరోపణలే కాదు. అధికారులు తనిఖీలు చేసి సేకరించిన శాంపిల్స్‌లో కీలకాంశాలు వెలుగు చూశాయి. వీటి తయారీలో వాడిన పదార్థాల్లో కల్తీ అవశేషాలు ఉన్నట్లు పరీక్షల్లో బహిర్గతమైంది. దీంతో ఆత్రేయపురం పూతరేకులంటే ఇష్టపడే స్వీట్ ప్రియులు పూతరేకులు తినాలంటే ముందు వెనుక ఆలోచించే పరిస్థితి వచ్చింది. జరిగిన నష్టాన్ని గ్రహించిన ఆత్రేయపురం పూతరేకుల తయారీ అసోసియేషన్ కీలక నిర్ణయాలు తీసుకుంది. పెద్దలు ఇటువంటి అవకతవకలకు కారణమైన వారిని అసోసియేషన్ నుంచి తొలగిస్తామని హెచ్చరించింది. ఆత్రేయపురం పూతరేకుల్లో కల్తీ పదార్థాలు వాడుతున్నారనే ఆరోపణలతో ఫుడ్ సేఫ్టీ అధికారులు ఫిబ్రవరి 17న నాలుగు బృందాలుగా ఏర్పడి తనిఖీలు చేశారు. ముడిసరుకు అమ్మే దుకాణాల్లో, పాలకోవా తయారీ కేంద్రాల్లో లోకల్‌గా తయారు చేసిన నెయ్యి స్వాధీనం చేసుకున్నారు. దీంతో పూతరేకుల దుకాణాల వద్ద తనిఖీలు చేసి నమూనాలను సేకరించారు. ఇలా సేకరించిన నమూనాలను ల్యాబ్‌కు పంపిస్తేనే కల్తీనా కాదా అనేది నిర్ధారించగలమని అధికారి శ్రీనివాస్ అప్పట్లో చెప్పారు. వాటిని హైదరాబాద్‌లోని ల్యాబ్‌కి పంపించారు. ఇప్పుడు ఆ రిపోర్టులు వచ్చాయి. ఆత్రేయపురంలో సేకరించిన శాంపిల్స్‌లో మూడింటి నమూనాల్లో కల్తీ జరిగినట్లు గుర్తించినట్లు ఆహార భద్రత



అధికారి బి.శ్రీనివాస్ తెలిపారు. ఆత్రేయ డ్రైఫ్రూట్స్ అండ్ నెయ్యి విక్రయదారుడు, శివపార్వతి పాలకోవా, పూతరేకుల తయారీదారులు, షణ్ముక డిస్పోజల్ ముడిసరకు అమ్మకందారుని నుంచి సేకరించిన శాంపిల్స్‌లో కల్తీ జరిగినట్లు తేలింది. దీనిపై సంబంధిత యజమానులకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఆత్రేయపురంలో తయారయ్యే పూతరేకుల్లో పలు దుకాణాల్లో కల్తీనెయ్యి వాడుతున్నట్లు గుర్తించిన అధికారులు తయారీ దారులను గట్టిగానే హెచ్చరించారు. బ్రాండ్ ఉన్న నెయ్యిలనే వినియోగించాలని సూచించారు. దీంతో ముడిసరకులు అమ్మే దుకాణదారుల నుంచి ఇకపై నెయ్యి, ఇతర ముడిసరకులు కొనుగోళ్లు ఆచితూచి చేయాలని వారంతా నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. అయితే ఆత్రేయపురం పూతరేకుల బ్రాండ్‌ను దెబ్బతీసే విధంగా కల్తీ నెయ్యి, ఇతర ముడిసరకులను విక్రయించిన వారిని శాశ్వతంగా బహిష్కరిస్తామని, పూతరేకుల తయారీదారులు ఈ విషయాన్ని ఎప్పటికప్పుడు గమనిస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని వీరి అసోసియేషన్ సూచించింది..

# రాష్ట్రం నుండి హజ్ కి వెళ్లే సౌకర్యం రద్దు చేసిన ఎన్డీఏ ప్రభుత్వాలు

## జిల్లా ఇన్చార్జి కలెక్టర్ కు కాంగ్రెస్ పార్టీ ఫిర్యాదు

బద్వేలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడ నుండి ఈ ఏడాది హజ్ యాత్రకు వెళ్లే హాజీలకు ఉన్న ఎంబర్కేషన్ పాయింట్ సౌకర్యాన్ని కేంద్ర రాష్ట్రాల్లోని ఎన్డీఏ ప్రభుత్వాలు రద్దు చేయడంపై కాంగ్రెస్ పార్టీ అభ్యంతరం వ్యక్తం చేస్తూ కడప జిల్లా ఇన్చార్జి కలెక్టర్, జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ కు ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పటాన్ మహమ్మద్ అలీ ఖాన్ , కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కమల్ భాష, కాంగ్రెస్ పార్టీ నేత హమీద్ శుక్రవారం లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. కేవలం మత విద్వేషం తో ప్రత్యేకంగా విజయవాడ నుండి బయలుదేరే హజ్ యాత్రికుల సౌకర్యాన్ని రద్దు చేయడం తగదని స్పష్టం చేశారు . వెంటనే విజయవాడ నుండి హజ్ యాత్రికులు వెళ్లే విధంగా కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు . కేంద్ర, రాష్ట్ర హజ్ కమిటీల సిఫార్సు మేరకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు కేంద్ర ప్రభుత్వం రాష్ట్రానికి తెలియజేయడాన్ని కాంగ్రెస్ పార్టీ తప్పు పట్టింది. ఈ ఏడాది హజ్ కు వెళ్లే యాత్రికులు తక్కువగా ఉన్నారని, విమానయాన చార్జీలు ఎక్కువగా ఉన్నట్లు కారణాలుగా చూపి విజయవాడ నుండి బయలుదేరే సౌకర్యాన్ని రద్దు చేయడం మతవిద్వేషానికి నిదర్శనమని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. దీనికి ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. రాజకీయ పార్టీలు లేదా మైనార్టీల అభిప్రాయాలు పరిగణ లోనికి తీసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రతి ఏటా హజ్ కి వెళ్లే సౌకర్యాన్ని రద్దు చేయడానికి కక్షపూరిత చర్యగా విమర్శించారు. వెంటనే కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు ఎంబర్కేషన్ పాయింట్ విజయవాడ సౌకర్యాన్ని పునరుద్ధరించని పక్షంలో ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు.

# టీడీపీ గూటికి రాపాక

విజయవాడ, మార్చి 22,

జనసేన పార్టీ తొలి ఎమ్మెల్యేగా నెగ్గి తెలుగు రాష్ట్రాల్లో ఒక్కసారిగా గుర్తింపు పొందిన రాజోలు మాజీ ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు ప్రస్తుతం దారెటు..? ఆయన ఏ పార్టీ వైపు చూస్తున్నారు. ఇప్పుడు కోనసీమలో ఇదే చర్చ జరుగుతోంది. ఎందుకంటే ఆయన కదలికలు గమనిస్తున్న పలువురు ఆయన టీడీపీ నాయకులతో టచ్‌లో ఉన్నారనే టాక్ ఆసక్తిగా మారింది. రాజోలు నియోజకవర్గంలో టీడీపీకి సరైన నాయకుడు లేకపోవడం ఈ ప్రచారానికి మరో కారణంగా కనిపిస్తోంది. రాజోలులో వ్యక్తిగత ఓటు బ్యాంకు కలిగిన నాయకునిగా గుర్తింపు ఉన్న రాపాక వరప్రసాదరావుకు ఇప్పుడు ఇదే అంశం కలిసొచ్చే అవకాశాలున్నాయని పొలిటికల్ సర్కిల్‌లో చర్చ జరుగుతోంది. రాజోలు నియోజకవర్గంలో టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న గొల్లపల్లి సూర్యారావు మొన్నటి సాధారణ ఎన్నికలకు ముందు టీడీపీకి షాక్ ఇచ్చి వైసీపీలో చేరి టిక్కెట్టు దక్కించుకున్నారు. 2019 ఎన్నికల్లో రాష్ట్రంలో జనసేన పార్టీకి ఏకైక ఎమ్మెల్యేగా గెలుపొందిన రాపాక జనసేనకు షాక్ ఇచ్చి వైసీపీలో గూటికి చేరారు. 2024లో వైసీపీ టికెట్టు తనదే అనుకున్న సమయంలో ఎన్నికలకు ముందు వైసీపీలో చేరిన గొల్లపల్లికి అసెంబ్లీ టికెట్టు ఇచ్చి రాపాకకు వైసీపీ షాక్ ఇచ్చింది. అయితే అమలాపురం ఎంపీ టికెట్టు ఇచ్చినా అయిష్టతతోనే ఆయన పోటీలో ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఎన్నికల అనంతరం ఆయన జగన్‌పై తీవ్ర విమర్శలు చేస్తూ వైసీపీకి గుడ్‌బై చెప్పారు. గొల్లపల్లి వైసీపీకి వెళ్లిపోవడంతో అప్పటి నుంచి రాజోలులో టీడీపీకి నాయకుడు లేడు. ఇప్పుడు రాపాక చూపులు టీడీపీ వైపు పడటం వెనుక కారణమిదే అంటున్నారు. రాజోలులో టీడీపీకి ఇంచార్జ్ లేకపోవడం రాపాకకు కలిసొచ్చే అంశమని, రాపాక రాకకు మార్గం సుగమం అవుతుందంటున్నారు. మొన్నటి సాధారణ ఎన్నికల తరువాత వైసీపీకి గుడ్‌బై చెప్పిన రాపాక వరప్రసాదరావు టీడీపీ కీలక నేతలతో టచ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ మధ్య కాలంలో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, యనమల రామకృష్ణుడు, ఎమ్మెల్యేలు నిమ్మకాయల చినరాజప్ప, గోరంట్ల బుచ్చయ్య చౌదరి, ఆదిరెడ్డి వాసు తదితరులను కలిసినట్లు టాక్. ప్రస్తుతం రాపాక ఎటూ వెళ్లక సైలెంట్‌గా ఉన్నా కూడా ఆయన



మాత్రం టీడీపీలోకి చేరేందుకు అన్ని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్నారని మాత్రం స్థానికంగా తీవ్రంగా చర్చజరుగుతోంది.. టీడీపీలోకి రాపాక రాకను జనసేన ఓకే చెబుతుందా లేకుంటే వ్యతిరేకిస్తుందా అనేది మాత్రం క్లారిటీ లేదు. గెలిచిన వ్యక్తికి సరైన ప్రాధాన్యత ఇస్తే వెళ్లిపోవడంతో ఆయనపై జనసేన చాలా కోపంతో ఉంది. ఇప్పుడు అలాంటి వ్యక్తిని టీడీపీలోకి చేరనిస్తారా అనేది తేలాల్సిన అంశం. కూటమి పార్టీల్లో నాయకుల చేరికలు పరస్పర అంగీకారంతోనే సాగుతున్నాయనే టాక్ ఒకటి ఉంది.

# ఏ-2 సునీల్ యాదవ్‌కూ ప్రాణభయమే

బద్వేలు వైఎస్ వివేకా హత్య కేసులో సాక్షులుగా ఉన్న వారికే కాదు నిందితులుగా ఉన్న వారికి కూడా ప్రాణభయం వెంటాడుతోంది. వివేకాను గొడ్డలితో నరికిన వ్యక్తిగా సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొన్న సునీల్ యాదవ్ కడప ఎస్పీని కలిసి తనను వైసీపీ వాళ్లు బెదిరిస్తున్నారని రక్షణ కల్పించాలని కోరారు. సునీల్ యాదవ్ బెయిల్ మీద బయటకు వచ్చిన తర్వాత వైసీపీ క్యాంప్ కు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారు. వివేకా హత్య వెనుక ఉన్నది అందరూ చెప్పుకుంటున్న వాళ్లే అన్నట్లుగా మాట్లాడుతున్నారు. కొన్ని మీడియా చానళ్లకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. దస్తగిరి తరహాలో సునీల్ మాట్లాడుతూండటం సంచలనంగా మారింది.

ఈ క్రమంలో ఆయనకూ బెదిరింపులు వస్తున్నాయని ఎస్పీకి ఫిర్యాదు చేశారు. ఇప్పటికే సునీల్ యాదవ్ ఇంటి పోలీసులు పికెటింగ్ ఏర్పాటు చేశారు. రక్షణ కల్పించే అంశాన్ని పరిశీలిస్తున్నారు. మరో వైపు హత్య అనే సినిమాపై కూడా ఎస్పీకి సునీల్ యాదవ్ ఫిర్యాదు చేశారు. ఇందులో తన తల్లిని అసభ్యంగా..క్రూరంగా చూపించారని.. మండిపడ్డారు. ఈ సినిమాను తీయించింది వైసీపీ నేతలేనని.. హత్యలో ఎవరిని పాల్గొంటే.. నలుగురే పాల్గొన్నట్లుగా చూపించారన్నారు. ఈ సినిమాను నిలిపివేయించాలని.. చర్యలు తీసుకోవాలని కోరారు.

ఇప్పటికే అప్రూవర్ గా మారిన దస్తగిరి ప్రాణ భయం ఉందని చెప్పడంతో ఆయనకు భద్రత పెంచారు. వరుసగా సాక్షులు మరణిస్తూండటం.. మరో వైపు కేసు విచారణ ముందుకు సాగకపోవడంతో సాక్షులు, పాత్రధారులైన నిందితులు భయపడుతున్నారు.

# విద్యార్థుల, ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులా.??

## బిఆర్ఎస్వి జమ్మికుంట పట్టణ అధ్యక్షులు కొమ్ము నరేష్...

జమ్మికుంట ప్రజా ప్రభుత్వం అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ప్రజా సమస్యల కోసం ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారని బిఆర్ఎస్వి టౌన్ ప్రెసిడెంట్ కొమ్ము నరేష్, అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2025- 26 సంవత్సరంకు గాను ప్రవేశపెట్టిన బడ్జెట్లో విద్య రంగానికి తగిన బడ్జెట్ కేటాయించకపోవడంలో నిర్లక్ష్యం వ్యవహరించి విద్యా వ్యవస్థకు అన్యాయం జరిగిందని శనివారం రోజున విద్యా సంఘాల నాయకులతో అసెంబ్లీ ముట్టడి



కార్యక్రమం ఉన్నందున శనివారం ఉదయం పోలీసులు తన స్వగృహం ఆబాది జమ్మికుంటలో అక్రమంగా అరెస్టు చేశారని వారు తెలిపారు. ఈ సందర్భంగా కొమ్ము నరేష్, మాట్లాడుతూ విద్యారంగానికి మంత్రి

కూడా లేని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయకపోవడం సిగ్గుచేటు అని రాష్ట్రంలో గురుకులాలో ఆహారంలో నాణ్యత లోపించి, సరియైన సదుపాయాలు లేక జరుగుతున్న విద్యార్థుల మరణాలకు కారణం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే నని , తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నో రకాలైన ఇబ్బందులు ప్రజా ప్రభుత్వాన్ని చెప్పుకోవడమే తప్ప పేద ప్రజలకు కనీసం న్యాయం కూడా జరగకపోవడం ఇలా చెప్పకుండా పోతే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలలో కేవలం 18 నెలల లోనే తీవ్ర వ్యతిరేకత రావడం జీర్ణించుకోలేక తెలంగాణ ప్రజల పైన సీఎం రేవంత్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని, తెలంగాణ ప్రజలు గత కెసిఆర్ ప్రభుత్వంలో రైతులు గాని విద్యార్థులు గాని ప్రతి ఒక్కరు బాగుపడడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రజలు ప్రస్తుతం బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితేనే మళ్లీ పేద ప్రజల జీవితాలు బాగుపడతాయని అన్నారు. ఇలా ప్రశ్నిస్తే అక్రమ అరెస్టులు చేసి మా ఉద్యమాన్ని ఆపలేరని, తెలంగాణ ప్రజలు అంటేనే ఉద్యమకారులని ఉద్యమకారుల పట్ల ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు దుర్మార్గకరమని కొమ్ము నరేష్, అన్నారు...

# పచ్చి అబద్ధాలు మాట్లాడిన మంత్రి కోమటి రెడ్డి క్షమాపణ చెప్పాలి

## మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి

హైదరాబాద్

తొమ్మిదిన్నరేండ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు, భవనాల శాఖ ద్వారా జరిగిన అభివృద్ధి గణాంకాలను చెరిపి వేసే విధంగా మాట్లాడటం సిగ్గు చేటని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు.

బిఆర్ఎస్ పాలనలో నల్లగొండ నియోజకవర్గంకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని నిండు అసెంబ్లీలో మంత్రి కోమటి రెడ్డి పచ్చి అబద్దాలు మాట్లాడారన్నారు. మా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నల్లగొండ నియోజకవర్గంలో 279.5 కోట్లు ఖర్చు చేసి 80.1 కి.మీ రోడ్లు వేసినట్లు గుర్తు చేసారు. సభను, శాసన సభ్యులను తప్పుదోవ పట్టించే తీరు పట్ల స్పీకర్ కి ప్రివిలేజ్ మోషన్ ఇస్తామన్నారు. కాంగ్రెస్ నాయకుల తీరు ఎట్లుందంటే, ఎన్నికల సమయంలో అబద్దాలే, బయటా అబద్దాలే, ఇప్పుడు పవిత్రమైన శాసన సభలోనూ పచ్చి అబద్దాలే. అబద్దాలే ఆత్మగా, అబద్ధాలే అంతరాత్మగా 15 నెలల కాంగ్రెస్ పాలన కొనసాగుతన్నదని విమర్శించారు. అబద్దాల ప్రవాహాన్ని కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీలోనూ పారిస్తున్నారు. తొమ్మిదిన్నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో రోడ్లు భవనాల శాఖ ద్వారా వేసిన రోడ్లు, బ్రిడ్జిల వివరాలను ఒక ప్రకటన ద్వారా విడుదల చేసారు. రాష్ట్ర ఏర్పాటుకు ముందు 24,245 కి.మీ- కొత్తగా 8,578 కిలోమీటర్ల రోడ్ల ఏర్పాటు

- ఇందులో రెండు లైన్ల రోడ్లు- 8218 కి.మీ- నాలుగు లైన్ల రోడ్లు-321 కి.మీ.-ఆరు లైన్ల రోడ్లు -39 కి.మీ-ప్రస్తుతం 32,717 కిలోమీటర్ల రోడ్లు.- కొత్త బ్రిడ్జీలు 382

# కాకినాడలో అపరేషన్ గరుడ

కాకినాడఆపరేషన్ గరుడలో భాగంగా ఔషధ నియంత్రణశాఖ, విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ శాఖలు సంయుక్తంగా ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లావ్యాప్తంగా శుక్రవారం మందుల దుకాణాలపై దాడులు నిర్వహించారు.. ఈగల్ టీంతో కలిసి కాకినాడ, రాజమహేంద్రవరం,అమలాపురం ప్రాంతాల్లోని 16 ఔషధ దుకాణాలపై దాడి చేసినట్లు అందులో కొన్ని దుకాణాల్లో నార్కోటిక్(మత్తు) మందులు బిల్లులేకుండా, అర్హత కలిగిన వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుం విక్రయాలు జరపడం గమనించిన అధికారులు ఆయమందుల షాపులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు...

# శక్తి బృందాలకు వాహనాలు

కాకినాడ మహిళా శక్తి బృందాల ద్వారా బాలికలు,మహిళలకు మరింత రక్షణ ఏర్పడుతుందని కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ పేర్కొన్నారు.జిల్లా పోలీస్ కార్యాలయంలో మహిళ,బాలికల భద్రత రక్షణకై ఉద్దేశించబడిన శక్తి బృందాల వాహనాలను ఎస్పీ జెండా ఊపి ప్రారంభించారు.ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పాఠశాలలు,కళాశాలలు వదిలే సమయంలో జరిగే ఈవ్ టీజింగ్ను అడ్డుకోవడంతోపాటు బాలికలు మహిళలకు అవగాహన కల్పిస్తారని తెలిపారు...

========================

# ఆపరేష్ గరుడ...

కడప మార్చి 22, ఏపీలో మెడికల్ షాపులపై అధికారులు కొరడా ఝళిపిస్తున్నారు. ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా మెడికల్ షాపులపై దాడులు జరుగుతున్నాయి. మెడికల్ షాపులతో పాటు ఏజెన్సీలపైనా దాడులు కొనసాగిస్తున్నారు. ఈగల్ టీమ్, విజిలెన్స్ అండ్ ఎన్ ఫోర్స్ మెంట్, లోకల్ పోలీసులతో పాటు డ్రగ్ కంట్రోల్ బృందాలు సంయుక్తంగా సోదాలు చేపడుతున్నారు. దాదాపు 100 బృందాలు ఏపీ వ్యాప్తంగా తనిఖీలు, దాడులు చేస్తున్నాయి. విజయవాడ, నెల్లూరు, శ్రీకాకుళం, శ్రీసత్యసాయి జిల్లాలతో పాటు ఇతర జిల్లాల్లోనూ ఈ దాడులు కొనసాగుతున్నాయి.ఆపరేషన్ గరుడలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ షాపుల్లో విస్తృత తనిఖీలు చేపట్టారు. విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం, కడప, ఒంగోలు, విజయవాడల్లో విజిలెన్స్, ఈగల్, డ్రగ్ అధికారులు సోదాలు నిర్వహించారు. దాదాపు 100కు పైగా బృందాలతో మెడికల్ షాపుల్లో తనిఖీలు చేశారు. డాక్టర్ ప్రిస్కిప్షన్ లేకుండా మందులు అమ్ముతున్న మెడికల్ షాపు నిర్వాహకులపై కేసులు నమోదు చేశారు.కాలం చెల్లిన మందులు విక్రయిస్తున్నట్లు అధికారులు గుర్తించారు. డ్రగ్స్కు సంబంధించి ఎటువంటి సమాచారం ఉన్నా.. 1912 టోల్ ఫ్రీ నెంబర్కు ఫిర్యాదు చేయవచ్చని అధికారులు సూచించారు. ఆపరేషన్ గరుడ అనేది ఆంధ్రప్రదేశ్ లోని వివిధ నేరాలను అరికట్టడానికి ఉద్దేశించిన ఒక కార్యక్రమం. ఇది ప్రధానంగా రెండు అంశాలపై దృష్టి పెడుతుంది.ఆంధ్రప్రదేశ్లో డ్రగ్స్ వాడకం, అమ్మకం పెరగడం వల్ల యువత చెడిపోతున్నారు. దీనిని అరికట్టడానికి రాష్ట్ర ప్రభుత్వం "ఆపరేషన్ గరుడ" పేరుతో ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ కార్యక్రమం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా డ్రగ్స్ సరఫరాను అరికట్టడానికి, డ్రగ్స్ వాడేవారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మెడికల్ షాపులలో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం, ఇతర డ్రగ్స్ అమ్మడం వంటి వాటిపై దాడులు చేసి, తనిఖీలు చేస్తున్నారు.వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మడం నేరం. డ్రగ్స్ అండ్ కాస్మెటిక్స్ చట్టం, 1940 ప్రకారం.. కొన్ని రకాల మందులను వైద్యుడి ప్రిస్క్రిప్షన్ లేకుండా విక్రయించడం చట్టవిరుద్ధం. ఇలాంటి మందులను ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మితే.. అమ్మిన వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవచ్చు. కొన్ని సందర్భాల్లో, మందులు కొన్న వ్యక్తిపై కూడా చర్యలు తీసుకునే అవకాశం ఉంది.ఈ చట్టం కింద, కొన్ని రకాల మందులు మాత్రమే ప్రిస్క్రిప్షన్ లేకుండా అమ్మడానికి అనుమతి ఉంది. వీటిని ఓవర్ ది కౌంటర్ మందులు అంటారు. ఈ మందులు సాధారణంగా జ్వరం, తలనొప్పి, జలుబు వంటి చిన్న ఆరోగ్య సమస్యలకు ఉపయోగిస్తారు. అయితే, కొన్ని రకాల మందులు మాత్రం తప్పనిసరిగా వైద్యుడి ప్రిస్క్రిప్షన్ తోనే కొనాలి. వీటిలో యాంటీబయాటిక్స్, యాంటీవైరల్స్, యాంటీఫంగల్స్, యాంటీడిప్రెసెంట్స్, యాంటీసైకోటిక్స్, పెయిన్ కిల్లర్స్, స్టిరాయిడ్స్, హార్మోన్ థెరపీ మందులు మొదలైనవి ఉన్నాయి.

# ముగ్గురు ముఖ్య నేతల బ్యాక్ స్టెప్ ఎందుకు..

ఒంగోలు, మార్చి 22,

అపోజిషన్లో ఉన్న పార్టీ నుంచి వలసలు కామన్. తెలుగు స్టేట్స్లో గత కొంతకాలంగా మనం ఇది చూస్తూనే ఉన్నాం. ఇటు తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్లోకి జంపింగ్స్ జరిగితే..ఏపీలో ప్రతిపక్ష వైసీపీ నుంచి కూటమి పార్టీలోకి వెళ్తున్నారు లీడర్లు. ఇదంతా రాజకీయాల్లో కొత్తేమి కాకపోయినా..వైసీపీని వీడిన, వీడుతున్న పలువురు నేతల విషయంలోనే ఆసక్తికర చర్చ జరుగుతోంది. వైసీపీని వీడిన ముగ్గురు నేతల ఎపిసోడ్ ఇంట్రెస్టింగ్గా మారింది.బాలినేని శ్రీనివాస్రెడ్డి, విజయసాయిరెడ్డి, లేటెస్ట్గా మర్రి రాజశేఖర్రెడ్డి..ఈ ముగ్గురు వైసీపీని వీడారు. ఇందులో బాలినేని శ్రీనివాస్రెడ్డి జగన్కు వరుసకు మామయ్య అవుతారు. విజయసాయిరెడ్డి జగన్తో పాటు 16నెలలు జైలులో ఉండి వచ్చారు. ఇక మర్రి రాజశేఖర్ అయితే జగన్ పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన వెంట నడిచి లాయల్గా ఉన్నారు.పదవులు వచ్చినా రాకున్నా..టికెట్ ఇచ్చిన ఇవ్వకున్నా అధినేత మాటే శాసనంగా పార్టీలో కొనసాగారు. తనకు ఇష్టం లేకపోయినా 2019లో విడదల రజినికి టికెట్ ఇస్తే ఆమె గెలుపునకు సహకరించారు. తనకు మంత్రి పదవి ఇస్తానన్న హామీ నిలబెట్టుకోకపోగా.. విడదల రజినికి మినిస్ట్రీ ఇచ్చినా కూడా సర్దుకుపోయారు మర్రి రాజశేఖర్ఇలా ఎన్ని త్యాగాలు చేసినా గుర్తింపు లేదు.. కనీసం బుజ్జగింపులు లేవని ఆయన తన దారి తాను చూసుకుంటున్నారు.ఈ ముగ్గురు నేతలు పార్టీ వీడటం వైసీపీ క్యాడర్తో పాటు ఏపీ పాలిటిక్స్లోనూ చర్చనీయాంశంగా ఉంది. అయితే పార్టీని వీడుతూనే..జగన్ టార్గెట్గా వాళ్లు చేస్తున్న విమర్శలు వైసీపీలో చర్చకు దారి తీస్తున్నాయి.నిజానికి బాలినేని వైసీపీని వీడుతారని చాలా రోజులు ప్రచారం జరిగింది. ఆయన పవన్ కల్యాణ్తో టచ్లోకి వెళ్లారని వార్తలు వచ్చాయి. జనసేనలో ఆయన చేరిక కొన్నిరోజులు వాయిదా కూడా పడింది. అయినా బాలినేని బుజ్జగించలేకపోయారు. జగన్ బాలినేనిని పిలిచి మాట్లాడలేదంటున్నారు. ఆ తర్వాత విజయసాయిరెడ్డి విషయంలోనూ ఇదే జరిగిందంటున్నారు. రాజకీయాలకు దూరంగా ఉంటానని ఆయన చెప్పగా..అందుకు అభ్యంతరం చెప్పలేదని మీ ఇష్టం అన్నట్లుగా రెస్పాండ్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక లేటెస్ట్గా మర్రి రాజశేఖర్ వైసీపీని వీడి ఎమ్మెల్సీ పదవికి రిజైన్ చేశారు. ఆయన అసంతృప్తితో ఉన్నట్లు ఆరు నెలలుగా ప్రచారం జరుగుతోంది. పార్టీకి అంటీముట్టనట్లుగా ఉంటున్నారు. అయినా మర్రి రాజశేఖర్ను సెట్ రైట్ చేయలేకపోయారు. ఆయన చివరకు టీడీపీలో చేరాలని డిసైడ్ చేసుకున్నాక..బొత్స సత్యనారాయణతో పాటు పలువురు నేతలతో నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఆయన వైసీపీలో ఉండేది లేదని తేల్చి చెప్పారు.ఈ ముగ్గురు కీలక నేతలు. బాలినేని, విజయసాయి, మర్రి రాజశేఖర్ జగన్కు ఆప్తులు. పార్టీ పెట్టినప్పటి నుంచి ఆయన వెంట నడిచిన ముఖ్యులు. ఈ ముగ్గురు పార్టీని వీడుతారని తెలిసినా వైసీపీ అధిష్టానం ఎందుకు సీరియస్గా తీసుకోలేదన్న చర్చ జరుగుతోంది. అసంతృప్తిగా ఉన్నారని తెలిసినా పోతే పోనీలే అని లైట్ తీసుకున్నారన్న అన్న టాక్ వినిపిస్తోంది. లేకపోతే ఉన్నోళ్లే మనోళ్లు..వెళ్లాలనకునేవారిని ఆపొద్దని డిసైడ్ అయ్యారా అన్న అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.వైసీపీ అధినేత తీరుకు కూడా ఇక్కడ ఇంట్రెస్టింగ్ చర్చగా మారింది. తానే పార్టీ..పార్టీనే తాను అన్నట్లుగా జగన్ ఆలోచన అని..పోయేవాళ్లు పోతే కొత్త నాయకులను తయారు చేసుకోవడం పెద్ద కష్టమేమి కాదన్న థాట్లో ఫ్యాన్ పార్టీ అధినేత ఉన్నట్లు నేతలు చర్చించుకుంటున్నారు. తాను పార్టీ పెట్టినప్పుడు ఎంతమంది ఉండే..ఇప్పుడు ఎంత మంది ఉన్నారో లెక్కలు వేసుకుంటున్నారట. పార్టీ బీఫామ్ ఇస్తామంటే క్యూ కట్టే వాళ్లలో ఒక్కో నియోజకవర్గంలో పదుల మంది నేతలు ఉన్నట్లు చెప్పుకుంటున్నారట. పైగా తనను చూసే జనం ఓట్లేస్తారని జగన్ అభిప్రాయమట. 2019 ఎన్నికలకు ముందు ఓ ఇంటర్వ్యూలో జగన్ ఇదే విషయం చెప్పారని గుర్తు చేస్తున్నారు.సిచ్యువేషన్స్, ఈక్వేషన్స్, క్యాలిక్యులేషన్స్.. అన్నీ చూసుకున్నాకే అసంతృప్తుల జంపింగ్స్ను సీరియస్గా తీసుకోవడం లేదన్న టాక్ నడుస్తోంది. ఉండేవాళ్లు ఉంటారు.. పోయే వాళ్లు పోతారు..బతిమాలి పార్టీలో ఉంచితే.. వాళ్ల డిమాండ్స్ నెక్ట్స్ లెవల్ ఉంటాయని భావిస్తున్నారట. అందుకే ఎవరూ పార్టీని వీడుతున్నారని తెలిసినా..వైసీపీ పెద్దలుగా పేరున్నా నేతలే వారితో మాట్లాడుతున్నారట.మళ్లీ మనమే అధికారంలోకి వస్తామ్..ఆలోచించండి అని చెప్పడం తప్ప..అసంతృప్తుల నేతలను అధినేత పిలిచి మాట్లాడిన దాఖలాలు లేవంటున్నారు. అందుకే పార్టీ మారిన నేతలు కూడా జగన్ను టార్గెట్ చేస్తున్నారట. ఇబ్బంది పడుతున్నామ్..తమకు న్యాయం జరగలేదని అని చెప్తే మీ ఇష్టం..మీరెక్కడున్నా బాగుండాలని కోరుకుంటానంటూ చెప్తున్నారట ఫ్యాన్ పార్టీ బాస్. కనీసం ఉండండి..భవిష్యత్లో మంచి అవకాశాలు ఇస్తామన్న మాట కూడా చెప్పట్లేదట.ఒకరు పోతే పది మంది నాయకులు పుట్టుకొస్తారనే ధీమాలో ఉన్నారట. ఏదైనా పార్టీ పెట్టినప్పటి నుంచి..జగన్ వెంట నడిచిన నేతలు వైసీపీని వీడటం క్యాడర్కు నిరాశ కలిగిస్తోందట. కానీ అధినేతే అల్టిమేట్..ఆయనే బలం, అతడే ఓ సైన్యం..అని లైన్స్కు లీడర్లు, క్యాడర్ కట్టుబడి ఉంటున్నారట. అలకబూనుతున్న జగన్ ఆప్తుల లిస్టులో ఇంకెవరెవరు ఉన్నారో చూడాలి మరి.

# ఓయూ సర్క్యులర్ ను వ్యతిరేకించిన ఏబీవీపీ

హైదరాబాద్

ఉస్మానియా యూనివర్సిటీ లో ఓయూ అధికారులు అప్రజాస్వామికంగా ఇచ్చిన సర్క్యులర్ ను ఏబీవీపీ నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ మేరకు ఆర్ట్స్ కళాశాల అవరణలో పత్రిక సమావేశం నిర్వహించి మాట్లాడారు. 2025 మార్చ్ 13 వ తేదీని ఉస్మానియా యూనివర్సిటీ లో బ్లాక్ డే గా ప్రకటిస్తున్నాం అని అన్నారు. వందేమాతరం ఉద్యమం నుండి తెలంగాణ ఉద్యమం వరకు రాష్ట్రంలో ఏ సమస్యా ఉన్న కానీ తీర్చి దిద్దే గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. వర్సిటీలో ధర్నాలు, నిరసనలు చేయొద్దు అంటూ అధికారులు ఇచ్చిన సర్క్యులర్ ను విడుదల చేయడం సిగ్గు చేటు అని మండిపడ్డారు. ఇప్పటికే సర్క్యులర్ ఇచ్చి పది రోజులు అయినప్పటికి వర్సిటీ అధికారులు స్పందించకపోవడం గమనార్హం అని అన్నారు. చట్టాన్ని కాపాడాల్సిన పోలీసులు ఓయూ అధికారులు ఇచ్చిన సర్క్యులర్ కు వత్తాసు పలుకుతూ ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడ్డం సిగ్గుచేటు అన్నారు. ఈస్ట్ జోన్ డిసిపి బాలస్వామి ఓయూ లో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరగడానికి అవకాశం ఉందని మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. మనమేమైనా ఛత్తీస్ ఘడ్ అడవులలో ఉన్నామా లేదా విశ్వవిద్యాలయంలో ఉన్నామా అని ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ఓయూ అధికారులు స్పందించి సర్క్యులర్ ను వెనక్కి తీసుకోకపోతే రానున్న రోజుల్లో విసి బిల్డింగ్ ను అసెంబ్లీని ముట్టడిస్తామని హెచ్చరించారు.

# మార్చి 24 న తల పెట్టిన సాగునీరు త్రాగునీరు ధర్నాను జయప్రదం చేయండి

## కన్వీనర్ కొత్తకాపు శేషాద్రి రెడ్డి

దేవనకొండ మార్చి 22 పందికోన రిజర్వాయర్ కింద ఆయకట్టుకు సాగునీరు త్రాగునీరు గ్రామాలకు అందించాలని ఈ నెల 24 న తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని పందికొన రిజర్వాయర్ ఆయకట్టు సాధన సమితి కన్వీనర్ కొత్తకాపు శేషాద్రి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పాత్రికేయులతో మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం కర్నూలు జిల్లా ప్రాంతమైన దేవనకొండ పత్తికొండ ఆస్పరి గోనెగండ్ల ప్రాంతాలన్నారు. పందికోన రిజర్వాయర్ వస్తే తమ కష్టాలు తీరుతాయని ప్రజలు ఎంతో ఆశపడ్డారు అన్నారు. కానీ పరిమితుల సమస్యల వల్ల పందికొన రిజర్వాయర్ లక్ష్యం నెరవేరలేదన్నారు. ప్రజలకు రైతులకు త్రాగునీరు సాగునీరు కోసం చాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పందికోన రిజర్వాయర్ కింద 61,400 ఎకరాలకు సాగునీరు రావాల్సి ఉన్న కేవలం 10,000 ఎకరాలకు మించి నీరు అందడం లేదన్నారు. మిగతా 51,400 ఎకరాలకు సాగునీరు అందించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.ఈ నెల 24 న ఉదయం 10 గంటలకు రైతులు ప్రజలు పత్తికొండ తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగే ధర్నాలో అందరూ పాల్గొనాలని ఆయన కోరారు.

# అసెంబ్లీ లాబీలో ఆంక్షలు

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ లాబీలో ఆంక్షలు విధించారు. మంత్రుల చాంబర్ల ముందు నిల్చోవద్దని అదేశాలు జారీ అయ్యాయి. ప్రతీ మంత్రి ఛాంబర్ ముందు ప్రత్యేకంగా మార్షల్స్ ను ఏర్పాటు చేసారు. లాబీ పాస్ లు ఉన్నా జర్నలిస్ట్ లకు లాబీకి నో ఎంట్రీ. మంత్రుల చాంబర్ల ముందు మీడియా ఉండవద్దని ఓరల్ అదేశాలు జారీ అయినట్లు సమాచారం.

# ఎంపీలు నో అంటుంటే... ఎమ్మెల్యేలు ఎస్

హైదరాబాద్, మార్చి 22,

కాంగ్రెస్ సర్కార్ తెచ్చిన బీసీ రిజర్వేషన్ బిల్లు.. తెలంగాణ బీజేపీలో రచ్చకు దారి తీసింది. బీసీ రిజర్వేషన్ల పెంపునకు కేంద్రం అనుమతివ్వాలని కోరుతూ అసెంబ్లీలో బిల్లు పెట్టింది రేవంత్ ప్రభుత్వం. బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. బీసీ బిల్లుపై చర్చ సందర్భంగా బీజేపీ తరఫున ఆ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పాయల్ శంకర్ మాట్లాడుతూ అనేక అంశాలను ప్రస్తావించారు.ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందట.ఆయన ప్రస్తావించిన మాటలు పార్టీలో సెగలు పుట్టిస్తున్నాయి. పార్టీ లైన్కు క్వైట్ అపోజిట్గా..అసెంబ్లీలో పాయల్ శంకర్ కామెంట్స్ చేశారని అంటున్నాయి పార్టీ శ్రేణులు. ముఖ్యంగా మేమెంతో మాకంతే అనే కాంగ్రెస్ నినాదాన్ని ఆయన ఎలా ప్రస్తావిస్తారని ప్రశ్నిస్తున్నారు. జడ్పీటీసీలు, ఎంపీటీసీలే కాదు శాసనసభలో కూడా బీసీ రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేశారు పాయల్ శంకర్. ఈ కామెంట్స్ బీజేపీలో ఎమ్మెల్యేలు వర్సెస్ ఎంపీలుగా అన్నట్లుగా మారాయట.బీసీ రిజర్వేషన్ల బిల్లును బీజేపీ వ్యతిరేకిస్తుందని కాంగ్రెస్ అనుకుంది. కాంగ్రెస్ అలా అనుకోవడానికి కారణం ముస్లింలను బీసీల్లో కలిపి రిజర్వేషన్లు ఇవ్వాలని నిర్ణయించడమే. బీసీలతో కలిపి ముస్లింలకు రిజర్వేషన్లు ఇవ్వడాన్ని బీజేపీ ముందు నుంచి వ్యతిరేకిస్తుంది. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలోనూ ఇదే అంశాన్ని అమిత్ షా పదే పదే ప్రస్తావించారు. ముస్లిం రిజర్వేషన్లు తొలగించి ఆ రిజర్వేషన్లను బీసీలకు ఇస్తామని ప్రకటించారు.కానీ అందుకు భిన్నంగా అసెంబ్లీలో ముస్లింలతో కలిపి ఉన్న బీసీ రిజర్వేషన్ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు మద్దతు తెలపడం ఇప్పుడు పార్టీలో అంతర్గత చర్చకు దారితీసింది. ఎమ్మెల్యేలు బీసీ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన మాటలను బీజేపీ ఎంపీలు వ్యతిరేకిస్తున్నారట. పార్టీ లైన్లో ఉన్నవారు ఎవరైనా ముస్లింలతో కలిపి బీసీ రిజర్వేషన్లు ఉన్న బిల్లును వ్యతిరేకిస్తారని..అలాంటి బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు ఎలా సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని అంటున్నారట. బీజేపీ ఎమ్మెల్యేలు అసెంబ్లీ వేదికగా మాట్లాడిన ప్రతి మాట జాతీయ నాయకత్వాన్ని ఇరకాటంలో పెట్టేలా ఉందంటున్నారట.తమ పార్టీని ఇరకాటంలో పెట్టడంలో సీఎం రేవంత్ రెడ్డి సక్సెస్ అయ్యారని బీజేపీ నేతలు గుసగుసలు పెట్టుకుంటున్నారట. బీసీలకు రిజర్వేషన్లు అంటూ ముస్లింలతో కూడిన బీసీ రిజర్వేషన్ల బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతు తీసుకోవడంతో బీజేపీ జాతీయ నాయకత్వం ఇరకాటంలో పడ్డట్టు అయిందట. 9వ షెడ్యూల్లో బీసీ రిజర్వేషన్లు చేర్చేందుకు కేంద్రం దగ్గరకు సీఎం రేవంత్ రెడ్డి డెలిగేషన్ తీసుకెళ్తే బీజేపీ నేతలు వెళ్ళాలా లేదా అన్న దానిపై చర్చ నడుస్తోంది. బీజేపీలో ఉన్న కేంద్ర మంత్రులు, ఎంపీలు ముస్లింలతో కూడిన రిజర్వేషన్లను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు.పైగా పార్టీ లైన్కు విరుద్ధంగా ముస్లింతో కూడిన బీసీ రిజర్వేషన్ బిల్లుకు ఎమ్మెల్యేలు మద్దతు ఎలా ఇస్తారంటూ అగ్గిమీద గుగ్గిలం అవుతున్నారట. ఇప్పుడు బీజేపీ ఎమ్మెల్యేలు చేసిన పనికి జాతీయ నాయకత్వం తలలు పట్టుకునే పరిస్థితి వస్తుందని ఎంపీలు టెన్షన్ పడుతున్నారట.ముందు నుంచి రాహుల్ గాంధీ ప్రస్తావిస్తున్న కులగణనపై విమర్శలు చేస్తున్న బీజేపీ జాతీయ నాయకత్వం ఇక్కడి ఎమ్మెల్యేల తీరుతో సమాధానం చెప్పుకునే పరిస్థితి వచ్చిందట. బీసీ బిల్లుకు బీజేపీ ఎమ్మెల్యేలు మద్దతు తెలిపే విధంగా చేయడంలో రేవంత్ రెడ్డి సక్సెస్ కావడంతో బీజేపీ ఇరకాటంలో పడింది. ఇదే ఇప్పుడు తెలంగాణ బీజేపీలో ఎంపీలు వర్సెస్ ఎమ్మెల్యేలు అన్నట్లుగా మార్చిందట. ఈ ఇష్యూ ఎటు వైపు టర్న్ తీసుకుంటుందో..బీజేపీ జాతీయ నాయకత్వం ఎలా స్పందిస్తుందో చూడాలి మరి.

# ఉప్పల్ లో మొదలైన ఐపీఎల్ బ్లాక్ టికెట్ల దందా

మేడ్చల్

ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం లో రేపు జరగబోవు సన్ రైజర్స్ హైదరాబాద్, రాజస్థాన్ ఐపీఎల్ మ్యాచ్ కి బ్లాక్ టిక్కట్ల దందా మొదలైంది. ఉప్పల్ మెట్రో స్టేషన్ దగ్గర ఆదివారం జరగబోయే ఐపీఎల్ మ్యాచ్ టిక్కెట్ల ను బ్లాక్ లో అమ్ముతున్న భరద్వాజ్ అనే వ్యక్తి ని ఎల్బీనగర్ ఎస్ ఓటి పోలీసులు పట్టుకున్నారు. నాలుగు టిక్కెట్లు స్వాదీనం చేసుకున్నారు. నిందితుడు భరద్వాజ్ ని, నాలుగు టిక్కెట్లను ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు అప్పగించారు. ఉప్పల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

=================

# బీసీ రిజర్వేషన్ కు కేంద్రం మోకాలడ్డు

హైదరాబాద్, మార్చి 22,

లంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్లను 42 శాతానికి పెంచుతూ తీసుకున్న నిర్ణయంపై భారతీయ జనతా పార్టీవైఖరి వెల్లడించడంతో సమన్వయం లోపించింది. ఇతర వెనుకబడిన తరగతుల అభ్యున్నతి, సంక్షేమం విషయంలో మొదటి నుంచి సానుకూల దృక్పథంతో వ్యవహరిస్తున్న కమలదళం.. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతించాలా.. లేక వ్యతిరేకించాలా.. ఈ రెండూ కాకుండా మధ్యేమార్గంగా తటస్థంగా ఉండాలా అన్న విషయంపై ఎలాంటి స్పష్టత లేకుండానే అసెంబ్లీలో తీర్మానాన్ని బీజేపీ ఎమ్మెల్యేలు సమర్థించారు. కానీ ఆ తర్వాతే అసలు కథ మొదలైంది.బీఆర్ఎస్ హయాంలో నాడు అలా..! బీసీ రిజర్వేషన్ల విషయంలో భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు ముస్లిం మైనారిటీలను బీసీల జాబితాలో చేర్చడాన్ని బీజేపీ నేతలు తీవ్రంగా వ్యతిరేకించారు. జాతీయ నాయకత్వం సైతం తాము అధికారంలోకి వస్తే ముస్లిం రిజర్వేషన్లను రద్దు చేస్తామంటూ ఆ పార్టీ అగ్రనేతల్లో ఒకరైన అమిత్ షా స్వయంగా ప్రకటించారు. మతం ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ నేతలు అనేక సందర్భాల్లో వ్యాఖ్యానించారు. ముస్లింలను బీసీల్లో చేర్చడం ద్వారా బీసీలకు దక్కాల్సిన ప్రయోజనాలకు విఘాతం కల్గిస్తున్నారని దుయ్యబట్టారు. బీసీలకు జరిగే ఈ అన్యాయాన్ని తాము సహించబోమంటూ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీసీ జాబితాలో ముస్లింలను తొలగించి ప్రతిపాదనలు పంపిస్తే వాటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలుపుతుందని బీజేపీ నేతలు అప్పట్లో ప్రకటించారు. అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో నాడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భిన్న వైఖరి అవలంబించడంతో నాటి బీఆర్ఎస్ సర్కారు కేంద్రానికి పంపించిన రిజర్వేషన్ల పెంపు ప్రతిపాదన అటకెక్కిందితెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కుల గణన జరిపి, బీసీ కులాల లెక్కలను రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. అందులో ముస్లిం జనాభాలో దాదాపు 80% మందిని బీసీలుగా చూపించడంతో బీజేపీ నేతలు మరోసారి అగ్గిమీద గుగ్గిలమయ్యారు. గతంలో బీఆర్ఎస్, మళ్లీ ఇప్పుడు కాంగ్రెస్ కూడా మైనారిటీల మెప్పు కోసం బీసీలకు అన్యాయం చేస్తున్నాయంటూ బండి సంజయ్ వంటి నేతలు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. అయినా సరే రాష్ట్ర ప్రభుత్వం కులగణనతో సరిపెట్టకుండా, ఆ గణాంకాలను ఆధారంగా చేసుకుని బీసీ రిజర్వేషన్ల శాతాన్ని 28-29 శాతం నుంచి 42 శాతానికి పెంచుతూ రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం సైతం చేసింది. విద్య, ఉద్యోగాలతో పాటు స్థానిక సంస్థల్లోనూ ఈ రిజర్వేషన్ల పెంపు అమలవుతుందని, ఇదొక విప్లవాత్మక నిర్ణయమని ఆ పార్టీ నేతలు ఎక్కడికక్కడ సంబరాలు చేసుకుంటున్నారు. అగ్రవర్ణాలకు చెందిన నేతలైన రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీసీల కోసం ఇంత చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంటే, తాను బీసీని అని చెప్పుకునే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రిజర్వేషన్ల పెంపును పార్లమెంటులో ఆమోదించి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్లో పెట్టాలని కాంగ్రెస్ ఎంపీలు డిమాండ్ చేస్తున్నారు.భారతీయ జనతా పార్టీ రాజకీయంగా మాత్రమే కాదు.. విధానపరంగానూ ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. 'మతం' ఆధారంగా రిజర్వేషన్లు కల్పించడం రాజ్యాంగ విరుద్ధమని ఆ పార్టీ వాదన. రిజర్వేషన్లు సామాజిక, ఆర్థిక, విద్య, ఉద్యోగ అసమానతల ఆధారంగా కల్పించారని, సామాజిక అసమానతలకు 'కుల వివక్ష' ఒక కారణమని విశ్లేషిస్తున్నారు. సాంకేతికంగా 'కులం' అన్నదే లేని మతంలో కుల ఆధారిత రిజర్వేషన్లు ఎలా ఇస్తారన్నది కమలదళం నేతల ప్రశ్న. ముస్లింలలో ఆర్థికంగా, విద్య, ఉద్యోగ రంగాల్లో వెనుకబాటు ఉన్నప్పటికీ.. కుల వివక్ష, సామాజిక అసమానతలు ఉండవని.. అలాంటప్పుడు "కులం" ఆధారంగా రిజర్వేషన్లు ఇవ్వడం కుదరదన్నది వారి వాదన. రిజర్వేషన్ల ఫలాలు అందుకోలేని అగ్రవర్ణాల కోసం "ఎకనమికల్లీ వీకర్ సెక్షన్ పేరుతో ఆర్థికంగా వెనుకబడిన అగ్రవర్ణాలు, రిజర్వేషన్ ఫలాలు అందుకోలేకపోతున్న వర్గాలకు 10 శాతం రిజర్వేషన్లను ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని తమ ప్రభుత్వమే ఇచ్చిందని బీజేపీ నేతలు గుర్తుచేస్తున్నారు. కానీ మైనారిటీ ఓట్ల మెప్పు కోసం ఆ వర్గాలకు చెందినవారిని బీసీల జాబితాలో చేర్చి బీఆర్ఎస్, కాంగ్రెస్ వంటి రాజకీయ పార్టీలు బీసీలకు నిజానికి మేలు కంటే కీడే ఎక్కువ చేస్తున్నాయన్నది కమలదళం నేతల వాదన.రాష్ట్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ల పెంపు తీర్మానం విషయంలో బీజేపీ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరుపై ఆ పార్టీ అగ్రనాయకత్వం అసహనం వ్యక్తం చేసింది. పార్టీ వైఖరి ఏంటో తెలుసుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకోవడం తగదని కాస్త గట్టిగా క్లాస్ పీకినట్టు తెలిసింది. కొత్తగా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపొందిన మల్క కొమురయ్య, అంజి రెడ్డిలను గురువారం ఢిల్లీలో బీజేపీ అగ్రనాయకత్వం దగ్గరకు రాష్ట్ర ముఖ్య నేతలు తీసుకెళ్లారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షులు అమిత్ షాను నేతలు కలిశారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల అంశం చర్చకు రాగా.. "బీసీ రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని, కానీ ఆ పేరుతో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించడాన్ని మాత్రం అడ్డుకోవాల్సిందే" అని అమిత్ షా స్పష్టం చేశారు. ఈ విషయాన్ని నేతలు బయటికొచ్చిన తర్వాత మీడియాకు వెల్లడించారు.అమిత్ షా స్పందన, బండి సంజయ్ వంటి నేతలు ముందు నుంచీ చేస్తున్న ప్రకటనలను బట్టి చూస్తుంటే.. తెలంగాణ ప్రభుత్వం తీర్మానించిన 42 శాతం బీసీ రిజర్వేషన్లను కేంద్ర ప్రభుత్వం యథాతథంగా ఆమోదించే ప్రసక్తే లేదని అర్థమవుతోంది. ముస్లింలను బీసీ జాబితా నుంచి తొలగిస్తే తప్ప ఈ తీర్మానానికి సైతం మోక్షం లభించే అవకాశం కనిపించడం లేదు..!

## జిల్లాలో టెన్త్ పేపర్ లీక్....

నల్గొండ నకిరేకల్ పట్టణం కడపర్తి రోడ్ లోని ఎస్ఎల్ బీసీ బాలుర గురుకుల పాఠశాల సెంటర్ లో తెలుగు పేపర్ లీక్ కలకలం రేపింది. విద్యాశాఖ,పోలీసుల నిర్లక్ష్యం బయటపడింది. శుక్రవారం ఉదయం విద్యార్థులకు ప్రశ్నా పత్రం ఇచ్చిన 10 సెకన్ల వ్యవధిలోనే సోషల్ మీడియాలో ప్రశ్నాపత్రం చక్కర్లు కొట్టింది. పేపర్ లీక్ వ్యవహారంలో విద్యాశాఖ అధికారుల ప్రమేయం విద్యార్థి సంఘాలు పై అనుమానం వ్యక్తం చేస్తున్నాయి. విషయం బయటకు పొక్కకుండా అధికారులు జాగ్రత్త పడ్డారు. గుట్టు చప్పుడు కాకుండా విచారణ చేపట్టారు. ఎగ్జామ్ సెంటర్ లోకి మొబైల్ ఎలా వెళ్లిందనే దానిపై ఆరా తీస్తున్నారు. ఎగ్జామ్ సెంటర్ నుంచి వాట్సాప్ ద్వారా ప్రశ్నపత్రం బయటకు వచ్చింది. క్షణాల్లో సదరు ఎగ్జామ్ సెంటర్ కు జీరాక్స్ ద్వారా ఆన్సర్ షీట్స్ అందించారన్న ఆరోపణలు వచ్చాయి. ప్రైవేట్ స్కూల్స్ తో విద్యాశాఖ అధికారులు కుమ్మక్కైనట్టు విద్యార్థి సంఘాల ఆరోపణ.

## రోడ్డు ప్రమాదంలో పోలీసు అధికారి దుర్మరణం

హయత్ నగర్

హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని లక్ష్మారెడ్డి పాలెం కాలనీ జాతీయ రహదారి పై రోడ్ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ఘటన లో ఆడిషన్ ఎస్పీ టి ఎమ్ నందీశ్వర బాబ్జీ అక్కడిక్కడే మరణించారు. శనివారం ఉదయం 4.30 గంటలకి వాకింగ్ వెళ్ళడానికి జాతీయ రహదారి దాటుతుండగా మొదటగా ఒక బస్ డీ కొట్టడం తో కిందపడ్డారు. వెనకాల వస్తున్న

నూజివీడు డిపోకు చెందిన బస్ డి కొట్టడం తో అయన అక్కడిక్కడే మృతి చెందారు. గత మూడు రోజుల క్రితం బాబ్జీ కి ఏసీపీ నుండి ఆడిషన్ ఎస్పీ గా ప్రమోషన్ వచ్చింది,ప్రస్తుతం రాచకొండ కమిషనరేట్ లో కంట్రోల్ రూమ్ లో విధులు నిర్వహిస్తున్నారు.ఇంకో మూడు రోజుల్లో డిజిపి ఆఫీస్ లో రిపోర్ట్ చెయ్యాల్సి ఉండగా ఇంతలోనే ప్రమాదం చోటుచేసుకుంది.

## ఖమ్మం స్టేషన్ దిశ తిరిగినట్టే

ఖమ్మం, మార్చి 22

తెలంగాణలో అత్యంత ప్రాముఖ్యత కలిగిన ఖమ్మం రైల్వే స్టేషన్ కూడా ఈ ప్రాజెక్టులో భాగంగా మెరుగుపడుతోంది. 19వ శతాబ్దంలో స్థాపించబడి.. హైదరాబాద్ - విజయవాడ రైలు మార్గంలో భాగంగా.. ఖమ్మం రైల్వే స్టేషన్ అనేక సంవత్సరాలుగా కీలకమైన మౌలిక సదుపాయాల కేంద్రంగా నిలిచింది. ఈ స్టేషన్.. దక్షిణ భారతదేశంలో ఉత్తర - దక్షిణ రైలు మార్గాల కలయికకు ఒక ముఖ్యమైన పాయింట్ గా మారింది. అలాగే.. ఈ ప్రాంతంలో గనుల రవాణా, ముఖ్యంగా సింగరేణి కాలరీల నుండి బొగ్గు రవాణా వంటి వాణిజ్య కార్యకలాపాలు ఈ స్టేషన్ ద్వారా జరుగుతుంటాయి.అయితే.. ప్రస్తుత అవసరాలను దృష్టిలో పెట్టుకుని.. ఖమ్మం రైల్వే స్టేషన్లో ఎన్నో మౌలిక సదుపాయాలు ఆవిష్కరించబడుతున్నాయి. రూ. 25.41 కోట్ల వ్యయంతో.. ఈ స్టేషన్లో ఏసీతో కూడిన వేచియుండు గదులు, మెరుగైన టాయిలెట్లు, 12 మీటర్ల వెడల్పు గల ఫుట్ ఓవర్ బ్రిడ్జి, ఎస్కలేటర్లు, లిఫ్టులు, ప్రయాణికుల సౌకర్యానికి కొత్త ఆధునిక సదుపాయాలను కలిపేలా పనిచేస్తున్నాయి.ప్రస్తుత పునరాభివృద్ధి పనులు ఇప్పటికే 45 శాతం వరకు పూర్తయినట్లుగా అధికారులు పేర్కొన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణం, కొత్త జనరల్ వెయిటింగ్ హాల్, రిటైరింగ్ గదులు, గోడల పనులు మొదలైన వాటి నిర్మాణాలు ప్రాముఖ్యత పొందాయి. వీటితో పాటు.. ప్లాట్ ఫారమ్ పై అదనపు కప్పు ఏర్పాటు.. సి.ఓ.పి నిర్మాణాలు, సౌకర్యాల పెంపుదల కూడా కొనసాగుతున్నాయి.ఇలాంటి ప్రాజెక్టులు రాష్ట్ర ఆర్థిక అభివృద్ధి, ప్రజల సౌకర్యానికి మేలు చేకూర్చుతాయి. జాతీయ రైల్వే నెట్వర్క్ లో భాగంగా.. ఈ రైల్వే స్టేషన్లు కేవలం రవాణా కేంద్రాలుగా మాత్రమే కాకుండా.. ప్రాంతీయ వ్యాపార, వాణిజ్య, పర్యాటక కేంద్రాలుగా కూడా మారాయి. కావునా.. ఖమ్మం స్టేషన్ చుట్టు ఆర్థిక, సామాజిక, వాణిజ్య రంగాలలో ఎక్కువగా వృద్ధి జరగనుంది.ఈ ప్రణాళికను తేవడం.. భారతీయ రైల్వే పథకాల్లో మరొక గొప్ప అడుగు. 'అమృత్ భారత్ స్టేషన్ స్కీమ్' కింద అన్నివర్గాల ప్రయోజనాలకోసం తీసుకోబడిన ఈ చర్యలు.. రైల్వే ప్రయాణాలను మరింత సౌకర్యవంతంగా, సమర్థవంతంగా చేయడం కోసం పెద్ద మార్పులు తీసుకురావడంతో పాటు.. ప్రజల జీవన ప్రమాణాలను కూడా పెంచనున్నాయి.

## ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కలిసిన టిడిపి బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి

బద్వేలు

తెలుగుదేశం పార్టీ బద్వేల్ నియోజకవర్గ సమన్వయకర్త రితేష్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కాశీనాయన ఆలయ పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలకు కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే, నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించిన పలు కీలక అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. ముఖ్యంగా, సాగునీటి వనరుల అభివృద్ధికి అవసరమైన ప్రాజెక్టులపై చర్చించగా, తాగునీటి సమస్య పరిష్కారానికి మైనర్ ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రోత్సహించి ట్యాంకులు నిర్మించాలని కోరినట్లు తెలియజేశారు. బద్వేల్ నియోజకవర్గంలో చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని, అలాగే, తెలుగు గంగా ప్రాజెక్టు పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలని విజ్ఞప్తి చేసినట్లు పేర్కొన్నారు.

# బీజేపీ వైపు యాంటి కాంగ్రెస్ ఓటింగ్

హైదరాబాద్, మార్చి 22,

రాజకీయాల్లో మౌనం కూడా ఓ భాషే అంటారు రాజకీయ విశ్లేషకులు. మౌనం చాలా సమస్యలకు పరిష్కారం అంటారు. మౌనం అనేక భావాలకు ప్రతీక అని ఎవరికి నచ్చిన భావాన్ని వారు తీసుకోవచ్చని కూడా అంటారు. రాజకీయ మౌనం పాటిస్తూ.. అప్పుడప్పుడు పార్టీ క్యాడర్ కు సంకేతాలు పంపుతున్న గులాబీ బాస్ కేసీఆర్ తీరు ఆ పార్టీలో చర్చకు దారి తీస్తోంది. ఎందుకంటే గతంలో ద్విముఖ పోటీగా తెలంగాణ రాజకీయాలు ఉండేవి. అందులో నెంబర్ వన్ పార్టీగా బీఆర్ఎస్, ఆ తర్వాతి స్థానాల కోసం కాంగ్రెస్, బీజేపీలు పోటీ పడ్డాయి. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక నెంబర్ గేమ్ మారింది. పోటీలోకి బీజేపీ వచ్చింది. బీఆర్ఎస్ ది రెండో స్థానమో లేక మూడో స్థానమో తెలియని పరిస్థితి ఉంది. సాంకేతికంగా గత ఎన్నికల్లో ఎమ్మెల్యేలను బట్టి చూస్తే బీఆర్ఎస్ ది రెండో స్థానం. కాని ఆ తర్వాత జరిగిన రాజకీయ పరిణామాలను బట్టి గులాబీ పార్టీ ఏ స్థానంలో ఉంది అన్న ప్రశ్న తలెత్తుతోంది.పదేళ్ల అధికార రాజకీయాలు సాగించిన బీఆర్ఎస్ కు గత శాసన సభ ఎన్నికల్లో గట్టి దెబ్బ తగిలింది. ముచ్చటగా మూడో సారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ రికార్డ్ కొడదామనుకున్న కారు పార్టీకి కాంగ్రెస్ బ్రేకులు వేసి అధికార పీఠాన్ని తన్నుకుపోయింది. ఆ తర్వాత వచ్చిన పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఒక్కటంటే ఒక్క ఎంపీ సీటు గెలవలేక చతికల పడింది. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ 8 ఎంపీలు గెలిస్తే, బీజేపీ కూడా మిగతా 8 ఎంపీలను గెలుపించుకోగలిగింది. ఎం.ఐ.ఎం పార్టీ ఒక స్థానంలో గెలిచింది. పార్లమెంట్ లో గులాబీ ప్రాతినిధ్యమే లేకపోయిన పరిస్థితి. మరో వైపు బీజేపీ క్రమ క్రమంగా తన బలం పెంచుకుంటూ వస్తోంది. ఇటీవల జరిగిన 3 ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరిగితే రెండు స్థానాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీని కాదని బీజేపీ గెలుచుకుంది. ఈ గెలుపు అటు కాంగ్రెస్ ను, ఇటు బీఆర్ఎస్ ను షాక్ కు గురిచేస్తోంది. అసెంబ్లీ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో ఎక్కువ మంది ఎమ్మెల్యేలను బీజేపీ గెలిపించుకుంది, పార్లమెంట్ ఎన్నికల్లో 8 మందిని గెలిపించుకుంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఇద్దరిని ఇలా బీజేపీ క్రమ క్రమంగా చాప కింద నీరులా తెలంగాణలో తన బలం పెంచుకుంటూ పోతోంది.ఎమ్మెల్సీ ఎన్నికల్లో రెండు స్థానాలను బీజేపీ గెలుచుకోవడం ఇప్పుడు బీఆర్ఎస్ లో తీవ్ర చర్చకు దారి తీస్తోంది. ఎంపీ ఎన్నిల్లో, ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీకి బీఆర్ఎస్ సాయం చేసిందన్న చర్చ ఓ వైపు నడుస్తోంది. ఇది నిజమా కాదా అన్న అయోమయంలో గులాబీ క్యాడర్ ఉంది. ఒక వేళ అదే నిజం అయితే బీఆర్ఎస్ భవిష్యత్తు ఏంటి అన్న ప్రశ్నలను పార్టీలోని లీడర్లు వారితో పాటు క్యాడర్ సంధిస్తున్నారు. అధికారంలో ఉన్న కాంగ్రెస్ ను టార్గెట్ చేస్తూ ఏడాదిగా రాజకీయాలు చేస్తున్నాం, మరో వైపు బీజేపీ ప్రతీ ఎన్నికల్లో తన బలం పెంచుకుంటూ ముందుకు సాగుతోంది. అటు పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్క సీటు బీఆర్ఎస్ గెల్చుకోలేకపోయింది. ఇక ఎమ్మెల్సీ ఎన్నికల్లో అసలు బరిలోకే దిగలేదు. ఇదే పరిస్థితి కొనసాగితే వచ్చే ఎన్నికల నాటికి బీజేపీ రెండో స్థానంలో ఉండి బీఆర్ఎస్ మూడో స్థానం కోసం పోటీ పడాల్సి వస్తుందన్న నిరాశలో పార్టీ నేతలు, శ్రేణులు ఉన్నాయి. అటు కేంద్రంలో ఉన్న బీజేపీ, ఇటు రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీల మధ్య బీఆర్ఎస్ నలిగిపోతున్నట్లు పార్టీ కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.గత ఏడాదిగా కాంగ్రెస్ పార్టీని టార్గెట్ చేస్తూ బీఆర్ఎస్ రాజకీయాలు చేస్తోంది. బీజేపీని మాత్రం చూసీ చూడనట్లు గులాబీ నేతలు వ్యవహరిస్తున్నారు. ఏడాది కాంగ్రెస్ పాలన తర్వాత ఆ పార్టీకి ప్రజల్లో వ్యతిరేకత పెరిగిందని గులాబీ నేతలు అభిప్రాయపడుతున్నారు. అయితే ఆ వ్యతిరేక పవనాలు బీఆర్ఎస్ వైపు కాకుండా బీజేపీకి లాభం చేకూరేలా ఉన్నాయన్న చర్చ సాగుతోంది. కాంగ్రెస్ వ్యతిరేకతను రాజకీయ లబ్ధిగా మార్చుకునే విషయంలో గులాబీ పార్టీ వెనకపడిందన్న అభిప్రాయం పార్టీ ముఖ్య నేతల వద్ద గులాబీ శ్రేణులు వ్యక్తం చేస్తున్నాయి. ఎమ్మెల్సీ ఎన్నికల్లో అభ్యర్థులను పెట్టకపోవడం పైన విమర్శలు గుప్పిస్తున్నాయి. అయితే కేసీఆర్ ముందుఈ విషయాలను ప్రస్తావించేందుకు ముఖ్య నేతలు ప్రస్తావించినా గులాబీ బాస్ మౌనం దాల్చినట్లు సమాచారం. ఇప్పటికైనా పార్టీ అధినేతగా క్యాడర్ కు బీజేపీ విషయంలో అనుసరించాల్సిన వ్యూహం బహిర్గతం చేయకపోతే రానున్న రోజుల్లో రాజకీయ ఇబ్బందులు తప్పవని ముఖ్యనేతలు సైతం అభిప్రాయపడుతున్నారుబీజేపీని దూకుడుగా ఎదుర్కోకపోతే మూడో స్థానంలో నిలవాల్సిన పరిస్థితి కారు పార్టీకి ఏర్పడుతుందని చెబుతున్నారు. అయితే ఏప్రిల్ 27 పార్టీ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా వరంగల్ లో నిర్వహిస్తున్న భారీ బహిరంగ సభ ద్వారా అయినా పార్టీకి టార్గెట్ పార్టీ ఏంటి, మళ్లీ అధికారంలోకి రావాలంటే ఎలాంటి వ్యూహంతో సాగాలన్న స్పష్టత గులాబీ బాస్ ఇవ్వాలని కోరుతున్నారు. ఇలాగే బీజేపీ విషయంలో మౌనం పాటిస్తే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఆపార్టీకి అడ్డుకట్ట వేయడం కష్టమని ఇది రాజకీయంగా పెద్ద దెబ్బ అవుతుందని, ఆ తర్వాత గులాబీ పార్టీ నుండి కమలం పార్టీకి నేతలు వలస వెళ్లే అవకాశం లేకపోలేదని విశ్లేషిస్తున్నారు.

# ఆ ఇంట్లో కండోమ్స్ ఫ్యాక్టరీయే ఉందే

వరంగల్, మార్చి 22,

వరంగల్ నగరంలో సంచలనం సృష్టించిన మైనర్ బాలిక కిడ్నాప్ కేసును మిల్స్ కాలనీ పోలీసులు చేధించారు. ఈ కేసులో ప్రధాన నిందితులైన వారిని పోలీసులు అరెస్టు చేశారు. మార్చి 11వ తేదీ వరంగల్ లోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఒక మైనర్ బాలిక మిస్సింగ్ అయిందని ఫిర్యాదు వచ్చింది. పోలీసులు తక్షణమే విచారణ ప్రారంభించారు. అయితే వారు ఆమెని ములుగు క్రాస్ రోడ్డు వద్ద గుర్తించారు. ఆమెని విచారించగా.. ఆమె చెప్పిన దారుణం అనుకున్నదానికి మించి ఉంది.

బాధిత బాలిక చెప్పిన వివరాలు ఇలా ఉన్నాయి. తనను కొంతమంది యువకులు కిడ్నాప్ చేసి గంజాయి తాగించి, అత్యాచారం చేశారని చెప్పింది.డీసీపీ సన్ ప్రీత్ సింగ్, సెంట్రల్ జోన్ డీసీపీ ఆధ్వర్యంలో.. వరంగల్ ఏసీపీ పర్యవేక్షణలో మూడు బృందాలుగా ఏర్పడి నిందితుల కోసం గాలించి.. వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటనకి సంబంధించి ప్రధాన నిందితురాలు ములుగు జిల్లా దామెర మండలానికి చెందిన పడుపు వృత్తి చేసే మస్కులతను అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఆమె దగ్గర మరో మైనర్ నిందితురాలిని కూడా అదుపులోకి తీసుకున్నారు.

మైనర్ నిందితురాలి సాయంతో ఆమె బాలికను కిడ్నాప్ చేయించిందని పోలీసులు తెలిపారు.ఈ కిడ్నాప్‌లో మైనర్ బాలిక బాయ్ ఫ్రెండ్ అబ్దుల్ అఫ్సాన్ హస్తం కూడా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. అబ్దుల్ అఫ్సాన్ సాయంతోనే బాలికకు గంజాయి తాగించి.. తమ ట్రాప్‌లో పడేలా చేశాడని పోలీసులు తెలిపారు.

గంజాయితో పాటు.. స్నేహితులతో కలిసి అత్యాచారం కూడా చేశారని మైనర్ బాలిక తెలిపింది. ఆ సమయంలో వీడియో కూడా రికార్డ్ చేసినట్లు తెలిపింది. ఎవరికైనా చెబితే.. వీడియోలను సోషల్ మీడియాలో పెడతామని బెదిరించినట్లు ఆమె పోలీసులకు తెలిపింది. బాలిక ఫిర్యాదు మేరకు అబ్దుల్ అఫ్సాన్, అతడి స్నేహితులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు.

## నేడు ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవం

( పెండ్యాల రామ్ కుమార్, మంథని )

ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం మార్చి 23న నిర్వహిస్తారు. ప్రకృతి సహజ ఆవసాలపై వాతావరణ మార్పులు చూపే ప్రభావం గురించి ప్రజలకు అవగాహన కలిగించడంకోసం ఈ దినోత్సవం జరుపుకుంటారు. సమాజపు భద్రత, శ్రేయస్సు కోసం జాతీయ వాతావరణ, జల సేవలు అందించే సహకారం గురించి ఈరోజు గుర్తుచేసుకుంటారు. వాతావరణంలో చోటుచేసుకుంటున్న మార్పులకు సంబంధించి వాతావరణంపై అధ్యయనం చేసేందుకు 1950, మార్చి 23న 180 దేశాల సభ్యత్వంతో ప్రపంచ వాతావరణ సంస్థ ప్రారంభించబడింది. ఆ సంస్థ ఏర్పడిన రోజును ప్రపంచ వాతావరణ శాస్త్ర దినోత్సవంగా నిర్ణయించబడింది. ఐక్యరాజ్య సమితి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఈ దినోత్సవం జరుపబడుతుంది.

వాతావరణ శాఖ నిపుణుల ఆధ్వర్యంలో ప్రజలకోసం అవగాహన సమావేశాలు, ఛాయాచిత్ర ప్రదర్శనలు జరుగుతాయి.

వాతావరణ పరిశోధన చేసిన వాళ్ళకు ఈ దినోత్సవం సందర్భంగా అంతర్జాతీయ వాతావరణ సంస్థ బహుమతి, ప్రొఫెసర్ డాక్టర్ విల్హో వైసెల్ అవార్డు, ది నార్బర్ట్ గెర్బియర్-మమ్ అంతర్జాతీయ అవార్డు లు బహుమతులు అందజేయబడుతాయి.

ఈ దినోత్సవాన్ని జరుపుకోవడానికి చాలా దేశాలు తపాలా బిళ్ళలను, ప్రత్యేక తపాలా స్టాంపు గుర్తులను విడుదల చేస్తాయి.

## ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి బెల్లయ్య నాయక్

సుధీర్ రెడ్డి రాజకీయంగా పనికిరాడు అని అసలు ఎమ్మెల్యే పదవికి అనర్హుడు అని గిరిజన ఆదివాసి కార్పొరేషన్ చైర్మన్, బెల్లయ్య నాయక్ అన్నారు. హస్తినాపురం కార్పొరేటర్ సుజాత నాయక్ ను ఆమె ఇంట్లో ఈరోజు కాంగ్రెస్ కార్యకర్తలతో కలిసి పరామర్శించారు. ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఆమెపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై మీడియా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఒక బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధిగా ఉండి మహిళలను అగౌరపరిచే విధంగా మాట్లాడడం సుధీర్ రెడ్డికి సరికాదని ఆయన అన్నారు. సుధీర్ రెడ్డి ఎమ్మెల్యే పదవికి అనర్హుడ అని అన్నారు. తను చేసిన వ్యాఖ్యలకు నైతికంగా బాధ్యత వహించి తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. చట్టపరంగా అతనిపై చర్యలు తప్పవని కఠినమైన శిక్ష పడే వరకు మేము పోరాడుతూనే ఉంటామన్నారు. త్వరలోనే నేషనల్ ఎస్టీ కమిషన్ను కలసి ఫిర్యాదు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సుజాత నాయక్ తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ జామ్ తో - వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు

శంకర్ పల్లిశంకర్ పల్లి మండలంలో శుక్రవారం రాత్రి భారీ వర్షం కురిసింది ... సుమారు గంటపాటు కురిసిన వర్షానికి వికారాబాద్, సంగారెడ్డి,చేవెళ్ల వెళ్లే రోడ్లపై వర్షపు నీరు నిలువడం, పెద్ద ఎత్తున ట్రాఫిక్ జామ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## రెండు లారీల ఢీ?ఇద్దరు డ్రైవర్లకు తీవ్ర గాయాలు

కడపకడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని జాతీయ రహదారి 67 రోడ్డు తొట్టిగారిపల్లె భారత్ పెట్రోల్ బంక్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి రోడ్డు ప్రమాదం జరిగింది. ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఇద్దరు డ్రైవర్లు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని బద్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించినట్లు సమాచారం..

# బెట్టింగ్ యాప్స్ తాట తీస్తున్న పోలీసులు

హైదరాబాద్ మార్చి 22, (న్యూస్ పల్స్)

తెలుగు రాష్ట్రాల్లో ప్రస్తుతం బెట్టింగ్ యాప్స్, బెట్టింగ్ గేమ్ లపై పోలీసులు ఫోకస్ చేశారు. టీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ బెట్టింగ్ యాప్స్ నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని సూచనలతో ఏపీ, తెలంగాణ పోలీసులు బెట్టింగ్ యాప్స్ ప్రమోట్ చేసిన వారిపై కేసులు నమోదు చేసి విచారణకు నోటీసులు జారీ చేస్తున్నారు. ఈ క్రమంలో హైదరాబాద్ మెట్రో రైలు యాజమాన్యం అప్రమత్తమైంది. మెట్రో రైలు లోపల, మెట్రో రైలు కోచ్ లపై ఆన్ లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలను తొలగించాలని నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో రైలు కోచ్‌లు, రైలు లోపల ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ లపై ప్రకటనలు ఉన్నాయని ప్రజల నుంచి అభ్యంతరాలు వ్యక్తమవయ్యాయి. దీనిపై ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో రైలు సంస్థ అప్రమత్తమైంది. మెట్రో రైళ్లలో బెట్టింగ్ యాప్ ప్రకటనలు, బెట్టింగ్ గేమ్ ప్రకటనలు ఉన్నట్లు తన దృష్టికి వచ్చిందని మెట్రో రైలు ఎండీ ఎన్వీస్ రెడ్డి తెలిపారు. తక్షణమే మెట్రో స్టేషన్లలో, మెట్రో రైలు కోచ్‌లపై, రైలు లోపల ఉన్న ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్ ప్రకటనలు తొలగించాలని యాడ్ ఏజెన్సీలను, ఎల్ అండ్ టీ సిబ్బందిని ఆదేశించినట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీజీ షికా గోయల్ ఆన్‌లైన్ బెట్టింగ్ పై స్పందించారు. తెలంగాణలో బెటింగ్ యాప్స్‌పై 2017 నుంచి బ్యాన్ ఉందని తెలిపారు. ఆన్‌లైన్ బెట్టింగ్ ఆడడం ఇల్లీగల్ అని, చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి చర్యలు ఉంటాయన్నారు. తాము ఆన్‌లైన్ నుంచి ఇప్పటివరకు 108 బెట్టింగ్ యాప్స్ తొలగించినట్లు తెలిపారు. తెలంగాణ వ్యాప్తంగా ఆన్‌లైన్ బెట్టింగ్ యాప్‌లపై 800 వరకు కేసులు నమోదయ్యాయని షికా గోయల్ వెల్లడించారు. యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్,గేమ్ యాప్‌లకి అలవాటు పడి అప్పులపాలై ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారు. అక్రమ బెట్టింగ్ యాప్సలలో బెట్టింగ్‌కి పాల్పడిన, ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావ్ హెచ్చరించారు. నేటి సమాజంలో సాంకేతిక పరిజ్ఞానం, సోషల్ మీడియా ప్రభావం బాగా పెరిగిందని తెలిపారు. ప్రతిఒక్కరికీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండడం, కొన్ని సందర్భాల్లో అవగాహన లోపం వల్ల చాలామంది ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు అన్నారు. మోసపూరిత ప్రకటనలు, సందేశాలు చూసి మోసపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆన్లైన్ బెట్టింగులు పెట్టడం, ఆన్లైన్‌లో గేమ్స్ ఆడటం, గుర్తింపు లేని సంస్థల్లో డబ్బు పెట్టుబడి పెట్టి ఆర్థిక నష్టాల బారిన పడుతున్నారని హెచ్చరించారు. తద్వారా జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని తెలిపారు. అవగాహన లేక అత్యాశకు పోయి ఆన్లైన్‌లో పెట్టుబడులు పెట్టడం వల్ల మోసాలబారిన పడుతున్నారన్నారు. బెట్టింగ్ యాప్‌లు చాలా ప్రమాదకరమైనవి, వీటిల్లో ఒక్కసారి చిక్కుకుంటే బయటకు రావడం ఇబ్బంది అవుతుందని హెచ్చరించారు. యాప్ నిర్వాహకుల నుంచి బెదిరింపులు వస్తాయి అన్నారు. తక్కువ టైంలో ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చన్న భ్రమలో యువత, విద్యార్థులు అక్రమ బెట్టింగ్ యాప్స్, గేమింగ్ యాప్స్‌కి బానిసలుగా మారుతున్నారు. అప్పులపాలపై ప్రాణాలకు మీదకు తెచ్చుకుంటున్నారు. విలువైన ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు సోషల్ మీడియాలో వీటిని ప్రోత్సహించడం వల్ల యువతలో ఈ వ్యసనం పెరుగుతోందని ఆందోళన వ్యక్తమవుతోంది. వీటి కట్టడికి కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్రమ బెట్టింగ్ యాప్స్ లలో బెట్టింగ్ కి పాల్పడిన,ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌లలో గేమ్స్ ఆడిన, ప్రోత్సాహించిన కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. ఆన్‌లైన్ బెట్టింగ్, గేమింగ్ యాప్‌లు ఆయా యాప్ నిర్వాహకుల సూచనల మేరకే ఆపరేట్ చేస్తారని, ఆన్లైన్ గేమింగ్ మాటున ప్రమాదకర మాల్ ప్రాక్టీస్ ఉంటుంది వ్యక్తి గత సమాచారం, అకౌంట్ వివరాలు తెలుసుకొనే అవకాశం ఉన్నందున గేమింగ్ యాప్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ అక్రమ బెట్టింగ్ యాప్‌లను సోషల్ మీడియా వేదికగా ప్రచారం చేసే ఎవరిపైనా ఉపేక్షించేది లేదని ప్రజలు, యువత అప్రమత్తంగా ఉండి, ఇటువంటి కార్యకలాపాలపై వెంటనే డయల్ 100కు, స్థానిక పోలీస్ వారికి సమాచారం అందిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నార.? కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయిన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, బెట్టింగ్ యాప్‌లకు సంబంధించి ప్రచారాన్ని చేయవద్దన్నారు. ఆన్‌లైన్ బెట్టింగ్, ఆన్‌లైన్ గేమ్స్ వలన కలిగే పరిణామాల గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు ఎస్పీ డివి శ్రీనివాస్ రావ్ తెలిపారు.

## భరత మాత స్వేచ్ఛ కోసం ఉరి తాడుని ముద్దాడిన విప్లవ చైతన్య మూర్తులు

-నేడు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి

-నేడు భారతమాత ముద్దుబిడ్డల బలిదాన దినోత్సవం

( పెంద్యాల రామ్ కుమార్, మంథని )

భరత మాతను బానిసపు సంకేళ్ళ నుండి విముక్తి చేయడానికై, మనందరి సంతోషం.. స్వేచ్ఛ కోసం 23 యేళ్ళ వయస్సులోనే అనన్యమైన పోరాటాలు చేసి యావత్త భారత జాతి కి స్ఫూర్తిని కలిగించడం కోసం.. భరత మాత స్వేచ్ఛ కోసం ఉరి తాడుని ముద్దాడి తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేసిన భరత మాత ముద్దు బిడ్డల్లు, విప్లవ చైతన్య మూర్తులు సర్దార్ భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి మర్చి 23న. ఏ స్వార్థం లేకుండా, ఏ పదవులు, ప్రయోజనాలు ఆశించకుండా చిరు ప్రాయంలోనే భరత మాత స్వేచ్ఛ కోసం బలిదానం చేసిన ఆ ముగ్గురు యువ కిషోరాల త్యాగాలను మనం స్మరించికొని, వారి వర్ధంతి (23 మార్చి) రోజున వారికి మన హ్రుదయపూర్వకంగా నివాళులు అర్పించడం ఈ దేశ పౌరులుగా మన కనీస బాధ్యత.. ఆ ముగ్గురునీ ఉరి తీసిన రోజు... భగత్ సింగ్ (సెప్టెంబరు 28, 1907 ?మార్చి 23, 1931):- స్వాతంత్ర్య సమర యోధుడు, ప్రఖ్యాత ఉద్యమకారుడు. భారత స్వాతంత్ర్యోద్యమమునకు పోరాడిన అత్యంత ప్రభావశీల విప్లవకారులల్లో ఆయన ఒకరు. ఈ కారణంగానే 'షహీద్ భగత్ సింగ్ గా కొనియాడబడతాడు'. సుఖ్ దేవ్ థాపర్ (15 మే 1907 - మార్చి 23, 1931):- భారత స్వాతంత్ర్య సమర, ఉద్యమకారుడు. ఇతను భగత్ సింగ్ మరియు రాజ్‌గురు ల సహచరునిగా ప్రసిద్ధి. హరి శివరాం రాజ్ గురు (ఆగష్టు 24,




1908 - మార్చి 23, 1931):- భారత స్వాతంత్ర ఉద్యమ, ఉద్యమకారుడు. మహారాష్ట్ర లోని ఒక బ్రాహ్మణ కుటుంబానికి చెందినవాడు. ఇతను భగత్ సింగ్ మరియు సుఖ్ దేవ్ ల సహచరునిగా ప్రసిద్ధి... 1928లో భారత్‌లోని వర్ధమాన రాజకీయ పరిస్థితిపై నివేదికను కోరుతూ సర్ జాన్ సైమన్ నేతృత్వంలో బ్రిటీష్ ప్రభుత్వం ఒక కమిషన్‌ను ఏర్పాటు చేసింది. అయితే కమిషన్ సభ్యుడిగా ఒక్క భారతీయుడిని కూడా నియమించకపోవడంతో భారత రాజకీయ పార్టీలు దానిని బహిష్కరించాయి. ఫలితంగా దేశవ్యాప్తంగా పలు నిరసన ప్రదర్శనలు వెల్లువెత్తాయి. 30 అక్టోబరు 1928న కమిషన్ లాహోర్‌ను సందర్శించినప్పుడు సైమన్ కమిషన్‌కు వ్యతిరేకంగా లాలా లజ్‌పత్ రాయ్ నేతృత్వంలో నిశ్శబ్ద అహింసా పద్ధతిలో ఒక నిరసన కార్యక్రమం జరిగింది. అయితే హింస తలెత్తడానికి పోలీసులు కారణమయ్యారు. 1 సెప్టెంబర్ 1928లో లాహోర్‌లో జరిగిన ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొన్న 64 ఏళ్ల వృద్ధుడు లాలా లజపతిరాయ్‌పై సాండర్స్ అనే బ్రిటిష్ అధికారి పాశవికంగా లాఠీచార్జి చేసారు దాంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఈ సంఘటనను కళ్లారా చూసిన భగత్ సింగ్ ప్రతీకారం తీర్చుకోవాలని నిర్ణయించుకున్నాడు. పోలీసు అధికారి స్కాట్‌ను హతమార్చడానికి విప్లవకారులు శివరామ్ రాజ్‌గురు, జై గోపాల్ మరియ సుఖ్‌దేవ్ థాపర్‌లతో ఆయన చేతులు కలిపాడు. స్కాట్‌ను గుర్తించిన జై పాల్ ఆయన్ను కాల్చుమంటూ సింగ్‌కు సంకేతాలిచ్చాడు. అయితే పొరపాటు గుర్తింపు కారణంగా డీఎస్పీ జేపీ సాండర్స్ కనిపించినప్పుడు సింగ్‌కు జై పాల్ సంకేతమిచ్చాడు. ఫలితంగా స్కాట్‌కు బదులు సాండర్స్ హతమయ్యాడు. దాంతో పోలీసుల కంట పడకుండా ఉండటానికి భగత్ లాహోర్ పారిపోయాడు. గుర్తు పట్టకుండా ఉండటానికి గడ్డాన్ని గీసుకోవడం, వెంద్రుకలు కత్తిరించుకోవడం ద్వారా సిక్కు మత విశ్వాసాల ఉల్లంఘనకు సింగ్ పాల్పడ్డాడు. 1928 లాలా లజపతి రాయ్ మరణానికి కారణమైన బ్రిటిష్ వారిపై పగతీర్చుకోవడానికి, ఫిరోజ్ పూర్ లో బ్రిటిష్ పోలీసు అధికారి జె.పి.సాండర్స్ ను హతమార్చినందులకు గాను భారత స్వాతంత్ర్యోద్యమంలో కృషి చేసిన ఈ ముగ్గురు విప్లవకారులు (భగత్ సింగ్ , రాజ్ గురు, సుఖ్ దేవ్) లను 1931 మార్చి 23న లాహోరు సెంట్రల్ జైలులో సాయంకాలం 7.33 సమయానికి ఉరి తీశారు. అప్పటి నిబంధనల ప్రకారం ఆ సమయంలో ఉరి శిక్ష అమలు జరపడం జరిగేది కాదు. వారి మృత దేహాలను రహస్యంగా, జైలు వెనుక గోడలు పగులగొట్టి తీసికొని వెళ్ళిసట్లెజ్ నది తీరాన హుస్సేన్‌వాలా అనే ఊరిలో దహనం చేశారు. మృత దేహాను చూసిన ప్రజలలో అలజడిని ఎదుర్కోకుండా ఇలా చేశారు. దేశమాత వీరపుత్రులైన రాజ్ గురు ,సుఖ్ దేవ్,భగత సింగ్ లను స్మరిద్దాం... వారు చేసిన త్యాగాలను మనమంతా కీర్తిద్దాం ... అమర జీవులకిదే ఘన నివాళులు.. ఇన్ క్విలాబ్ జిందాబాద్..

## శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో ప్రయాణికుల ఆందోళన

రంగారెడ్డి శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ప్రయాణికులు అందోళనకు దిగారు. శ్రీనగర్ వయా శంషాబాద్ - బెంగళూరు వెళ్లాల్సిన ఎయిర్ ఇండియా విమానం అలస్యం అయింది. శంషాబాద్ ఎయిర్ పోర్ట్ నుండి బెంగళూరు వెళ్లాల్సిన 150 మంది ప్రయాణికులు పడిగాపులు గాచారు.

## హైటెక్ సిటీలో హైలెవల్ అద్దెలు

హైదరాబాద్ మార్చి 22,

హైదరాబాద్ మహానగరం విశ్వనగరంగా మార్పు చెందుతోంది. ప్రపంచంలోని నలుమూలల నుంచి పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్ నగరానికి వస్తున్నాయి. దేశంలోని అన్ని రాష్ట్రాల నుంచి ఉద్యోగులు నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తున్నారు. విదేశీయులు కూడా హైదరాబాద్‌కు వచ్చి ఉద్యోగాలు చేస్తుండటం గమనార్హం. అందులోనూ ఐటీ రంగం రోజు రోజుకు అమాంతంగా పెరిగిపోతుండటంతో.. నగరం వేగంగా అభివృద్ధి చెందుతోంది. సాధారణంగా దేశంలోని మెట్రో సిటీస్‌తో పోల్చితే.. హైదరాబాద్‌లో కాస్ట్ ఆఫ్ లివింగ్ కాస్త తక్కువే అని గతంలో చెప్పేవాళ్లు. కానీ.. ఇప్పుడున్న పరిస్థితుల్లో హైదరాబాద్‌లో లివింగ్ కూడా చాలా కాస్ట్లీగా మారిందనిపిస్తోంది. ఐటీ రంగం పుణ్యమా అని నగరంలోని కొన్ని ప్రాంతాలు యమా కాస్ట్లీగా మారాయి. సామాన్యుడికి ఊహలో కూడా అందనంత.. కనీసం ఊహించనంత ఖరీదుగా ఇండ్ల ధరలు ఉన్నాయి. ఇండ్లు కొనటం అంటుంచితే.. కనీసం రెంట్‌కి ఉండాలన్న లక్షలు చెల్లించాల్సిన పరిస్థితి. ఎందుకంటే.. ఆయా ప్రాంతాల్లో ఇండ్ల అద్దెనే రూ.4 నుంచి 5 లక్షలుంటుంది. ఇక విల్లాల అద్దెలైతే.. రూ.5 లక్షల పైమాటే. మరి హైదరాబాద్ నగరంలోని ఏఏ ప్రాంతాల్లో ఖరీదైన అద్దెలున్నాయో ఓ లుక్కేద్దాం పదండి..! హైదరాబాద్ నగరంలోని ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్, కోకాపేట, హైటెక్ సిటీ ప్రాంతాల్లోని లగ్జరీ అపార్ట్‌మెంట్లు అత్యంత ఖరీదైన అద్దెలు వసూలు చేస్తున్నట్టు తెలుస్తోంది. మరి ఈ ప్రాంతాల్లోని అత్యంత ఖరీదైన కొన్ని అపార్ట్ మెంట్ల వివరాలు చూద్దాం..

1. జయభేరి ది పీక్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

అద్దె: రూ.4- 4.5 లక్షలు/నెలకు

నర్సింగిలో ఉన్న ఈ ప్రాజెక్ట్ అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించబడింది. క్లబ్ హౌస్, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్, రూఫ్‌టాప్ స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు అందుబాటులో ఉంటాయి.

2. ఫార్ఛ్యూన్ సోంటాలియా స్కై విల్లాస్, కోకాపేట

అద్దె: రూ.3.5-4.5 లక్షలు/నెలకు

6,333-7,333 చదరపు అడుగుల 4ఃఊఐ స్కై విల్లాలు అందుబాటులో ఉన్నాయి. గండిపేట్ చెరువు అందాలను ఆస్వాదించేందుకు ఇది బెస్ట్ ప్రాపర్టీ.

3. మై హోం భూజా, హైటెక్ సిటీ

అద్దె: గరిష్ఠంగా రూ. 3.2 లక్షలు/నెల

హైటెక్ సిటీలోని ఈ అపార్ట్‌మెంట్ 3, 4, 5ఃఊఐ అపార్ట్‌మెంట్లతో లగ్జరీ లివింగ్ అనుభూతిని అందిస్తుంది. స్కై లాంజ్, స్విమ్మింగ్ పూల్, స్పా లాంటి ఫీచర్లు ఉన్నాయి.

ఇక.. అపార్ట్‌మెంట్ల సంగతి అంటుంచితే.. లగ్జరీ విల్లాల అద్దెలు వింటేనే షాక్ కొడుతుంది. మరి లగ్జరీ విల్లాల అద్దెలు ఎలా ఉన్నాయో చూద్దాం..

1. జయభేరి టెంపుల్ ట్రీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్

అద్దె: రూ.5-5.8 లక్షలు/నెలు

లగ్జరీ విల్లాలు, ఆధునిక డిజైన్, ఆకర్షణీయమైన గ్రీన్ ల్యాండ్‌స్కేప్‌తో ఈ ప్రాజెక్ట్ ప్రత్యేకమైంది.

2. ఆదిత్య కాసా గ్రాండ్, గండిపేట

అద్దె: రూ.4.5 లక్షల పైమాటే

4, 5ఃఊఐ విల్లాలు, స్పేషియస్ ఇంటీరియర్స్, ప్రీమియం సౌకర్యాలతో టాప్ లగ్జరీ విల్లాల్లో ఇదీ ఒకటి.

3. మై హోం అంకుర్, తెల్లాపూర్

అద్దె: రూ.3.5-4.5 లక్షలు/నెలకు

తెల్లాపూర్‌లో 4ఃఊఐ విల్లాలు, ఆధునిక సౌకర్యాలు, హై-ఎండ్ లివింగ్ అనుభూతితో ప్రత్యేకమైన ప్రాజెక్ట్ ఇది.

కేవలం ఇవే కాకుండా.. నగరంలోని ఆయా ప్రాంతాల్లో వెలిసిన ఆకాశాన్ని తాకే టవర్లలో ఇల్లు కొనటమే కాదు అద్దెకు ఉండటం కూడా చాలా ఖరీదుగా మారింది. లక్షల్లోనే అద్దె చెల్లించాల్సిన పరిస్థితి ఉంది.

## ఆటోనగర్ లో ఎంపి చిన్నీ, ఎమ్మెల్యే గద్దె పర్యటన

విజయవాడ

విజయవాడ ఆటోనగర్ లో ఎంపి కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్, సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబు రోడ్లు పరిశీలన చేసారు. ఆటోనగర్ ప్రాంతం లో సిఆర్డిఏ పరిధి లో అభివృద్ధి చేయాల్సిన రోడ్లు పరిశీలించారు. గన్నవరం నుంచి మెట్రో, ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ నుంచి నిడమానూరు జంక్షన్ వరకు ఫ్లైఓవర్ పనుల ప్రారంభం వల్ల ట్రాఫిక్ కి ఇబ్బందులు లేకుండా ప్రత్యామ్నాయ మార్గాల పై దృష్టి పెట్టారు. ఆటోనగర్లో కి లారీలు ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా వచ్చేందుకు ప్రత్యామ్నాయ మార్గాల ఆటోనగర్ టెర్మినల్ రోడ్, బల్లెం వారి వీధి, మహానాడు రోడ్ జంక్షన్, శక్తి కళ్యాణ మండపం రోడ్, ఘంటసాల రోడ్లు నుపరిశీలించారు. గన్నవరం విమానాశ్రయం కి రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి మరో ప్రత్యామ్నాయ మార్గం కోసం రోడ్డును కుడా పరిశీలించారు. ×రామవరప్పాడు రింగ్ రోడ్డు నుంచి కేసరిపల్లి వరకు ఎస్ఎల్వీ గ్రాండ్ మీదగా గన్నవరం ఎయిర్పోర్ట్ కి ప్రత్యామ్నాయ మార్గం ఏర్పాటు చేయాలని సిఆర్డిఏ కమిషనర్ కన్నబాబుకి ఎంపి కేశినేని శివ నాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచించారు. ఎంపి కేశినేని శివ నాథ్, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ సూచనల పై కలెక్టర్ లక్ష్మీ శ సానుకూలంగా స్పందించారు. ×మహానాడు రోడ్డు నుంచి నిడమానూరువరకు ఫ్లైఓవర్, గన్నవరం నుంచి వచ్చే మెట్రో పనులు పూర్తయితే విజయవాడకు ట్రాఫిక్ సమస్య ఉండదని ఎంపి కేశినేని శివ నాథ్ అన్నారు. ఈ లోపు ప్రజలు ఇబ్బంది పడకుండా ప్రత్యామ్నాయ మార్గాల సిద్ధం చేసి తాత్కాలిక శాశ్వత రోడ్లు ఏర్పాటు చేస్తామని అన్నారు.

## వీహెచ్ పీ నేత రావినూతల శశిధర్ ఇంటి పై గుర్తు తెలియని వ్యక్తుల దాడి

హైదరాబాద్

వనస్థలిపురంలో వీహెచ్పీ నేత శశిధర్ ఇంటిపై అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు దాడి చేశారు. గతం లో కూడా పలు సార్లు శశిధర్ ఇంటిపై అగంతకులు రెక్కీ నిర్వహించారు. గతంలో రెక్కీ నిర్వహించిన జిహాది తీవ్రవాదుల్లో ఒకరిని అరెస్టు చేశారని శశిధర్ తెలియజేశారు. అర్ధరాత్రి అగంతకులు వచ్చిన సమయాన్ని గుర్తించి వనస్థలిపురం పోలీసు లకు ఫిర్యాదు చేసానని తెలిపారు. ఆగంతకులు అర్ధరాత్రి ఇంట్లోని మొదటి అంతస్తుకు వచ్చారన్నారు. సీసీ కెమెరా దృశ్యాల ఆధారంగా పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. తెల్లవారు జామున మూడు గంటల వరకు ..గుర్తు తెలియని వ్యక్తుల కోసం గాలించారు పోలీసులు. మరోసారి శశిధర్ ఇంటికి చేరుకుని ..దర్యాప్తు చేస్తున్నారు. శశిధర్ మాట్లాడుతూ తనకు ప్రాణహాని ఉందంటూ పలు మార్లు పోలీస్ లకు తెలిపాను. తనకు భద్రత కల్పించాలి. దుండగులను వెంటనే అరెస్ట్ చేయాలని కోరారు . ముగ్గురు నలుగురు అర్ధరాత్రి వచ్చినట్లు శశిధర్ తెలిపారు . వనస్థలిపురం పోలీసులు శశిధర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఉమ్మడి నల్గొండలో విజృంభిస్తున్న బర్డ్ ఫ్లూ

నల్గొండ ఉమ్మడి జిల్లాలో బర్డ్ ఫ్లూ విజృంభిస్తుంది. భూదాన్ పోచంపల్లి మండలం, దోతిగూడెం పౌల్ట్రీ ఫామ్లో బర్డ్ ఫ్లూ కేసు నమోదు అయింది. శుక్రవారం సుమారు 52 వేల కోళ్లను అధికారులు చంపి పాతిపెట్టారు. పరిసర ప్రాంతాలను రెడ్ జోన్ ప్రకటించారు. నెలరోజుల క్రితం చౌటుప్పల్ మండలం నేలపట్లలో తెలంగాణలోనే తొలి బర్డ్ ఫ్లూ కేసు నమోదు అయిన విషయం తెలిసిందే.

చిట్యాల మండలం, గుండ్రానీపల్లి గ్రామంలో కోళ్ల ఫారంలో బ్రాయిలర్ కోళ్లకు బర్డ్ ఫ్లూ నిర్ధారణ అయింది. సుమారు 2 లక్షల కోళ్లను భూమిలో పాతిపెట్టే ప్రక్రియ వెటర్నరీ డాక్టర్లు చేపట్టారు. చుట్టుపక్కల ప్రాంతంలో "రెడ్ జోన్" ప్రకటించారు.

## తునిలో హిజ్రాల అందోళన

తుని కాకినాడ జిల్లా తుని పట్టణంలో హిజ్రాలు గొల్ల అప్పారావు సెంటర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. అనకాపల్లిలో హిజ్రా దీపును పెళ్లి చేసుకుని అత్యంత కిరాతకంగా హత్య చేసిన బన్నీని కఠినంగా శిక్షించి ఉరితీయాలని డిమాండ్ చేశారు. అనంతరం తుని పట్టణ ప్రధాన వీధుల్లో నిరసన ర్యాలీ చేపట్టారు. పట్టణ నలుమూలల ఉన్నటువంటి హిజ్రాలు పెద్ద ఎత్తున చేరుకొని వుయ్ వాంట్ జస్టిస్ అంటూ నినాదాలు చేశారు.

## విజయనగరంలో భారీగా మత్తు టానిక్కు స్వాధీనం

ఈడీ, డ్రగ్ కంట్రోల్ అధికారులు ఆపరేషన్ గరుడ లో భాగంగా విజయనగరంలోని అంబటిసత్రం వద్ద శ్రీవెంకటరత్నం మెడికల్, జనరల్ స్టోర్లో శుక్రవారం రాత్రి సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో భారీగా గడువు ముగిసిన ఔషధాలు, నిషేధిత మత్తు కలిగించే టానిక్కు స్వాధీనం చేసుకున్నామని విజిలెన్స్ శాఖ బర్ల ప్రసాద్ వెల్లడించారు. నిర్వాహకులపై కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. మెడికల్ షాపుల్లో దొరికే కొన్ని మందులను డ్రగ్స్ గా వినియోగిస్తున్నారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో విద్యార్థులకు గాయాలు మెరుగైన వైద్యం అందించాలని మంత్రి లోకేష్ ఆదేశం

అమరావతి

ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఉప్పుగుండూరు వద్ద ఆగి ఉన్న లారీని టూరిస్ట్ బస్సు ఢీకొట్టిన ఘటనలో పదిమందికిపై పైగా విద్యార్థులు గాయపడ్డారనే వార్త ఆవేదనకు గురిచేసిందని విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ అన్నారు. కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థుల బస్సు విహారయాత్రకు వెళ్లి తిరిగొస్తుండగా ఈ ప్రమాదం జరగడం దురదృష్టకరం. వెంటనే రోడ్డు ప్రమాద ఘటనపై అధికారులను ఆరా తీశాను. గాయపడిన విద్యార్థులకు మెరుగైన వైద్యానికి కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించానని అయన అన్నారు.

## టెన్త్‌ఎగ్జామ్ సెంటర్లో సీసీ కెమెరాల దొంగతనం

శ్రీకాకుళం

రణస్థలం మండలం పైడిభీమవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిది గదులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆ కెమెరాలను చోరీ చేశారు. ఈ విషయమై ఉపాధ్యాయులు చుట్టూ పక్కల ఆరా తీసినా.. సీసీ కెమెరాలు ఎవరు తీశారన్నది తేలలేదు. దీనిపై సీఎస్ జగన్నాథరావు జె.ఆర్ పురం పిఎస్ లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్. చిరంజీవి తెలిపారు.

# మామిడి రైతులను ఆదుకోండి, మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయండి: లోక్ సభలో చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు



తిరుపతి జిల్లా ప్రతి నిధి/ చిత్తూరు (ఢిల్లీ), మార్చి 22, (భారత శక్తి): ప్రకృతి వైపరీత్యాల కారణంగా తీవ్రంగా నష్టపోతున్న మామిడి రైతులను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు. మామిడి రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మ్యాంగో బోర్డును ఏర్పాటు చేయాలని విన్నవించారు. అదే సమయంలో ఇతర దేశాలకు ఎగుమతి చేసే మామిడి పల్ప్కు సుంకాన్ని తగ్గించి, విదేశాలకు మామిడి గుజ్జును ఎగుమతి చేసే అవకాశాన్ని కల్పించాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి విజ్ఞప్తి చేశారు. 2025-26 సంవత్సరానికి సంబంధించి, ఢిల్లీ పార్లమెంటులో జరుగుతున్న ఆర్థిక బడ్జెట్ సమావేశాలకు హాజరైన ఆయన బడ్జెట్ చర్చ కార్యక్రమంలో పాల్గొని, ప్రసంగించారు. జై జవాన్ జై కిసాన్ అనే నినాదంతో ఎన్డీఏ సర్కార్ పనిచేస్తోందన్నారు. ఆర్థిక బడ్జెట్లో ముఖ్యంగా వ్యవసాయ రంగానికి ఇచ్చిన ప్రాధాన్యత అన్నదాతల పట్ల ప్రధాని నరేంద్ర మోదీ, ఆర్థిక శాఖ మంత్రి నిర్మల సీతారామన్ కు ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని చిత్తూరు ఎంపీ తెలిపారు. గతం కంటే భిన్నంగా, 3.89శాతాన్ని పెంచి, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు, ఆధునిక సమాజానికి అనుగుణంగా వ్యవసాయ సంస్కరణలు తీసుకొచ్చి, దేశంలో వ్యవసాయ రంగాన్ని మరింత పులోపేతం చేయడమే తమ ప్రథమ కర్తవ్యమనీ ఎన్డీఏ ప్రభుత్వం ఈ బడ్జెట్ ద్వారా నిరూపించిందన్నారు. సమాజానికి రైతే మూల స్థంభమనీ తలచిన కేంద్ర ప్రభుత్వం 2019లో ప్రారంభించిన పియం-కిసాన్ పథకం ద్వారా 43.46 లక్షల కోట్ల రూపాయలను 18 విడతలలో దేశవ్యాప్తంగా ఉన్న 11 కోట్ల మంది రైతులకు అందించిందని ఆయన గుర్తు చేశారు. కిసాన్ క్రెడిట్ కార్డ్ రుణ పరిమితిని మూడు లక్షల నుంచి ఐదు లక్షల వరకు పెంచిన ఘనత ఎన్డీఏ సర్కార్ దేనన్నారాయన. మామిడి పంటకు ఆంధ్రప్రదేశ్ ప్రసిద్ధి అని చెప్పిన చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు 3.7 లక్షల హెక్టార్లలో మామిడి విస్తరించి ఉందన్నారు. కృష్ణా ,చిత్తూరు, గోదావరి జిల్లాలు మామిడి పంటకు ప్రసిద్ధిగాంచినవని తెలిపారు. మరీ ముఖ్యంగా చిత్తూరు పార్లమెంటు పరిధిలో తోతాపురి ప్రధాన పంట అని పేర్కొన్న ఎంపీ దగ్గుమళ్ళ దీని ద్వారా ఉత్పత్తి అయ్యే పల్ప్ ఉక్రెయిన్ దేశానికి ఎగుమతి అయ్యేదనీ అయితే రష్యా - ఉక్రెయిన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధం కారణంగా ఫల్ప్ ఎగుమతి ఆగిందన్న విషయాన్ని ఆయన కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. ఇక యూరోపియన్ దేశాలు ఆఫ్రికన్ దేశాల కంటే పల్ప్ దిగుమతి సుంకాన్ని పెంచడంతో భారత దేశం నుంచి మామిడి పల్ప్ ను విదేశాలకు ఎగుమతి చేయడం తలకు మించిన భారంగా మారిందన్నారు. ఈ నేపథ్యంలో కేంద్ర వ్యవసాయ శాఖ ఈ అంశాన్ని పరిగణలోకి తీసుకొని, చిత్తూరు పార్లమెంటులో ఉత్పత్తి అవుతున్న మామిడిపల్ప్ ను విదేశాలకు ఎగుమతి చేసే విషయాన్ని యూరోపియన్ దేశాలతో చర్చించి, సుంకాన్ని ఆఫ్రికన్ దేశాలతో సమానంగా తగ్గించే వెసులుబాటు మామిడి రైతులకు కల్పించాలని ఈ సందర్భంగా చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి విన్నవిచ్చారు. అంతేకాకుండా ప్రకృతి వైపరీత్యాలు మామిడి రైతులను ఆందోళనకు గురి చేస్తున్నాయని, ఈ విషయాన్ని , ఎన్డీఏ సర్కార్ గుర్తించి, గిట్టుబాటు ధరను కల్పించి అన్నదాతలకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# చెన్నైలో జరిగేది దొంగల ముఠా సమావేశం

## డీఎంకే ప్రభుత్వం వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంకు పాల్పడింది

## బిఆర్ఎస్, కాంగ్రెస్ లు ముఠాలో సభ్యులే

## కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి ఆరోపణ



కరీంనగర్, మార్చి 21(భారత శక్తి): చెన్నైలో జరుగుతున్న సమావేశాన్ని దొంగల ముఠా కలయికనీ కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి, బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ అభివర్ణించారు. ఆ ముఠా కు నాయకత్వం వహించేది డీఎంకే పార్టీని, తమిళనాడులో అధికారంలో ఉన్న వాళ్ళు వెయ్యి కోట్ల లిక్కర్ స్కాంలో కుకుపోయారని, అనేక అవినీతి కుంభకోణాలకు పాల్పడ్డారని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శనివారం మీడియాతో మంత్రి పై విధంగా స్పందించారు.అనేక అవినీతి, కుంభకోణాల్లో డీఎంకే కూరుకుపోయి, అక్రమ సంపాదన ను కాపాడుకోవడానికి ఈ దొంగల ముఠాలో బి ఆర్ ఎస్ , కాంగ్రెస్, సిపిఎం, ఆఫ్ పార్టీలను డీఎంకే సభ్యులుగా చేర్చుకుందని ఆరోపించారు. ముఠా లో సభ్యులుగా చేరిన బి ఆర్ ఎస్ పార్టీపై కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో చేసిన ఆరోపణలు నిజం చేయకుండా తెలంగాణ ప్రభుత్వం కాలయాపన చేస్తున్నారని గుర్తుచేశారు. రాబోయే ఎన్నికల్లో డీఎంకేను ఓడించేందుకు ప్రజలంతా సిద్ధమయ్యారనీ, ప్రజల దారి మళ్లించేందుకే డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒక్కటేనని తేలిపోయిందనీ, కేసీఆర్ కుటుంబ అవినీతి కేసులను కాంగ్రెస్ నీరుగారుస్తోందనీ ధ్వజమెత్తారు. 6 గ్యారంటీలపై పోరాడకుండా కాంగ్రెస్ తో బీఆర్ఎస్ లోపాయికారీ ఒప్పందం చేసుకుందన్నారు. చెన్నైలో ఆ రెండు పార్టీలు ఒక్కటైనయని, లిక్కర్ దొంగలంతా ఒక్కటయ్యారనీ వ్యాఖ్యానించారు.చెన్నైలో జరిగేది డీలిమిటేషన్ సమావేశం కాదు... చంబల్ లోయ ముఠా సమావేశమన్నారు.దోచుకున్నది దాచుకోవడానికి, అవినీతి స్కాంల నుండి బయటపడే దానిపైనే ఈ సమావేశం ఏర్పాటు చేసుకున్నారని మండిపడ్డారు.డీలిమిటేషన్ వల్ల దక్షిణాదిలో సీట్లు తగ్గే ప్రసక్తే ఉండదనీ,ఇంతవరకు గైడ్ లైన్స్ వెలువడనే లేదనీ చెప్పారు. ఆలు లేదు..చూలు లేదు..అల్లుడి పేరు సోమలింగం అన్నట్లుగా ప్రతిపక్షాల పరిస్థితి ఉందన్నారు. దక్షిణాదిలో వికసించేది కమలమేనని, తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం తథ్యంమన్నారు. బీజేపీ అధికారంలోకి రాగానే పేదలకు నాణ్యమైన విద్య, వైద్యం ఉచితంగా అందిస్తామని స్పష్టం చేశారు.నేను బీజేపీ రాష్ట్ర అధ్యక్ష రేసులో లేననీ మీడియా అడిగిన ప్రశ్నకు సమాధానం ఇచ్చారు. నాకు కేంద్ర మంత్రి బాధ్యతలు అప్పగించారనీ చెప్పారు. రాష్ట్ర అధ్యక్షుడి నియామకం పై సోషల్ మీడియాలో జరిగే ప్రచారాన్ని నమ్మొద్దనీ తెలిపారు. ఆ విషయమై జాతీయ నాయకత్వం ఇంకా ఏ నిర్ణయం తీసుకోలేదన్నారు.పార్టీ ఏ నిర్ణయం తీసుకున్నా అమలు చేయడమే క్రమశిక్షణ కలిగిన బీజేపీ కార్యకర్తల పనన్నారు. పార్టీ అధ్యక్షుడిగా పనిచేశాను కార్యకర్తలతో కలిసి అనేక పోరాటాలు చేశాననీ, రాష్ట్రంలో బీజేపీ బలంగా ఉందనీ చెప్పారు.కేసీఆర్ మళ్లీ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఇక కల్ల అన్నారు. జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతానని ప్రగల్భాలు పలికిన కేసీఆర్ ఫాంహౌజ్ లో గడ్డి పీకుతున్నాడనీ ఆరోపించారు.

# కాపులు సంఘటితంగా బలోపేతం కావాలి: సంఘం జిల్లా అధ్యక్షులు రాధాకృష్ణ



కరీంనగర్, మార్చి 22(భారత శక్తి): మున్నూరు కాపు సంఘ బాంధవులు సంఘటితంగా బలోపేతం కావాలని సంఘం జిల్లా అధ్యక్షులు బొమ్మరాతి రామచంద్రం పిలుపునిచ్చారు. శనివారం కరీంనగర్ కాపువాడలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి కొప్పుల అజయ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి ఆకుల రమేశ్ అభినందన కార్యక్రమం నిర్వహించి వారిని శాలువాలతో ఘనంగా సన్మానించారు.

కాపువాడ సంఘ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బొమ్మరాతి రాంచంద్రం, ఆకుల యదయ్య అధ్యక్షతన జరిగిన అభినందన సభకు జిల్లా అధ్యక్షులు బొమ్మరాతి రాధాకృష్ణ, సంఘం ప్రతినిధులు హాజరయ్యారు. అనంతరం రాధాకృష్ణ మాట్లాడుతూ సామాజిక వర్గంలోని నిరుపేదల సంక్షేమం కోసం పలు కార్యక్రమాలు చేపట్టాలని అభిప్రాయ పడ్డారు.

రాజకీయ, ఆర్థిక, సామాజిక పరంగా బలోపేతం అయ్యేలా కార్యచరణ చేపట్టాలని రాష్ట్ర ప్రతినిధులకు సూచించారు. కొత్తగా నియామకం అయిన రాష్ట్ర ప్రతినిధులు కొప్పుల అజయ్, ఆకుల రమేశ్లు..సామాజిక వర్గ అభివృద్ధి కోసం కృషి చేస్తారన్న ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర లీగల్ సెల్ అధ్యక్షులు వొంటెల రత్నాకర్, బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఆది మల్లేశం, నాయకులు తిరుమని రాజేశం, పసుల చరణ్, కళ్యాడపు ఆగయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల కోసం ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):పదవ తరగతి పరీక్షల కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆకస్మికంగా తనిఖీ చేశారు. శనివారం కరీంనగర్ లోని ముఖరంపురలోగల ప్రభుత్వ పురాతన, వాణినికేతన్, మంకమ్మతోటలోని ధన్గర్ వాడి ఉన్నత పాఠశాలల్లో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో కల్పించిన మౌళిక సదుపాయాల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే వేసవి దృష్ట్యా ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అత్యవసర మందులు అందుబాటులో ఉంచాలనీ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారితో మాట్లాడుతూ ఎలాంటి మాల్ ప్రాక్టీసుకు అవకాశం ఇవ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు.

సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు, వాచీలు, కాలిక్యులేటర్లు అనుమతించొద్దని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లోకి



విద్యార్థులతో పాటు, సిబ్బందిని నిశిత పరిశీలన అనంతరమే అనుమతించాలని తెలిపారు.పరీక్షా పత్రాలు, జవాబు పత్రాల రవాణా పోలీస్ ఎస్కార్ట్ తో చేయాలన్నారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ చెప్పారు.

# ప్రతి నీటి చుక్కనూ ఒడిసిపట్టాలి,నీటిని వృథాచేయవద్దు : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):ప్రతి వర్షం నీటి చుక్కను ఒడిసి పట్టాలని, నీటి వృధాను పూర్తిగా అరికట్టాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. తిమ్మాపూర్ మండలంలోని ఎల్ ఎం డి కాలనీలోగల మిషన్ భగీరథ కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం ''ప్రపంచ నీటి దినోత్సవం'' వేడుకలను నిర్వహించారు.మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో, యూనిసెఫ్ సహకారంతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానవ మనుగడకు నీటి లభ్యత కోసం వెతకాల్సిన పరిస్థితి రావడం బాధాకరమని అన్నారు. వర్షాధార నీటిని కాపాడుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరి పైనా ఉందని అన్నారు. మురుగునీరు వెళ్లేందుకు ఇంటిలో పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్టుగానే, ప్రతి ఇంట్లో వర్షాధార నీటిని నిల్వ చేసే ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. నీటి సంరక్షణ చర్యల్లో భాగంగా మరిన్ని చెక్ డ్యాములు, ఇంకుడు గుంతల నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధం చేయాలని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా స్వచ్ఛమైన, విలువైన తాగునీరుని సరఫరా చేస్తున్నామని, ఈ నీటిని వృథా చేయరాదని సూచించారు. మిషన్ భగీరథ సిబ్బంది ఎప్పటికప్పుడు గ్రామాల్లో ప్రజల ముందే నీటి నాణ్యత పరీక్షలు నిర్వహించాలని అన్నారు. వేసవి తీవ్రత దృష్ట్యా అసిస్టెంట్ ఇంజనీర్లు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ తాగు నీటి సరఫరా సజావుగా సాగేలా చూడాలని అన్నారు. మొక్కల సంరక్షణకు చర్యలు చేపట్టాలని సూచించారు. అడిషనల్ కలెక్టర్



ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ తాగునీటి సరఫరాలో ఎక్కడైనా లోపాలు ఉంటే గుర్తించి సరిచేయాలని అన్నారు. నీటి వృధాను అరికట్టేందుకు గ్రామ కార్యదర్శులు ప్రతి ఇంటిలోని నల్లాకు ఆన్ ఆఫ్ ఉండేలా గ్రామస్తులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఓవర్ హెడ్ ట్యాంకులు, సరఫరా చేసే పైపుల నుండి నీరు వృధా కాకుండా చూడాలని, ఎప్పటికప్పుడు మరమ్మతులు చేయాలని ఆదేశించారు. వేసవి దృశ్య చివరి ఇంటి వరకు తాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా నీటిని వృధా చేయరాదని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్.ఇ కే.రాములు. ఇ.ఇలు అంజన్ రావు, రామ్ కుమార్, ప్రభుత్వ వసతి గృహాల విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతులు అధైర్య పడొద్దు, ఆదుకుంటాం : భరోసానిచ్చిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):రాష్ట్రంలో వివిధ జిల్లాలలో ఈదురు గాలులతో కూడిన వడగండ్ల వానకు నష్టపోయిన రైతులు అధైర్య పడోద్దని, ప్రభుత్వం ఆదుకుని అండగా ఉంటుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు, అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి భరోసానిచ్చారు.శనివారం కొత్తపల్లి మండల కేంద్రంతోపాటు వివిధ గ్రామాల్లో అకాల వర్షానికి నష్టపోయిన మొక్కజొన్న పంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని, ఉపరితల ఆవర్తన ప్రభావంతో తెలంగాణలో అకాల వర్షం ముంచెత్తి మొక్కజొన్న, మామిడి పంటతో పాటు కూరగాయల పంటలకు సైతం తీవ్ర నష్టం వాటిల్లిందని చెప్పారు. చాలా చోట్ల వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన ధాన్యము కొట్టుకపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అకాల వర్షాలకు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకుంటుందని. పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సకాలంలో పరిహారం అందే విధంగా కృషి చేస్తానని రైతులకు హామీనిచ్చారు.కొత్తపల్లి మండలంలో 200ఎకరాల్లో మొక్కజొన్న సాగు చేయబడిందని, కొన్నిచోట్ల పంటను రైతులు హా ర్వెస్టింగ్ చేశారని నిన్న కురిసిన అకాల వర్షానికి సుమారు 50 ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని స్పష్టం చేశారు. మొన్నటి వరకు నీటి ఎద్దడితో వరి పంటకు నష్టం వాటిల్లిందని మరో 10 రోజుల్లో చేతికి వచ్చే మొక్కజొన్న పంట ప్రకృతి కన్నెర్ర చేయడంతో గాలివాన బీభత్సానికి మొక్కజొన్న సైతం నేలవాలి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కరీంనగర్ నియోజకవర్గంలో నష్టపోయిన పంటలకు అధికారులతో సర్వే చేయించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించేందుకు కలెక్టర్ మరియు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.

గత ప్రభుత్వాలు అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను పట్టించుకోలేదని కేవలం పర్యటనలకే పరిమితమై హామీలు ఇచ్చి ముఖం చాటేసారని ఎద్దేవ చేశారు రాబోయే రోజుల్లో రైతులు పండించిన పంటలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించే విధంగా ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. అకాల వర్షాలతో కౌలు రైతు విలవిలలాడుతున్నాడని ఎకరాకు 25000 కౌలు చెల్లించడంతోపాటు 40,000 వరకు పెట్టుబడి పెట్టి నష్టపోయారని ప్రతి రైతుకు ప్రభుత్వం అండగా ఉంటుందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని వెల్లడించారు..ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, మాజీ సర్పంచ్ బేతి సుధాకర్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు వెన్నం రజితా రెడ్డి, నాయకులు చింతల శ్రీనివాస్ రెడ్డి , పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు దుబ్బాసి కుమార్ మాజీ ఉప సర్పంచ్ ఎర్రం కనక రెడ్డి, ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జేరిపోతుల వాసు, చిట్కూరి బీరయ్య, మాడుగుల మమత, శ్రీమతిరెడ్డి, చెప్యాల రాజిరెడ్డి, సిరిశెట్టి రాజేష్, కాశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మోడిఫైడ్ సైలెన్సర్లు అమర్చిన బుల్లెట్ వాహనాల సైలెన్సర్లను తొలగించి, జరిమానా విధించిన ట్రాఫిక్ సిఐ మోహన్ బాబు



ఖమ్మం ప్రతినిది (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 22:పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆదేశాల మేరకు ఖమ్మం నగరంలో ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో మోడిఫైడ్ సైలెన్సర్లతో నడిపే బుల్లెట్ వాహనాలపై ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. కొందరు యువకులు వాహనాలకు సంబంధిత సంస్థ ఇచ్చిన సైలెన్సర్లను మార్పుచేసి, వింత శబ్దం వచ్చే వాటిని అమర్చి,రోడ్లపై అకస్మాత్తుగా వింత శబ్దాలు చేయుడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఈరోజు 20 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకూ తొలగించి ఒక్కో వాహనదారుడికి రూ.1,000 జరిమానా విధించారమని తెలిపారు.ఇప్పటికే సుమారు 300 మోడిఫైడ్ సైలెన్సర్ల వరకు తొలగించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సై రవి, సాగర్, పాల్గొన్నారు

# 290 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం.

## ఆగని అక్రమాలు..యథేచ్ఛగా రేషన్ బియ్యం దందా..!



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 22: ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నారు. తరచూ అధికారులు పట్టుకుంటున్న ఆగడం లేదు. రేషన్ బియ్యం బస్తాలకు చక్రాలు అమరుస్తూ అక్రమార్కులు పక్క రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఈ దందాలో అధికారులకు సైతం వాటాలు ఉండటం వల్ల అడ్డుకట్ట పడటం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి. కేవలం పోలీసులకు మాత్రమే ఈ రేషన్ బియ్యం పట్టుబడటం పలు అనుమానాలకు తావిస్తోంది. సంబంధిత శాఖ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించడం తోనే అక్రమార్కులు రెచ్చిపోతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

:: 290 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం..!

ఆదిలాబాద్ జిల్లాలోనే కాకుండా నిర్మల్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలోనూ ఈ రేషన్ బియ్యం దందా పెద్ద ఎత్తున కొనసాగుతోంది. రేషన్ బియ్యం అక్రమ దందాకు ఆదిలాబాద్ జిల్లా కేంద్రాన్ని కేంద్ర బిందువుగా చేసుకున్న అక్రమార్కులు విచ్చలవిడిగా గుట్టుచప్పుడు కాకుండా రేషన్ బియ్యాన్ని పక్క రాష్ట్రానికి తరలిస్తున్నారు. ఇందులో భాగంగానే పోలీసులు ముందస్తు సమాచారం మేరకు అనుమానం వచ్చిన వాహనాలను స్థానిక మండలం కేంద్రం వద్ద జాతీయ రహదారిపై వారం రోజుల క్రితం ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. వారి అనుమానాలను నిజం చేస్తూ ఏకంగా ఆదిలాబాద్ జిల్లా నుంచి మహారాష్ట్రకు 290 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని తరలిస్తున్న వాహనాన్ని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో జైనథ్ సీఐ ఆధ్వర్యంలో చెక్ పోస్ట్ వద్ద పట్టుకున్నారు. బోరజ్ అంతర్రాష్ట్ర చెక్ పోస్ట్ వద్ద 44వ జాతీయ రహదారిపై పోలీసులు వాహనాన్ని తనిఖీ చేయగా 290 క్వింటాళ్ల రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారు. దీని విలువ సుమారు 15 లక్షల రూపాయల వరకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు.జైనథ్ సీఐ సాయినాథ్ ఎస్సై పురుషోత్తం సిబ్బందితో కలిసి మాటు వేసి పట్టుకున్న ఈ రేషన్ బియ్యం విషయమై విచారణ చేయగా. అక్రమార్కులు మధ్యప్రదేశ్ లోని బాల ఘాటుకు రేషన్ బియ్యాన్ని తరలిస్తున్నట్లు తెలుసుకున్నారు. ఈ కేసులో డ్రైవర్ తాహిర్ తో పాటు లారీ యజమాని ఎండి నజీమ్, బియ్యం సరఫరా చేస్తున్న నాగనాథ్ షఫీ పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అయితే పట్టుకున్న బియ్యాన్ని ఎన్ఫోర్స్మెంట్ తాసిల్దార్ రాథోడ్ రవీందర్ కు సమాచారం ఇవ్వగా అక్కడికి చేరుకొని పంచ నామాలు నిర్వహించారు. ఇది ఇలా ఉంటే కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోనూ రేషన్ బియ్యం ఎక్కువగా పక్కదారి పడుతుంది. సరిహద్దు ప్రాంతం మీదుగా మహారాష్ట్రకు రేషన్ బియ్యాన్ని అక్రమార్కులు జోరుగా తరలిస్తుండడంతో జిల్లాలో రేషన్ బియ్యం అక్రమార్కులకు అడ్డు అదుపు లేకుండా పోయింది.వారం రోజుల క్రితం నిరుపేదలకు అందాల్సిన రేషన్ బియ్యాన్ని లబ్ధిదారుల వద్ద తక్కువ రేటుకు కొని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్నారు. అన్న విషయం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు నిఘా అధికారుల సమాచారం ద్వారా తెలుసుకొని మాటువేసి పట్టుకున్నారు. అయితే ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ డివి శ్రీనివాస్ ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ అధికారులకు అందిన పక్కా సమాచారంతో మాటు వేసి పట్టుకోవడం తో పెద్ద మొత్తంలో మహారాష్ట్రకు తరలిపోతున్న బియ్యాన్ని వారు స్వాధీనం చేసుకున్నారు. ఇదే జిల్లాలోని కెరమెరి మండలంలోని వివిధ గ్రామాల నుంచి సేకరించిన బియ్యాన్ని మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న విషయం తెలుసుకున్న పోలీసులు మాటువేసి అనార్ పల్లి వద్ద భానోత్ విజయ్ కుమార్ బొలెరో వాహనంతో తీసుకు వెళుతున్న 8 క్వింటాళ్ల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశారు.నిర్మల్ జిల్లాలోనూ ఇటీవలే భారీగా రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని పోలీసులు పట్టుకున్నారు. బైంసా పట్టణానికి చెందిన పీడీఎస్ బియ్యం గా గుర్తించిన అధికారులు వెంటనే సంబంధిత డీటీ సివిల్ సప్లై అధికారులకు సమాచారం అందజేశారు. పోలీసులు స్వాధీనం చేసుకున్న ఈ బియ్యం సుమారు 30 టన్నుల పైనే ఉంటుందని తెలియజేశారు. ఈ బియ్యం సైతం పక్కన ఉన్న మహారాష్ట్ర కు తరలిస్తున్నట్లు వారు విచారణలో తెలిసిందన్నారు. నెల వ్యవధిలోనే పెద్ద మొత్తంలో రేషన్ బియ్యం పోలీసులకు పట్టుబడటం చూస్తే ముమ్మాటికీ ఇది అధికారుల నిర్లక్ష్య మేనని, సంబంధిత శాఖ అధికారుల పై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ప్రాంతంలో 20 క్వింటాళ్ల ప్రభుత్వ రాయితీ బియ్యంను అక్రమంగా తరలిస్తున్న క్రమంలో బుధవారం అర్ధరాత్రి ఉట్నూర్ ఎ ఎస్పి కాజల్ సింగ్ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.వీటి విలువ సుమారు రూ 40 వేల విలువ ఉంటుందని పోలీసులు తెలిపారు.

:: మామూళ్ల మత్తులో అధికారులు ::

పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో నిరు పేద ప్రజలకు రేషన్ షాపుల ద్వారా అందించాల్సిన పీడీఎస్ బియ్యం పక్కదారి పడుతున్న సంబంధిత శాఖ అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా అక్రమ రేషన్ బియ్యం తరలింపుపై అధికారులు దృష్టి సారించకపోవడంతో అక్రమార్కులు పేదల బియ్యాన్ని మహారాష్ట్రకు తరలిస్తున్నారని ఆరోపిస్తున్నారు. అయితే ఈ బియ్యాన్ని అమాయక ప్రజల నుంచి రేషన్ దుకాణదారులే తక్కువ ధరకు కొని ఎక్కువ ధరకు అక్రమార్కులకు విక్రయిస్తున్నట్లు తెలుస్తోంది. ఇదే విషయంపై సంబంధిత ఆదిలాబాద్ జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారిని సంప్రదించగా... అక్రమ బియ్యం తరలింపు పై పూర్తిగా దృష్టి సారిస్తున్నామని, ఎవరైనా అక్రమంగా బియ్యం తరలించినట్లు సమాచారం ఇస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని చెబుతున్నారు.

# మణుగూరు ఏరియా మనుగడ కాపాడాలి :పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు



మణుగూరు, మార్చి 22 (భారతశక్తి):మణుగూరు ఏరియా మనుగడకై మణుగూరు ఓసి విస్తరణకు అడ్డంకులు తొలగించి, నిర్వాసితులకు మెరుగైన ప్యాకేజీ ప్రకటించాలని, సింగరేణి పరిరక్షణకు కొత్త గనులు ప్రారంభించాలని ఐఎఫ్టియు ఆధ్వర్యంలో పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సహకారం, ఆయన సమక్షంలో హైదరాబాద్ సింగరేణి భవన్ లో సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాంకు, జిఎం కో-ఆర్డినేషన్ సయ్యద్ మెహబూబ్ సుభానిలకు శనివారం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా గోదావరి లోయ బొగ్గు గని కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి యస్ డి నా సర్ పాషా మాట్లాడుతూ యాభై సంవత్సరాల చరిత్ర కలిగిన మణుగూరు ఏరియా కొత్త బొగ్గు గనులు ప్రారంభించకపోవడం ఉన్న గనులకు విస్తరణ అనుమతులలో జాప్యం వెరసి మణుగూరు ఏరియా మనుగడనే ప్రశ్నార్థకంలో పడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తే మణుగూరుకు పూర్వ వైభవం సంతరించు కోవడంతో పాటు మణుగూరు ఏరియా డిపెండెంట్ లకు కూడా ఇక్కడే పోస్టింగ్ ఇవ్వవచ్చని ఆయన అన్నారు. కోల్ ట్రాన్స్ పోర్ట్ రంగంలో కూడా పరిస్థితి మెరుగుపడుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. తెలంగాణ రాష్ట్రానికి వెన్నెముక దక్షిణాది పరిశ్రమలకు ఆయువుపట్టు సింగరేణి పరిరక్షణకు మరికొన్ని కొత్తగా ప్రారంభించాలని ఉన్న గనులకు విస్తరణ అనుమతులు సాధించాలని ఆయన ఎండిని విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. ఎండి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా సింగరేణి కాంటాక్ట్ కార్మికుల వేతన పెంపుకు చర్యలు చేపట్టాలని కోరుతూ హైదరాబాద్ సింగరేణి భవన్ లో కలిసిన రాష్ట్ర ప్రభుత్వ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ సింగరేణి కోల్ మైన్స్ లేబర్ యూనియన్ (ఐ ఎన్ టి యు సి) రాష్ట్ర నాయకులు బి జనప్రసాద్ కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు మిడిదొడ్ల నాగేశ్వరరావు, మణుగూరు ఏరియా లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఎం సురేందర్ రెడ్డి, పి జయపాల్ రెడ్డి, అడపా స్వామి (తాతబ్బాయి) తూపూడి గోవిందు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి పరీక్షా కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన అడిషనల్ డీసీపీ లా అండ్ ఆర్డర్



ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 22:పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను అడిషనల్ డీసీపీ లా%ఁ%ఆర్డర్ ప్రసాదరావు పరిశీలించారు.ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని 97 పరీక్ష కేంద్రాలలో కొనసాగుతున్న పరీక్షలను పురస్కారించుకొని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ బందోబస్తు పరిశీలించేందుకు ఈరోజు నగరంలోని పలు పరీక్ష కేంద్రాలను సందర్శించి బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి తగిన సూచనలు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలులో వున్న నేపథ్యంలో పరీక్షా కేంద్రాల పరిసరాలలో ఇంటర్నెట్ సెంటర్లు , జిరాక్స్ సెంటర్లు, స్టేషనరీ షాపులు ఆయా సమయాలలో మూసివేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ట్రాఫిక్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజెలతో ఊరేగింపులు, దర్నాలు, ప్రచారాలు నిర్వహించకుండా పోలీస్ పెట్రోలింగ్, పటిష్టమైన బందోబస్తు పర్యవేక్షణ వుండాలని సూచించారు.

# సదరన్ క్యాంప్ లో దివ్యాంగులకు అవసరమైన వసతుల కల్పన చేయాలి : జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

### నిర్ధారణ పరీక్షల తర్వాత యూ.డి.ఐ.డి. కార్డు జనరేట్

### సదరం క్యాంప్ ఏర్పాట్లపై జిల్లా ప్రధాన ఆసుపత్రి సందర్శించి పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్





ఖమ్మం ప్రతినిధి (భారత శక్తి న్యూస్ ), మార్చ్ 22:సదరం క్యాంప్ నిర్వహణ సమయంలో దివ్యాంగులకు అవసరమైన వసతులను కల్పించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శనివారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సదరం క్యాంప్ ల కోసం జిల్లా ప్రధాన ఆసుపత్రి వద్ద చేయవలసిన ఏర్పాట్లను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, శిక్షణా కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించి సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ దివ్యాంగులకు అందించే యూ.డి.ఐ.డి. కార్డులు మన రాష్ట్రంలో మాత్రమే కాకుండా ఇతర రాష్ట్రాలలో కూడా ఉపయోగపడతాయని, నూతనంగా యూ.డి.ఐ.డి. కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు ఆసుపత్రిలో నిర్ధారణ పరీక్ష కోసం సదరం స్లాట్ బుకింగ్ చేసి సమాచారం అందించాలని అన్నారు.

దివ్యాంగులు నిర్ధారణ పరీక్షల నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చినప్పుడు వారికి అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు.ఆసుపత్రిలో వికలాంగత్వం నిర్ధారణ కోసం అవసరమైన వైద్యులు, పరికరాలు ఉండేలా చూడాలని, క్యాంపు సమయంలో దివ్యాంగులకు రిసెప్షన్ సెంటర్, కుర్చీలు, నీడ కోసం ఏర్పాటు, త్రాగునీరు, టాయిలెట్స్, ర్యాంప్ వంటి వసతులు కల్పించాలని అన్నారు. నిర్ధారణ పరీక్షలు అనంతరం ప్రతి దివ్యాంగుడి యొక్క వైద్యులచే ధృవీకరించిన వైకల్య శాతంతో వివరాలను, దివ్యాంగులకు సంబంధించి ఇతర వివరాలు సంపూర్ణంగా యూ.డి.ఐ.డి. పోర్టల్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, వైద్య శాఖ ఇఇ ఉమామహేశ్వర రావు, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డా. రాంబాబు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కవ్వాల్ టైగర్ జోన్ లోని సమస్యలను పరిష్కరించండి: ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్.



భారత శక్తి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో, మార్చి 22:నిర్మల్ జిల్లా ఉట్నూర్ కవ్వాల్ టైగర్ జోన్లో ఫారెస్ట్ అధికారులు అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారని,తక్షణమే అభివృద్ధి పనులు జరిగేలా ప్రభుత్వం పకడ్బందీగా చర్యలు చేపట్టాలని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు.శనివారం శాసన సభలో ఖానాపూర్ నియోజకవర్గంలోని సమస్యలపై గళమెత్తారు.పారెస్ట్ ప్రాంతాల్లోని గ్రామాల్లో 3ఫేస్ కరెంటు అందించడానికి అధికారులు అడ్డుకుంటున్నారని, కడెం మండలంలోని గంగపూర్ పరిసర ప్రాంతాలలో 3ఫేస్ కరెంటు ఏర్పాటు చేస్తే ఫారెస్ట్ అధికారులు ఆ గ్రామ ప్రజలను కార్యాలయాలకు పిల్చి ఇబ్బందులకు గురి చేసి అభివృద్ధి పనులకు ఆటంకం కలిగిస్తున్నారని పేర్కొన్నారు.లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దాదాపు పూర్తి అయ్యాయని ఫారెస్ట్ సమస్యల కారణంగా ఆటంకం కలుగుతుందని సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు.దస్తురాబాద్ మండలంలో పోచమ్మ ఆలయ నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు అడ్డుకుంటున్నారని,అటవీ శాఖ మంత్రి తక్షణవే చర్యలు తీసుకోవాలని అన్నారు.ఆదిలాబాద్,మంచిర్యాల,నిర్మల్ ఫారెస్ట్ అధికారులు ఆదేశాలు జారీచేసి అభివృద్ధి సక్రమంగా జరగడానికి కృషి చేయాలని కోరారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని కోరారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా విధులు నిర్వహిస్తున్న అధ్యాపకులకు 12 నెలల జీతం ఇవ్వాలని, వాటినే ఆటో రేనివల్ పద్ధతిలో ఎంపిక చేసుకోవాలన్నారు.

# నేడు బిఆర్ఎస్ ముఖ్యకర్యక్తల సమావేశం

## హాజరుకానున్న పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీర్



కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):భారత రాష్ట్ర సమితి కరీంనగర్ ఉమ్మడి జిల్లా పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశం ఆదివారం 10గంటలకు జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు అధ్యక్షతన నిర్వహిస్తున్నారు. ఈ సమావేశాన్ని బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారకరామారావు హాజరవుతున్నారని పార్టీ నాయకులు తెలిపారు. ఈ నేపథ్యంలోనే నగరంలోని బొమ్మకల్ బైపాస్ రోడ్డులో గల వి.కన్వెన్షన్ ఫంక్షన్ హాల్ వద్ద ఏర్పాట్లను శనివారం పరిశీలించిన మాజీ మంత్రి, కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు హరిశంకర్, నాయకులు నందెల్లి మహిపాల్, తిరుపతి నాయక్, రవీందర్ రెడ్డి, సంకిషల సంపత్ రావు, మహేష్ లు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ కు వ్యతిరేకంగా 46వ రిలే నిరాహార దీక్ష, సంఘీభావం తెలిపిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

సంగారెడ్డి (గుమ్మడిదల),భారతశక్తి ప్రతినిధి, మార్చి 22: సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్ వద్ద ఏర్పాటు చేయనున్న డంపింగ్ యార్డ్కు వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు 46వ రోజుకు చేరుకున్నాయి. మండల జేఏసీ ఆధ్వర్యంలో సాగుతున్న ఈ ఉద్యమానికి శనివారం కానుకుంట గ్రామ మహిళ రైతులు తమ సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా మహిళలు రిలే నిరాహార దీక్షలో పాల్గొని డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. సీజీఆర్ ట్రస్ట్ చైర్మన్, జేఏసీ నాయకుడు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఈ దీక్షకు మద్దతుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల ఆరోగ్యానికి హానికరమైన ప్రాజెక్టులను, వారి అభిప్రాయాలను పట్టించుకోకుండా అమలు చేయడం తగదని అన్నారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని సూచించారు. కానీ వారి జీవన ప్రమాణాలను ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకోవడం అన్యాయమని పేర్కొన్నారు. తమ ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించాలని స్పందించి డంపింగ్ యార్డ్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



# ఇర్ఫాన్ పఠాన్‌పై ఐపీఎల్ కమిటీ వేటు.. ఇక యూట్యూబ్‌లో కామెంట్రీ



టీమ్ఇండియా మాజీ ఆల్‌రౌండర్ ఇర్ఫాన్ పఠాన్‌పై ఐపీఎల్ కమిటీ వేటు వేసినట్లు సమాచారం. కామెంట్రీ సమయంలో అతడు కావాలనే కొంతమంది ఆటగాళ్లపై వ్యాఖ్యలు చేస్తున్నట్లు ఫిర్యాదులు వచ్చాయట. దీంతో ఇర్ఫాన్ ను ఐపీఎల్ కామెంట్రీ ప్యానెల్ నుంచి బీసీసీఐ పక్కనపెట్టినట్లు తెలుస్తోంది. ఈ మేరకు ఆంగ్ల మీడియాలో కథనాలు వస్తున్నాయి.

నేటి నుంచి ఐపీఎల్ 18వ సీజన్ ) ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లకు గానూ అధికారిక కామెంట్రీ ( ప్యానెల్‌ను శుక్రవారం విడుదల చేశారు. ఇందులో ఇర్ఫాన్ పఠాన్ పేరు లేకపోవడం గమనార్హం. గతంలో పలు ఐపీఎల్ సీజన్లలో అతడు కామెంటేటర్‌గా వ్యవహరించిన సంగతి తెలిసిందే. అతడిపై వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలోనే ప్యానెల్ నుంచి తొలగించినట్లు సదరు కథనాలు పేర్కొంటున్నాయి.

"గత రెండేళ్లుగా అతడు కొంతమంది ఆటగాళ్లపై వ్యక్తిగత ఎజెండాతో వ్యాఖ్యలు చేస్తున్నాడు. ఆ వైఖరి సరైనది కాదు. అతడి తీరుపై కొంతమంది భారత క్రికెటర్ల నుంచి ఫిర్యాదులు కూడా అందాయి" అని ఐపీఎల్ విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

ట్రోఫీ సిరీస్ సమయంలోనూ కొందరు ఆటగాళ్లపై పఠాన్ వ్యాఖ్యలు చేశాడు. అవి నచ్చని ఓ ఆటగాడు పఠాన్ నంబరును తన ఫోన్‌లో బ్లాక్ చేసినట్లు సమాచారం. కాగా.. ప్యానెల్ నుంచి తొలగించిన వెంటనే ఇర్ఫాన్ యూట్యూబ్ ఛానల్‌ను ప్రారంభించాడు. ఈ విషయాన్ని అతడు 'ఎక్స్' వేదికగా పంచుకున్నాడు. "మైక్ ఆన్.. ఫిల్టర్ ఆఫ్. ఇర్ఫాన్‌తో నేరుగా మాట్లాడుదాం. వాస్తవాలే మాట్లాడుకుందాం" అని అతడు పోస్ట్ పెట్టడం గమనార్హం.

గతంలో సంజయ్ మంజ్రేకర్, హర్ష భోగ్లే వంటి వారిపైనా బీసీసీఐ ఇదే తరహా చర్యలు తీసుకుంది. 2019లో టీమ్ఇండియా ఆటగాళ్లపై మంజ్రేకర్ తీవ్ర స్థాయిలో వ్యాఖ్యలు చేశాడు. తోటి కామెంటేటర్ భోగ్లేతోనూ వివాదానికి దిగాడు. ఈ పరిణామల తర్వాత 2020లో దక్షిణాఫ్రికాతో జరిగిన వన్డే సిరీస్‌కు కామెంట్రీ ప్యానెల్ నుంచి మంజ్రేకర్‌ను బీసీసీఐ తప్పించింది. 2016 ఐపీఎల్ సీజన్‌కు ముందు భోగ్లేపైనా ఇలాంటి వేటు



# కష్టాలన్నీ తొలగాయి.. హార్దిక్‌ను ఆపడం కష్టమే: ముంబయి మాజీ కోచ్

ఐపీఎల్ 2024.. హార్దిక్ పాండ్యకు ఎన్నో నిద్ర లేని రాత్రులు మిగిల్చిన సీజన్. గుజరాత్ టైటాన్స్‌ను వదిలి ముంబయి జట్టుకు సారథిగా వచ్చాడు. దీంతో రోహిత్‌ను పక్కనపెట్టి మరీ కెప్టెన్సీ తీసుకోవడంతో ఫ్యాన్స్ విమర్శలు గుప్పించారు. ప్రతి మ్యాచ్ సందర్భంలోనూ ఎగతాళి చేశారు. అయితే, గత టీ20 ప్రపంచకప్, ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత పాండ్యపై అభిమానులు ప్రశంసల వర్షం కురిపించడం గమనార్హం. టీమ్ఇండియా విజేతగా నిలవడంలో అతడు కీలకపాత్ర పోషించాడు. దీంతో ఈసారి ఐపీఎల్ లో పాండ్యకు గత అనుభవం ఎదురవదని మాజీ కోచ్ మార్క్ బౌచర్ వ్యాఖ్యానించాడు. 2024 ఐపీఎల్ సీజన్‌లో ముంబయికి అతడే కోచ్‌గా వ్యవహరించాడు.

"హార్దిక్ పాండ్య కు గతేడాది చాలా క్లిష్టమైన సీజన్. మైదానంలో ఎక్కడ కనిపించినా ప్రేక్షకులు హేళన చేశారు. అతడు వాటన్నింటిని భరించాడు. ఇప్పుడు దక్కుతున్న గౌరవానికి వందశాతం అర్హుడే. జీవితంలో ఏ క్రికెటరూ అలాంటి పరిస్థితులను ఎదుర్కోవాలని భావించడు. కానీ, హార్దిక్ యుద్ధం చేసినట్లు శ్రమించే క్రికెటర్. క్లిష్టమైన సమయాలు, గాయాలు, ఫామ్.. ఇలా ఎన్నో అవాంతరాలను దాటుకొని వచ్చాడు'' అని బౌచర్ వెల్లడించాడు. పాండ్య నాయకత్వంలోని ముంబయి ఇండియన్స్ ఆదివారం చెన్నై సూపర్ కింగ్స్‌తో తలపడనుంది. అయితే, ఈ మ్యాచ్‌కు హార్దిక్ దూరం కానున్నాడు. గతేడాది ముంబయి ఆడిన చివరి మ్యాచ్‌లో స్లో ఓవర్‌రేట్ కారణంగా ఒక మ్యాచ్ నిషేధం పడింది. దీంతో సీఎస్కేతో పోరుకు పాండ్య బదులు సూర్యకుమార్ యాదవ్ నాయకత్వం వహిస్తాడు.

నిర్భయంగా ఉండే తత్వం: హర్భజన్

" హార్దిక్ పాండ్య నమ్మకమైన ప్లేయర్. పాజిటివ్ దృక్పథం ఎక్కువ. ఆత్మవిశ్వాసంతో ఏ పనినైనా అలవోకగా చేసేస్తాడు. అదే ఇతరుల నుంచి పాండ్యను వేరు చేస్తుంది. గతేడాది అతడు ఎదుర్కొన్న వాటిని చూస్తే చాలా బాధేసింది. ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి. రెండు ఐసీసీ ట్రోఫీలను టీమ్ఇండియా నెగ్గడంలో పాండ్య పాత్ర ఉంది. ప్రస్తుత సంవత్సరంలో పాండ్య అత్యుత్తమ స్థితిలో ఉన్నాడు. పొరపాట్లన్నీ గతేడాది ముగిసిపోయాయి. ఇప్పుడు కొత్తగా ప్రారంభించనున్నాడు" అని భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ వ్యాఖ్యానించాడు.




# పుల్‌షాట్లు కొడుతూ... హిట్‌మ్యాన్‌ని మరిపిస్తున్న చిన్నారి

టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ కు భారత్‌లోనే కాదు.. ప్రపంచవ్యాప్తంగా అభిమానులు ఉన్న విషయం తెలిసిందే. అయితే కు చెందిన ఆరేళ్ల చిన్నారి అభిమాని హిట్‌మ్యాన్‌ను అనుకరించి అద్భుతమైన పుల్ షాట్లతో క్రికెట్ ఆడుతున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. వీడియోలో పాకిస్థాన్‌కు చెందిన చిన్నారి సోనియా ఖాన్ పుల్ షాట్లను కొడుతున్న దృశ్యాలు చూసి..క్రికెట్ అభిమానులు అబ్బురపడుతున్నారు. ఆమెను హిట్‌మాన్‌తో పోల్చడం పెద్ద విషయం అయినప్పటికీ..ఈ చిన్నారి ఎప్పటికైనా ఆయన స్థాయికి చేరుతుందని నెటిజన్లు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# ఎప్పుడూ కొత్తగా ప్రయత్నిస్తా.. కోహ్లీతో సవాల్ తప్పదు: వరుణ్ చక్రవర్తి

: ఐపీఎల్ 2025 సీజన్ కోల్‌కతా నైట్ రైడర్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జట్ల మధ్య మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. ఈ మ్యాచ్‌లో అందరి దృష్టి ఆర్సీబీ క్రికెటర్ విరాట్ కోహ్లీ, కేకేఆర్ మిస్టరీ స్పిన్నర్ వరుణ్ చక్రవర్తి పైనే ఉంది. వీరిద్దరూ భారత జట్టులో కలిసి ఆడినప్పటికీ.. ఇప్పుడు మాత్రం ప్రత్యర్థులుగా బరిలోకి దిగనున్నారు. వరుణ్ బౌలింగ్‌లో 39 బంతులు ఎదుర్కొని 40 పరుగులు మాత్రమే చేశాడు. అతడి బౌలింగ్‌లో విరాట్ ఒకసారే ఔటయ్యాడు. ఈ క్రమంలో కోహ్లీ (బ్యాటింగ్‌పై వరుణ్ చక్రవర్తి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.

"ఏ స్థాయి క్రికెట్ అయినా సరే ఆర్సీబీ ( తేలికైన ప్రత్యర్థి మాత్రం కాదు. ఐపీఎల్‌లో ప్రతి టీమ్ అంతే. ఆర్సీబీ నాణ్యమైన జట్టు. విరాట్ కోహ్లీ (నాపై ఆధిపత్యం ప్రదర్శించేందుకు ప్రయత్నిస్తాడు. కానీ, మేం కూడా సొంత మైదానంలో కఠినంగా శ్రమించాం. నేను కూడా సిద్ధంగానే ఉన్నా. గత సీజన్‌లో ఎలా ఆడానో.. ఇప్పుడూ అదే తరహాలో ఆడేస్తా. అందుకోసం కాస్త కొత్తగా ప్రయత్నించా. ప్రతి సీజన్‌లోనూ నేను ఇలానే వైవిధ్యమైన బౌలింగ్ వేసేందుకు సాధన చేస్తుంటా. గతేడాది అది వర్కౌట్ అయింది. పరిస్థితికి తగ్గట్టుగా బౌలింగ్ చేస్తుంటా. సాధారణంగా బంతి మూడు కోణాల్లో వెళుతుంది. కుడి, ఎడమతోపాటు నేరుగా బంతిని సంధిస్తుంటాం. ఎప్పుడు ఏ బంతిని వేయాలనే దానిపై ఇప్పటికే వర్కౌట్ చేశా. మా కెప్టెన్ ఎప్పుడు బౌలింగ్ చేయమని కోరినా సిద్ధంగా ఉంటా. పవర్‌ప్లేలో బౌలింగ్ చేశా. మిడిల్, డెత్ ఓవర్లలోనూ బంతులేశా. ఇప్పుడు మాకు కొత్త సారథి వచ్చాడు. రహానెతో ఇప్పటికే సంభాషించా" అని వరుణ్ వెల్లడించాడు.

రహానెకు బస్ అందలేదా?

ఐపీఎల్ 2025 సీజన్ తొలి మ్యాచ్‌కు వర్షం ముప్పు ఉంది. ఇప్పటికే అక్కడ ఆరెంజ్ అలెర్ట్‌ను వాతావరణ శాఖ జారీ చేసింది. అయితే, ఇవాళ ఉదయం మాత్రం వర్షం కాస్త తెరిపినివ్వడంతో ఆటగాళ్లు ప్రాక్టీస్ కూడా చేశారు. ఈ క్రమంలో జట్టు బస్సును కెప్టెన్ అజింక్య రహానె మిస్ అయినట్లు వీడియోలు వచ్చాయి. అందులో బస్ కోసం రహానె పరిగెట్టినట్లు ఉంది.

# ఇలా అన్నందుకు సారీ.. స్పిన్నర్లూ ఫాస్ట్ బౌలర్లుగా మారారు: హర్భజన్

ఐపీఎల్ )లో స్పిన్నర్ల ప్రభావం చాలా ఎక్కువ. మిడిల్ ఓవర్లలో వికెట్లు తీయడంతోపాటు పరుగులను నియంత్రించడం వారి బాధ్యత. కానీ, ఇటీవల స్పిన్నర్లు కేవలం పరుగులను అడ్డుకోవడం పైనే దృష్టిపెడుతున్నారని.. వికెట్లు తీయడం మరిచిపోయినట్లుందని భారత మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ( వ్యాఖ్యానించాడు. ఫాస్ట్ బౌలర్లలా మారిపోయారని పేర్కొన్నాడు. టీ20ల్లో పిచ్‌లు బ్యాటింగ్ ఫ్రెండ్లీగా ఉంటాయని... స్పిన్నర్లే కీలకపాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపాడు.



"నేను ఈ మాట అంటున్నందుకు నన్ను క్షమించండి. ఇటీవల టీ20ల్లో స్పిన్నర్లు కూడా ఫాస్ట్ బౌలర్ల మాదిరిగా బౌలింగ్ చేస్తున్నారు. ఎటాకింగ్‌గా బంతులేయడం లేదు. వికెట్లు తీయాలనే లక్ష్యం కనిపించడం లేదు. అందుకే, ఇంకాస్త ధైర్యంగా బౌలింగ్ వేయడం నేర్చుకోవాలి. అవకాశాలను సృష్టించుకోవాలి. బంతిని స్పిన్ చేయాలి. ఫ్లైట్ డెలివరీలు వేసి వికెట్లను టార్గెట్ చేయాలి. ఇక ఉమ్మిని వాడుకోవడంపై అవకాశం ఇవ్వడం బౌలర్లకు సహకరిస్తుంది. త్వరలోనే అంతర్జాతీయ క్రికెట్‌లోనూ చూస్తామని ఆశిస్తున్నా. పేసర్లు స్వింగ్ రాబట్టవచ్చు. స్పిన్నర్లకు పట్టు దక్కుతుంది" అని హర్భజన్ తెలిపాడు.

కుర్రాళ్లకు అవకాశం ఇవ్వడం బాగుంది..

"ప్రతి సంవత్సరం ఐపీఎల్ (చాలామంది యువ క్రికెటర్లను వెలుగులోకి తీసుకొస్తుంది.

# రెండో ర్యాంకర్‌కు శంకర్ షాక్

బాసెల్: భారత యువ షట్లర్ శంకర్ ముత్తుస్వామి సుబ్రహ్మణియన్ సంచలనం సృష్టించాడు. స్విస్ ఓపెన్ సూపర్ 300 బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ప్రపంచ రెండో ర్యాంకర్ ఆండ్రెస్ ఆంటోన్‌సెన్ (డెన్మార్క్)కు శంకర్ షాకిచ్చి క్వార్టర్స్‌కు దూసుకెళ్లాడు. పురుషుల సింగిల్స్ ప్రిక్వార్టర్స్‌లో శంకర్ 18-21, 21-12, 21-5తో ఆంటోన్‌సెన్‌ను ఓడించాడు. తొలి గేమ్ నుంచే ఆంటోన్‌సెన్‌కు శంకర్ గట్టిపోటీ ఇచ్చాడు. ఒక దశలో 16-14తో ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. కానీ ఒత్తిడికి నిలవలేక గేమ్ కోల్పోయాడు. అయితే రెండో గేమ్‌లో శంకర్ దూకుడు ముందు ప్రత్యర్థి తేలిపోయాడు. విరామ సమయానికి 11-6తో నిలిచిన భారత షట్లర్..

# ట్విటర్ ఐకానిక్ బర్డ్ లోగో వేలం.. ఎంత ధర పలికిందంటే



సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ ట్విటర్ (ప్రస్తుతం ఎక్స్) ఎలాన్ మస్క్ స్వాధీనం చేసుకున్నప్పటినుంచి కంపెనీలో ఎలాన్ మస్క్ అనేక మార్పులు చేశారు. గతంలో ఉన్న బ్లూబర్డ్ లోగోను 'ఎక్స్'తో రీ బ్రాండ్ చేశారు. తాజాగా ఈ ఐకానిక్ బ్లూబర్డ్ లోగోకు 'ఆర్‌ఆర్ ఆక్షన్' సంస్థ వేలం నిర్వహించింది. ఈ వేలంలో లోగో 35వేల డాలర్లకు (దాదాపు రూ.30 లక్షలకు) అమ్ముడైంది.

ఒకప్పుడు శాన్‌ఫ్రాన్సిస్కోలోని హెడ్‌క్వార్టర్ వద్ద దర్శనమిచ్చిన బ్లూ బర్డ్ లోగోను వేలంలో మంచి ధర పలికిందని ఆర్‌ఆర్ ఆక్షన్ తెలిపింది. 12 అడుగుల పొడుగు, 9 అడుగుల వెడల్పు, 254 కిలోల బ్లూ బర్డ్ గుర్తు దాదాపు రూ.30 లక్షలకు అమ్ముడైందని పేర్కొంది. అయితే వేలంలో దీనిని దక్కించుకున్న వ్యక్తి వివరాలను ఆయన అభ్యర్థన మేరకు 'ఆర్‌ఆర్ ఆక్షన్' సంస్థ ప్రకటించలేదు.

2022 అక్టోబర్‌లో ట్విటర్‌ను ఎలాన్ మస్క్ కొనుగోలు చేసిన విషయం తెలిసిందే. అందుకోసం ఆయన ఒక్కో స్టాక్‌కు 54.20 డాలర్ల చొప్పున 44 బిలియన్ డాలర్లు చెల్లించారు. ఆ తర్వాత ఈ సామాజిక మాధ్యమ సంస్థలో అనేక మార్పులు చేశారు. దాదాపు 75 శాతం మంది ఉద్యోగులను తొలగించారు. సంస్థ పేరును ట్విటర్ నుంచి 'ఎక్స్'గా మార్చారు. కంటెంట్ మోడరేషన్‌లోనూ అనేక మార్పులు తీసుకొచ్చారు. ఎక్స్ (ఒకప్పటి ట్విటర్)లోని పాత విలువైన జ్ఞాపకాలను ఆ సంస్థ అధినేత మస్క్ వేలానికి పెట్టారు. దీనిలో ట్విటర్ ప్రధాన కార్యాలయంపై ఉన్న పిట్ట బొమ్మ సైన్‌బోర్డ్ కూడా ఉంది.

# ఆస్టన్ మార్టిన్ నుంచి 8.85 కోట్ల కారు



ఇంటర్నెట్ డెస్క్: బ్రిటిష్ లగ్జరీ కార్ల తయారీ సంస్థ ఆస్టన్ మార్టిన్ ( కొత్త కారును లాంచ్ చేసింది. వాన్క్విష్ పేరిట భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. దీని ధరను రూ.8.85 కోట్లుగా (ఎక్స్- షోరూమ్) నిర్ణయించింది. ప్రపంచవ్యాప్తంగా హై-పర్ఫార్మెన్స్ స్పోర్ట్స్ కార్లను కేవలం 1000 యూనిట్లనే ఉత్పత్తి చేయనుంది. భారత్‌లో కొందరు ఎంపిక చేసిన కస్టమర్లను దృష్టిలో పెట్టుకుని ఈ కారును తీసుకొచ్చింది. అదిరిపోయే లుక్‌తో ఎంట్రీ ఇచ్చిన వాన్క్విష్ గురించి వివరాలు ఇవీ..

5.2 లీటర్ ట్విన్ టర్బో వీ12 ఇంజిన్‌తో ఆస్టన్ మార్టిన్ ఈ స్పోర్ట్స్ కారును మార్కెట్లోకి విడుదల చేసింది. ఈ ఇంజిన్ 823%ప్తజ్హూ, 1,000 చీఎ% పీక్ టార్క్‌ని ఉత్పత్తి చేస్తుంది. 8 స్పీడ్ ఆటోమేటిక్ ట్రాన్స్‌మిషన్‌తో వస్తోంది. కేవలం 3.3 సెకన్లలో 0 నుంచి 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. గరిష్ఠంగా గంటకు 345 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించగలదు.

ఆస్టన్ మార్టిన్ తీసుకొచ్చిన మోడళ్లలో ఇది ఒకటి. వెడల్పాటి వీల్ బేస్‌తో ఈ కారును తీసుకొచ్చారు. దీంతో మెరుగైన రైడ్ అనుభూతిని పొందొచ్చని కంపెనీ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ బ్రేక్ స్లిప్ కంట్రోల్ ఇంటిగ్రేటెడ్ ట్రాక్షన్ కంట్రోల్ ఇంటిగ్రేటెడ్ వెహికల్ కంట్రోల్ ఇంటిగ్రేటెడ్ వెహికల్ డైనమిక్స్ ఎస్టిమేషన్ వంటి ఏబీఎస్ ఫీచర్లు ఇందులో ఉన్నాయి. కారు ముందు భాగంలో మ్యాట్రిక్స్ ఎల్‌ఈడీ లైట్లు అమర్చారు. ఫ్లష్ డోర్ హ్యాండిల్స్‌తో దీన్ని తీసుకొచ్చారు.



# వినియోగంలో లేని నంబర్లకు యూపీఐ సేవలు రద్దు

## ఎన్‌పీసీఐ కీలక నిర్ణయం

## 1 నుంచి అమలు

నగదు రహిత చెల్లింపుల్లో విప్లవాత్మక మార్పు తీసుకొచ్చిన యూపీఐ (యూనిఫైడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేస్)లో మరో కీలక పరిణామం రాబోతుంది. ఏప్రిల్ 1 నాటికి వినియోగంలో లేని ఫోన్‌నంబర్లతో అనుసంధానమైన యూపీఐ గుర్తింపు (ఐడీ)ని తొలగించే దిశగా ఎన్‌పీసీఐ (నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) నిర్ణయం తీసుకుంది. దీంతో ఫోన్‌పే, గూగుల్‌పే, పేటీఎం తదితర డిజిటల్ పేమెంట్స్ యాప్ వినియోగదారులు కొంత ప్రభావితం అయ్యే అవకాశం ఉంది.

ఇదీ నేపథ్యం

చాలామందికి ఒకటికి మించి మొబైల్ నంబర్లు ఉంటున్నాయి. ఎప్పుడో తీసుకున్న మొబైల్ నంబరును ఇప్పుడు వాడకపోయినా.. గతంలో బ్యాంకులు, పేమెంట్ యాప్‌లలో దాన్నే పేర్కొన్న వారికి, యూపీఐ ఐడీలూ అదే నంబరుతో ఉంటున్నాయి. ఇలా ఉపయోగంలో లేని వాటిని నిష్క్రియా నంబర్లుగా పేర్కొంటారు. టెలికాం సంస్థలు కొన్నాళ్ల తర్వాత వీటిని కొత్త వినియోగదారులకు కేటాయిస్తుంటాయి. కొందరు తమ మొబైల్ నంబరు మార్చినా, బ్యాంకుల్లో, యూపీఐ యాప్‌లలోనూ మార్పు చేయడం లేదు. ఇలా వినియోగంలో లేని/నిష్క్రియా నంబర్లతో ఉన్న యూపీఐ ఐడీలను ఆపేయాలని సంబంధిత సంస్థలకు ఎన్‌పీసీఐ ఆదేశాలు జారీ చేసిందని ఒక ఆంగ్లపత్రిక వెల్లడించింది. బ్యాంకులు, పేమెంట్ సేవల సంస్థలు ఎప్పటికప్పుడు తమ వినియోగదారుల నంబర్లను పరిశీలించాలని సూచించింది.

ఎందుకీ నిర్ణయం?

సైబర్ నేరాలు, ఆర్థిక మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో ఎన్‌పీసీఐ ఈ నిర్ణయం తీసుకుంది. నిష్క్రియా మొబైల్ నంబర్లను టెలికాం సంస్థలు ఇతరులకు కేటాయించినప్పుడు, ఆ నంబరుకు అనుసంధానమైన యూపీఐ ఐడీల ద్వారా మోసాలు జరగొచ్చని గుర్తించింది. ఉదాహరణకు ఒక వినియోగదారుడు తన మొబైల్ నంబరు మార్చినా, తన బ్యాంకు ఖాతాలో కొత్త నంబరు నమోదు చేయలేదు. పాత నంబరు మరో వినియోగదారుడికి వెళ్లినప్పుడు, ఆర్థిక లావాదేవీల సమాచారం దుర్వినియోగం కావచ్చు. ఈ సమస్య అరికట్టేందుకే ఈ నిర్ణయం.

ప్రభావం ఎవరిపైన?

మొబైల్ నంబరు మార్చినా.. బ్యాంకు ఖాతాలో కొత్తది నమోదు చేయించకుండా, పాత నంబరు ఉంచిన వారిపై.

గత 90 రోజులుగా ఎలాంటి కాల్స్, మెసేజ్‌లూ రాని నంబరు కలిగి ఉన్నవారు.

టెలికాం సంస్థలు ఇతరులకు కేటాయించిన నంబర్లనే యూపీఐ వద్ద ఉంచిన వారు.

మొబైల్ నంబరును కంపెనీకి స్వాధీనం చేసినప్పటికీ, బ్యాంకులో వివరాలు చెప్పని వారికి యూపీఐ సేవలు ఆగిపోయే అవకాశం ఉంది.

నోటిఫికేషన్లు వస్తాయి..

ఎన్‌పీసీఐ ఆదేశాల మేరకు బ్యాంకులు, పేమెంట్ సేవా సంస్థలు ప్రతి వారం తమ డేటాబేస్‌లో నిష్క్రియంగా ఉన్న నంబర్లను పరిశీలించి తొలగించాలి. ఈ ప్రక్రియలో ఏప్రిల్ 1కు ముందు వినియోగదారులకు నోటిఫికేషన్ పంపి, వారిని అప్రమత్తం చేయాలి. ఒకవేళ వినియోగదారులు ఈ హెచ్చరికలను పట్టించుకోకపోతే, వారి యూపీఐ ఐడీలు రద్దవుతాయి.

ఏం చేయాలంటే...

ఈ నిర్ణయం అమల్లోకి వచ్చే ముందే వినియోగదారులు తమ యూపీఐ ఐడీలను ఒకసారి పరిశీలించాలి.

యూపీఐ యాప్‌లో మొబైల్ నంబరు తనిఖీ చేసుకోవాలి. ఒకవేళ మీ పాత నంబరు ఉంటే, వెంటనే మీ కొత్త నంబరుతో దాన్ని మార్చుకోండి.

మీ బ్యాంకు శాఖకు వెళ్లి కొత్త నంబరు నమోదు చేయండి. కొన్ని బ్యాంకులు ఏటీఎంలోనూ ఈ సౌకర్యాన్ని అందిస్తున్నాయి. నెట్‌బ్యాంకింగ్ ద్వారానూ దీన్ని పూర్తి చేయొచ్చు.

బ్యాంకు లేదా యూపీఐ యాప్ నుంచి వచ్చే సందేశాలను పరిశీలించండి. సూచించిన చర్యలు తీసుకోండి.

పాత నంబరు మీ పేరుతోనే ఉంటే దాన్ని వెంటనే వాడుకలోకి తీసుకురండి. దీనివల్ల యూపీఐ ఐడీ రద్దయ్యే ప్రమాదం ఉండదు.

# ఈ డేటా ప్లాన్లతో ఫ్రీగా ఐపీఎల్.. వివరాలు ఇవీ..




: ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 (సందడి రేపటి (మార్చి 22) నుంచి మొదలు కానుంది. క్రికెట్ ప్రియులు ఎంతగానో ఎదురుచూస్తున్న ఈ మ్యాచ్‌లను వీక్షించేందుకు జియో హాట్‌స్టార్ అవకాశం కల్పిస్తోంది. దాదాపు రెండు నెలలకు పైగా ఈ లీగ్‌ను డిజిటల్ వేదికగా చూడాలనుకొనే వారి సంఖ్య కోట్లలోనే ఉంటుంది. వారి కోసం ప్రముఖ టెలికాం సంస్థలైన జియో, ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియా.. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో ప్రత్యేక డేటా ప్లాన్లను తీసుకొచ్చాయి. ఆ వివరాలు ఇవీ..

జియోజి

రూ.100 ప్లాన్: 90 రోజుల వ్యాలిడిటీ, 5జీబీ డేటాతో జియో ఈ ప్లాన్ అందిస్తోంది. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌పై 90 రోజుల వ్యాలిడిటీతో లభిస్తుంది.

రూ.299 కంటే ఎక్కువ మొత్తంతో రీఛార్జి చేసుకున్నా ఉచితంగా ఐపీఎల్‌ను వీక్షించే సదుపాయాన్ని జియో కల్పిస్తోంది. మార్చి 31 వరకు మాత్రమే ఈ ఆఫర్ అందుబాటులో ఉంటుంది. పై ప్లాన్లన్నీ ప్రస్తుతం కంపెనీ అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి.

ఎయిర్‌టెల్

రూ.100 ప్లాన్: 5జీబీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీ అందిస్తోంది. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌పై 30 రోజుల వ్యాలిడిటీతో లభిస్తుంది.

రూ.195 ప్లాన్: 90 రోజుల వ్యాలిడిటీ, 15 జీబీ డేటా పొందొచ్చు. జియోహాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌పై 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది.

వొడాఫోన్ ఐడియా

రూ.101 ప్లాన్: 30 రోజుల వ్యాలిడిటీ, 3 జీబీ డేటా, 90 రోజుల పాటు జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్

రూ.151 ప్లాన్: 30 రోజుల వ్యాలిడిటీ, 4జీబీ డేటా, 90 రోజుల జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్

రూ.169 ప్లాన్: 30 రోజుల వ్యాలిడిటీ, 8జీబీ డేటా, 30 రోజుల పాటు జియోహాట్‌స్టార్ మొబైల్ సబ్‌స్క్రిప్షన్

# ఓజేఐ ఇండియా ప్యాకేజింగ్ పరిశ్రమ



శ్రీసిటీ (వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: అట్టపెట్టెలు, ఇతర ప్యాకేజింగ్ వస్తువుల తయారీ దిగ్గజ సంస్థ ఓజేఐ గ్రూప్ అనుబంధ ఓజేఐ ఇండియా ప్యాకేజింగ్ తిరుపతి జిల్లా శ్రీసిటీ సెజ్‌లో 43,000 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటుచేసిన కొత్త ప్లాంటును శుక్రవారం ప్రారంభించారు. జపాన్ కాన్సుల్ జనరల్ (చెన్నై) మునియో తకాహషి, ఓజీ హోల్డింగ్స్ కార్పొరేషన్ ప్రెసిడెంట్, గ్రూప్ సీఈఓ హిరోయుకి ఇసోనో, శ్రీసిటీ ఎండీ రవీంద్ర సన్నారెడ్డి, ఓజీ ఇండియా ప్యాకేజింగ్ సీఈఓ యోషియుకి కురహషి పాల్గొన్నారు. దేశంలో ఇది అయిదో ప్లాంటు కాగా, దక్షిణ భారతదేశంలో అతిపెద్దదని హిరోయుకి ఇసోనో తెలిపారు. 100 మిలియన్ చదరపు మీటర్ల వార్షిక సామర్థ్యం ఉందని, అట్టపెట్టెలు, ఇతర ఉపకరణాలను ఇక్కడ తయారు చేస్తామన్నారు.

శ్రీసిటీలో కోబెల్‌కో ఆర్‌అండ్‌డీ కేంద్రం

జపాన్‌కు చెందిన కోబెల్‌కో మెషినరీ అనుబంధ కోబెల్‌కో కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ ఇండియా, కొత్తగా పరిశోధన -అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ) కేంద్రాన్ని శ్రీసిటీ సెజ్‌లో ఉన్న తమ యూనిట్లో ఏర్పాటు చేయనుంది. 20,000వ హైడ్రాలిక్ ఎక్స్‌కవేటర్‌ను తమ యూనిట్లో ఉత్పత్తి చేసిన సందర్భంగా, ఈ విషయాన్ని సంస్థ వెల్లడించింది. ఏడాదికి 3000 హైడ్రాలిక్ ఎక్స్‌కవేటర్లను తయారు చేసే సామర్థ్యం తమకు ఉందని, వీటిని భారత విపణితో పాటు 16 దేశాలకు ఎగుమతి చేస్తున్నట్లు సంస్థ సీఈఓ తకెమిషి తెలిపారు.

# పీవీఆర్ ఐనాక్స్‌లో ఐపీఎల్ మ్యాచ్‌లు.. బీసీసీఐతో ఒప్పందం

ప్రముఖ సినిమా ఎగ్జిబిటర్ పీవీఆర్ ఐనాక్స్ . భారత క్రికెట్ నియంత్రణ మండలితో కీలక ఒప్పందం చేసుకుంది. దేశంలోని 30కి పైగా నగరాల్లోని తమ సినిమాస్‌లో ఐపీఎల్ మ్యాచులను ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు భాగస్వామ్యం కుదుర్చుకుంది. శనివారం నుంచి (మార్చి 22) నుంచి ఐపీఎల్ ప్రారంభోత్సవ వేడుకతో ఈ ప్రసారాలు ప్రారంభం కానున్నాయని పీవీఆర్ ఐనాక్స్ తెలిపింది. వీకెండ్ మ్యాచ్‌లు, ప్లేఆఫ్‌లను థియేటర్లలో ప్రదర్శించనున్నట్లు తెలిపింది.

హైక్వాలిటీ విజువల్స్, సౌండ్, సీటింగ్‌తో స్టేడియంలో చూసిన అనుభూతి లభిస్తుందని పీవీఆర్ ఐనాక్స్ తెలిపింది. సినిమాను, క్రియేటర్‌ను ఒకే వేదికపై తీసుకొచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని పీవీఆర్ ఐనాక్స్ రెవెన్యూ, ఆపరేషన్స్ సీఈఓ గౌతమ్ దత్తా తెలిపారు. గతేడాది క్రికెట్ మ్యాచ్‌ల ప్రసారంలో ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించిందని, దీంతో



# రైతులను మోసం చేస్తే పుట్టగతులుండవ్: కేంద్ర మంత్రి బండి వ్యాఖ్యలు



కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేసే రాజకీయ పార్టీలకు పుట్టగతులుండవని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హెచ్చరించారు. రైతులు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ చరిత్ర లేదన్నారు. రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలను మార్చివేయగలరని చెప్పారు. ఓటు బ్యాంకు రాజకీయాలను పక్కనపెట్టి రైతులను ఆదుకోవడమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం కేంద్ర, రాష్ట్రాలపైనా ఉందన్నారు. రైతులే ఉత్పత్తిదారులుగా మారి సంఘాలుగా ఏర్పడాల్సిన అవసరం ఉందన్నారు. ఈ విషయంలో నరేంద్రమోదీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ పీవో వ్యవస్థను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.కేంద్ర వ్యవసాయశాఖ, జౌళిశాఖ సహకారంతో కేవీకే ఆధ్వర్యంలో జమ్మికుంటలో శనివారం ఏర్పాటు చేసిన "అధిక సాంద్రత పద్దతిలో ప్రత్తి సాగుపై కిసాన్ మేళా" కార్యక్రమంలో బండి సంజయ్ పాల్గొని మాట్లాడారు.జమ్మికుంట క్రుషి విజాన కేంద్రం రైతులకు అందిస్తున్న సేవలు భేష్. రైతులను ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవు. తెలంగాణలో 43 లక్షల76 వేల 043 ఎకరాల్లో పత్తి సాగు చేస్తున్నారు. కరీంనగర్ జిల్లాలో 44 వేల 675 ఎకరాల్లో సాగవుతోంది. పాత పద్దతిలో పత్తి సాగు చేయడం రైతులకు భారమైంది. అకాల వర్షాలు, గులాబీ పురుగు దాడి...పెట్టుబడి ఖర్చులు పెరిగి అప్పలపాలు వంటి అంశాలతో రైతులు పత్తి పంట వేయడానికి వెనుకాడుతున్నారు. దీనివల్ల వస్త్ర పరిశ్రమ దెబ్బతినే ప్రమాదముంది.పాత పద్దతితో ఎకరాకు 5,555 నుండి 7,400 వరకు పత్తి మొక్కల సాగు చేయగలుగుతున్నాం. అట్లాగే పంట కాల వ్యవధి 180 రోజులు.. రెండో పంటకు అవకాశం కూడా లేదు. మిషన్ల ద్వారా పత్తిని తీసే అవకాశం లేదు. కూలీలతో 3 నుండి 4 సార్లు పత్తి తీయించాల్సి రావడంతో సాగు వ్యయంలో 25 శాతం కూలీలకే చెల్లించాల్సి వస్తోంది.ఈ నేపథ్యంలో అధిక సాంద్రత పద్దతితో నూతన పత్తి విధాన సాగు చేయడంవల్ల రైతులకు ఎంతో మేలు చేస్తున్నారు. ఈ పద్దతిలో ఒక్కో ఎకరాకు 14 వేల నుండి 29 వేలకుపైగా పత్తి మొక్కలు వచ్చేలా విత్తుకోవచ్చు. ఎకరాకు 10నుండి12 క్వింటాళ్ల దిగుబడికి అవకాశం ఉంది. పత్తిని ఒకేసారి తీసుకోవచ్చు. మెషిన్ ద్వారా పత్తిని తీసే అంశంపై పరిశోధనలు కొలిక్కి వస్తోంది. కూలీల భారం ఉండదు. 150 రోజుల్లోనే పంట చేతికొస్తుంది. ప్రత్యామ్నాయంగా రెండో పంట వేసుకునే అవకాశం ఉంది. తద్వారా భూసారం పెరుగుతుంది. కేంద్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున భూసార కార్డులిస్తోంది. జమ్మికుంట క్రుషి విజాన కేంద్రం(%ఖఎఖ%) గతేడాది 105 మంది రైతులతో 208 ఎకరాల్లో అధిక సాంద్రత పద్దతిలో సాగు చేయడం ద్వారా ఒక్కో రైతుకు ఎకరాకు 3,500 నుండి 4,500 రూపాయల ప్రోత్సాహాన్ని మోదీ ప్రభుత్వమే నేరుగా అందిస్తోంది. ఈ ఏడాది 260 మంది రైతులతో 508 ఎకరాల్లో సాగు చేస్తున్నారు. వీరి ఖాతాల్లో 13 లక్షల రూపాయలు జమకానున్నాయి.అట్లాగే రైతులే ఉత్పత్తిదారు సంస్థలుగా(ఎఫ్ పీవో అంటే ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్స్)గా ఏర్పడాలన్నది మోదీగారి ఉద్దేశం...దేశవ్యాప్తంగా 10 వేల %ఖీూా%ల ఏర్పాటు లక్ష్యం.. 2021లోనే 6865 కోట్ల కేటాయింపు. ఒక్కో ఎఫ్‌పీవో కు 15 లక్షల వరకు సాయం... %ఖీూా%ల అర్హతను బట్టి 2 కోట్ల రూపాయల వరకు రుణ సౌకర్యం... ముల్కనూర్ పాల ఉత్పత్తిదార్ల సంఘం లెక్క పత్తి రైతులంతా కలిసి %ఖీూా%లుగా ఏర్పడాలి. 1.నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటివి రైతులకు సరఫరా చేయాలి. 2.సభ్యుల కోసం అవసరాలకు అనుగుణంగా యంత్రాలు, సామగ్రిని అందుబాటులో ఉంచాలి 3. రైతు సభ్యులు పండించిన పంటను అమ్మడం కోసం ఒకేచోటికి చేర్చాలి. 4.వ్యవసాయ ఉత్పత్తులను శుద్ధి చేయడం, పరీక్షించడం, క్రమబద్ధీకరించడం, గ్రేడింగ్, చేయడం, ప్రాసెసింగ్ చేయడం వంటి పనులు చేస్తూ వాటి విలువను పెంచి అధిక లాభాలు సంపాదించాలి. ఆ సంపదను రైతులకే పంపిణీ చేయాలి. తద్వారా స్థిరమైన లాభాలను అందించాలి. అంతేతప్ప రైతులను ఓటు బ్యాంకు రాజకీయాలుగా చూడొద్దు. అట్లా చేస్తే రైతులు తీవ్రంగా నష్టపోతారు. కేంద్ర, రాష్ట్రాలు సంయుక్తంగా రైతు ప్రయోజనాలు అంతిమంగా పనిచేయాలి. అంతేతప్ప లేనిపోని హామీలిచ్చి వాటిని అమలు చేయకుండా రైతులను మోసం చేస్తే ఏ రాజకీయ పార్టీకి కూడా పుట్టగతులుండవు. ఎందుకంటే రైతులు ఏడ్చిన రాజ్యం బాగుపడ్డ చరిత్ర లేదు. రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలను కూల్చివేస్తారు. ఇది గమనించాలి.రాష్ట్రంలో రైతులు లాభాల కోసం పంటల సాగు చేసే పరిస్థితి లేదు. అప్పుల నుండి బయట పడాలని, ప్రజలకు మేలు చేయాలనే ఉద్దేశంతో సాగు చేస్తున్నారే తప్ప కోటీశ్వరులు కావాలనే ఆలోచన రైతులకు లేనేలేదు.

# హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను రక్షించుకుందాం: ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్




కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):ప్రజాపాలన అంటే విద్యార్థులపై ఆంక్షలు విధించడమా అని నిరసిస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. శనివారం నగరంలోని తెలంగాణ చౌక్ లో ఉస్మానియా యూనివర్సిటీ సర్క్యులర్ వెనక్కి తీసుకోవాలని, హైదరబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూములను వేలం వేయడం ఆపివేయాలని నినదించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గజ్జెల శ్రీకాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులపై ఉక్కు పాదం మోపడం సిగ్గుచేటు అని ఉస్మానియా యూనివర్సిటీ లో నియంతృత్వంగా సర్కులర్ జారీచేయడం దేనికి సంకేతం అని వారు ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కుమార్ యూనివర్సిటీ వద్ద ఎలాంటి ధర్నాలు కార్యక్రమాలు నిర్వహించవద్దని సర్కులర్ జారీచేయడం జరిగింది. ప్రజా పాలనలో ప్రశ్నించే గొంతుకలు ఉండకూడదు అనే ఉద్దేశంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇలాంటి నియంత పోకడలకు పోవడం సిగ్గుచేటుఅని వారు అన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చినాక ప్రగతి భవన్ కంచాలను తీసివేసి ప్రజలకు గేట్లు ఎప్పుడు తెరచి ప్రజలకు అందుబాటులో ప్రభుత్వం అందుబాటులో ఉంటుంది అని నీతి మాటలు చెప్పిన ముఖ్యమంత్రి, ప్రస్తుతం ఉద్యమాల పురటీగడ్డ ఉస్మానియా లో ఇలాంటి ఆంక్షలు విధించడం విద్యార్థి లోకం సహించబోధు అని తెలియచేశారు.అదే విధంగా హైదరాబాద్ విశ్వవిద్యాలయం భూములను ప్రభుత్వం 400 ఎకరాల భూములను వేలం వేయడం ఆపివేయాలని ప్రభుత్వ భూములను, ఆస్తులను అమ్ముకుంటూ పోతే విద్యార్థులకు, భవిష్యత్తు తరాలకు ఏ మాత్రం మిగలదు అని తెలియచేశారు. ప్రభుత్వం ఇప్పటికే విద్యారంగాన్ని నీరు గర్చింది,బడ్జెట్ లో వెనుకబడి ఉన్నాం. విద్యారంగం అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడాలి కానీ పూర్తిగా అమ్మకానికి పాల్పడితే కచ్చితంగా విద్యార్థులు తిరగబడుతం అని తెలియచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆలోచనలను మార్చుకోవాలని, ఉస్మానియా యూనివర్సిటీ సర్క్యులర్ వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం భూములను కాపాడుకుందాం , భూములను రక్షించుకుందాం ప్రభుత్వం స్పందించకుండా ఉంటే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం అవుతాం అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కాంపెల్లి అరవింద్, జిల్లా ఉపాధ్యక్షులు వినయ్ సాగర్, ఇషక్, జిల్లా సహాయ కార్యదర్శి ఆకాష్, జిల్లా కమిటీ సభ్యులు సందేశ్, త్రిష, సుస్మిత, రాకేష్, సురేష్, రోహిత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏడు కొండలు... వెంకటేశ్వరస్వామి సొంతం: సీఎం చంద్రబాబు

తిరుపతి జిల్లా ప్రతి నిధి, మార్చి 22,(భారత శక్తి): నారా దేవాన్ష్ పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు కుటుంబం ప్రస్తుతం తిరుమలలో ఉన్న సంగతి తెలిసిందే. అన్నప్రసాద కేంద్రంలో మనవడి పేరిట అన్న వితరణ చేసిన అనంతరం చంద్రబాబు స్థానిక పద్మావతి అతిథి గృహంలో కీలక సమీక్ష చేపట్టారు. తిరుమల అభివృద్ధిపై టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు, ఈవో శ్యామలరావు, ఇతరు అధికారులతో చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, తిరుమలకు నిత్యం వేల సంఖ్యలో భక్తులు వస్తున్నారని, అన్నదానానికి చాలామంది విరాళాలు ఇస్తున్నారని వెల్లడించారు. భక్తులకు అన్నప్రసాదాలు స్వయంగా వడ్డిస్తే కలిగే తృప్తి వెలకట్టలేనిదని అన్నారు. ప్రతి ఒక్కరూ సమాజ హితం కోసం పనిచేయాలని సూచించారు. ఏడు కొండలు వెంకటేశ్వరస్వామి సొంతం అని స్పష్టం చేశారు. ఏడు కొండల్లో ఎలాంటి అపవిత్ర కార్యక్రమాలు జరగరాదని అన్నారు. గడచిన ఐదేళ్లలో చాలా దారుణాలు జరిగాయని, తిరుమల నుంచే ప్రక్షాళన చేస్తానని ఎన్నికల వేళ చెప్పానని,అధికారంలోకి వచ్చాక ఆ మేరకు చర్యలు తీసుకున్నానని వివరించారు.

అప్పట్లో ఏడు కొండలను ఆనుకుని ముంతాజ్ హోటల్ కు అనుమతి ఇచ్చారని, ఆ హోటల్ కు 20 ఎకరాలు కేటాయించారని చంద్రబాబు విమర్శించారు. దీనిపై తాము చర్యలు తీసుకున్నామని, మరో 35.32 ఎకరాల్లో వివిధ సంస్థలకు భూ కేటాయింపులను కూడా రద్దు చేశామని తెలిపారు. ఏడు కొండలను ఆనుకుని వాణిజ్యపరమైన అంశాలకు అనుమతించేది లేదని ఉద్ఘాటించారు. వ్యక్తిగత ప్రయోజనాలకు చోటులేదని స్పష్టంగా చెప్పామని అన్నారు.




వెంకటేశ్వరస్వామి ఆస్తులన్నీ కాపడడం తమ లక్ష్యమని పేర్కొన్నారు. తిరుమల ఆలయంలో హిందువులు మాత్రమే పనిచేయాలని స్పష్టం చేశారు.

టీటీడీలో అన్యమత ఉద్యోగులను తొలగించడానికి ఆదేశాలు ఇచ్చామని వెల్లడించారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాల రాజధానుల్లో వెంకటేశ్వరస్వామి ఆలయాలు నిర్మించాలని నిర్ణయం తీసుకున్నట్టు వివరించారు. ఆయా రాష్ట్రాల సీఎంలు కూడా ముందుకొస్తే త్వరితగతిన ఆలయ నిర్మాణాలు చేపడతామని చెప్పారు. అంతేగాకుండా, ప్రపంచవ్యాప్తంగా హిందువులు ఎక్కువగా ఉన్న చోట ఆలయాలు నిర్మిస్తామని అన్నారు. శ్రీవారి ఆలయాల నిర్మాణం కోసం ప్రత్యేకంగా ఆలయ ట్రస్ట్ ఏర్పాటు చేస్తామని చంద్రబాబు తెలిపారు. ఇక అన్నదానం, ప్రాణదానం తరహాలోనే మాధవ సేవ పేరుతో కొత్త కార్యక్రమం చేపడుతున్నామని వెల్లడించారు.

# ప్రముఖ కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి22:అమాయక వ్యవసాయదారులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు గడువు తీరిన పురుగు మందులు విక్రయిస్తున్న ముఠాలోని ఏడుగురిని ప్రస్తుతం టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేయగా ఒకరు పరారీలో వుండగా, మరోకరు ప్రస్తుతం జ్కెలులో వున్నారు.నిందితుల నుండి పోలీసులు వీరి నుండి సుమారు 78లక్షల 63వేల రూపాయల విలువ గల గడువు తీరున నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ పురుగు మందుల తయారీ మిషనరీ, ప్రింటింగ్ సామగ్రి, రెండు కార్లు,ఆరు సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన నిందితుల వివరాల ప్రకారం ఇరుకుల్ల వేదప్రకాశ్ (53),మట్టెవాడ,వరంగల్, మహ్మద్ సిద్దిక్ ఆలీ (46),లక్ష్మీ పురం, వరంగల్, నూక రాజేష్ ఆలియాస్ రాజు (40),సుల్తాన్‌బాద్,పెద్దపల్లి జిల్లా,యల్లం సదాశివుడు(57), కరీంనగర్,యం.డి రఫీక్(50), గొవిందరావుపేట, ములుగు జిల్లా, ఆళ్లచేరువు శేఖర్ (37),మడుగు,ప్రకాశం జిల్లా.ఆ.ప్ర., పొదిళ్ళ సాంబయ్య (55), దుగ్గొండి,వరంగల్ జిల్లా, విష్ణు వర్ధన్ (ప్రస్తుతం పరారీలో వున్నాడు), ముద్దగుల ఆదిత్య (32),హైదరాబాద్(ప్రస్తుతం జ్కెలులో వున్నాడు). ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ వివరాలు వెల్లడిస్తూ..పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు,వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి మట్టెవాడ బోడ్రాయి ప్రాంతంలోని ప్రధాన నిందితుడు ఇరుకుళ్ళ వేదప్రకాశ్ ఇంటిపై దాడి చేసి మరో ముగ్గురు నిందితులు సిద్దిక్,రాజేష్,సదాశివుడులను పోలీసులు అదుపులోకి తీసుకోని ఇంటి నుండి పెద్ద మొత్తం నకిలీ మరియు గడువు తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకొని నిందితులను మట్టెవాడ పోలీస్ స్టేషన్‌కు తరలించిన అనంతరం పోలీసులు నిందితులను విచారించగా. ప్రధాన నిందితుడ్కెన ఇరుకుళ్ల వేదప్రకాశ్ సులభంగా డబ్బు సంపాదించాలనే అలోచనతో నిందితుడు స్థానికంగా వుండే పురుగు మందుల వ్యాపారస్తుల నుండి పెద్ద మొత్తంలో కాలం తీరిన పురుగు మందులను కోనుగొలు చేయడంతో పాటు స్థానిక పురుగు మందుల కంపెనీ ప్రతినిధి అయిన మరో నిందితుడు సిద్దిక్ వద్ద కొనుగొలు చేసేవాడు. ఈ విధంగా కొనుగోలు చేసిన గడుగు తీరిన పురుగు మందులతో పాటు, మరో ఇద్దరు నిందితుల్కెన ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్, ప్రస్తుతం జ్కెలులో వున్న ఆదిత్యల నుండి ప్రముఖ పురుగు కంపెనీల్కెన దనూక, టాటా,రైల్స్, బెయర్,అడ్మాతో పాటు మరికొన్ని కంపెనీ పేర్లతో తయారు చేసిన నకిలీ పురుగు మందులను కొనుగోలు చేసేవాడు. ఈ విధంగా సేకరించిన గడువు తీరిన పరుగు మందులతో పాటు, నకిలీ పురుగు మందులను ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేని మిగితా నిందితులకు విక్రయించాడు. ఈ నకిలీ పురుగుల మందులను కొనుగొలు చేసిన నిందితులు వీటిని స్థానికంగా వున్న వ్యవసాయదారులకు విక్రయిస్తూ మోసగించేవారు. పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడితో పాటు సదాశివుడు, రాజు, ఆదిత్యలు గతంలోను పలు కేసుల్లో నిందితులుగా వున్నారు. ప్రధాన నిందితుడు ఇచ్చిన సమాచారం మేరకు ఆళ్ళచెరువు శేఖర్, విష్ణువర్ధన్‌ల గొడోల్లపై టాస్క్‌ఫోర్స్, మట్టెవాడ పోలీసులు దాడులు పెద్ద మొత్తం నకిలీ పురుగు మందులు, వీటి తయారికి వినియోగించే యంత్ర సామగ్రి, లేబుళ్ళు, కల్తీ విత్తనాలు, రెండు కార్లు, సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కల్తీ వ్యవహారాంలో నిందితులను పట్టుకొవడంలో ప్రతిభ కనబరిచిన టాస్క్ ఫోర్స్, వరంగల్ ఏసిపిలు మధుసూదన్, నందిరామ్ నాయక్, ఇన్స్పెక్టర్లు ఎస్. రాజు, గోపి, ఎస్.ఐలు వంశీకృష్ణ, నవీన్, ఆర్.ఎస్.ఐ భాను ప్రకాశ్ , ఏఏఓ సల్మాన్ పాషా, టాస్క్ ఫోర్స్ కానిస్టేబుల్స్ సురేష్, సురేందర్, సాంబరాజు, శ్రీనివాస్, సతీష్ కుమర్, నాగరాజులను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# ఏప్రిల్ 14 నాటికి జంక్షన్ సుందరీకరణ పనులను పూర్తి చేయండి:జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



ఉమ్మడి వరంగల్ బ్యూరో(భారత శక్తి)మార్చి22: హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలో కుడా ఆధ్వర్యంలో చేపట్టిన ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ పనులను ఏప్రిల్ 14వ తేదీ నాటికి పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో కుడా వైస్ ఛైర్మెన్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ఆర్డీవో రాథోడ్ రమేష్ లతో కలిసి ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిపై కుడా, రెవెన్యూ, ఆర్టీసీ, విద్యుత్, తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, అభివృద్ధి పనుల పురోగతిని సంబంధిత శాఖల అధికారులు కలెక్టర్ కు వివరించారు.

అనంతరం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ ఎల్కతుర్తి జంక్షన్ సుందరీకరణ, ఇతర అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తయ్యే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. జంక్షన్ చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేయడం, పచ్చదనం కోసం లాన్, మొక్కలు నాటడం, హైమాస్ట్ లైట్లు ఏర్పాటు చేయడం, డ్రైనేజ్ నిర్మాణం, తదితర పనులు నాణ్యతగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, తహసీల్దార్ జగత్ సింగ్, ఎంపీడీవో విజయ్ కుమార్, ఆర్టీసీ, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మహిళా రైతులకు రాయితీతో వ్యవసాయ పరికరాలు

ములుగు జిల్లా ప్రతినిధి, మార్చి 22 (భారత శక్తి) : జిల్లాలోని మహిళా రైతులకు 50 శాతం రాయితీతో వ్యవసాయ పరికరాలను పంపిణీ చేయనున్నట్లు ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి. సురేష్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం కింద జిల్లాకు 16 బ్యాటరీస్ ప్రేయర్లు, 16 పవర్ స్ప్రేయర్లు, 8 రోటవేటర్లు, ఏడు ట్రాక్టర్ డ్రాన్ ఇంప్రూవ్మెంట్స్, నాలుగు ట్రాక్టర్లు, రెండు సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్స్, రెండు బ్రష్ కట్టర్స్, డ్రోన్, పవర్ టిల్లర్, పవర్ విడర్ ఒక్కొక్కటి చొప్పున కేటాయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ పరికరాలను మహిళా రైతులకు మాత్రమే 50 శాతం రాయితీ మీద ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి కల మహిళా రైతులు



సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారి(ఎ.ఈ.వో) లను సంప్రదించి అర్హులైన మహిళ రైతులు దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# రైతులకు యుద్ద ప్రాతిపదికన నష్ట పరిహారం అందించండి: కేంద్ర మంత్రి బండి సంజయ్

కరీంనగర్, మార్చి 21(భారత శక్తి)ఒక్కసారిగా ప్రకృతి కన్నెర్ర చేసిందీ దీంతో ఉరుములు మెరుపులతో కూడిన వడగండ్లు చేతికందే పంట నెలరలిపోయింది.దీంతో పుట్టెడు దుఃఖంతో కొట్టుమిట్టాడుతున్న అన్నదాతలకు భరోసా ఇవ్వడానికి సిద్ధం అయ్యారు మన కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ శనివారం ఈ మహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించి అకాల వర్షాలతో నష్టపోయిన పంటలను రైతులు, బిజెపి నాయకులతో కలిసి మంత్రి పరిశీలించారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామనపల్లిలో గ్రామంలో నష్టపోయిన పంటలను పరిశీలించి, ఎంత మేరకు నష్టం జరిగిందనీ రైతులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారితో మాట్లాడారు.

అకాల వర్గాలతో రైతులకు తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే పంట నష్టంపై ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అంచనా వేసి నివేదిక తనకు సమర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వం వెంటనే రైతులకు యుద్ధ ప్రాతిదికన నష్టపరిహారం



అందించాలని సూచించారు...ఆయన వెంట మాజీ మేయర్ సునీల్ రావు, మండల అధ్యక్షులు సంతోష్ కుమార్, నాయకులు వేల్పుల శ్రీనివాస్, అడేపు శ్రీకాంత్, చల్ల సాయిరెడ్డి, చల్ల మధుకర్ రెడ్డి, నష్టపోయిన రైతులు ఉన్నారు.

# ఆపదలో ఉన్న రోగులను రక్షించుకుందాం: కేంద్ర మంత్రి మంత్రి బండి

కరీంనగర్, మార్చి 21(భారత శక్తి):ఆపదలో ఉన్న రోగులకు రక్తదానం చేయడం ఎంతో అవసరమని, రక్తదానం మహోన్నత కార్యమని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. భరతమాత ముద్దుబిడ్డలు, ఫ్రీడమ్ ఫైటర్స్ భగత్ సింగ్ , రాజ్ గురువు, సుకుదేవుల 94వ వర్ధంతి సందర్భంగా అంతర్జాతీయ స్థాయిలో జరుగుతున్నటువంటి రక్తదాన శిబిర బ్రోచర్ ను శనివారం కరీంనగర్లో కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రివర్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండి సంజయ్ కుమార్ యువతను ఉద్దేశించి మాట్లాడారు. దేశ స్వాతంత్ర ఉద్యమ సమయంలో యువతకు దేశభక్తి, ప్రజల పట్ల గౌరవం , పేదవారికి సహాయం చేయాలనే మంచి గుణాలు ఉండేవని, ఆ గుణముతోటే వాళ్లు మహా పురుషులయ్యారన్నారు. కానీ నేటి యువత మహానుభావుల యొక్క త్యాగాలను సేవలను స్ఫూర్తిని ప్రేరణను పొందడం లేదని, చెడు నాగరికతకు చెడు అలవాట్లకు, బానిసలై వారి జీవితాలను పాడు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యువత పెడదారిన పడకుండా మంచి లక్ష్యంతో , ఆలోచనలతో ముందు కొనసాగాలన్నారు. సమాజానికి ఉపయోగపడే మంచి కార్యాన్ని తలపెట్టి ముందు కొనసాగుతు నీఫా ఆధ్వర్యంలో చేపట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిర ప్రోగ్రాంలను యువత సక్సెస్ చేయాలన్నారు . ప్రతి ఒక్కరు కూడా రక్తదానం చేయాలని, తల సేమియా చిన్నారులను ఆపదలో ఉన్నటువంటి బాధపడుతున్నటువంటి అనేకమంది రోగులను నేడు



రక్షించుకోవాల్సిన అవసరం ఉందని , అందుకే రక్తదానంతో వారికి ప్రాణ బిక్షపెట్టండన్నారు . దేశం నాకేమిచ్చింది అనేది కాకుండా ఈ దేశానికి నేనేమి ఇచ్చాను అనేటువంటి నినాదంతో ముందుకెళ్లి , మన కుటుంబాలు రక్షించుకొని, ఇతర కుటుంబాలకు కూడా చేయూత ఇవ్వాలని , ఇది ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తీసుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ప్రోగ్రాంలో భాగంగా పట్టణంలోని వాగేశ్వరి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల సహకారంతో 60 మంది యువత దానం 3చేశారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రిన్సిపల్ కెప్టెన్ మధుసూదన్ రెడ్డి , ఎన్వైపి రాష్ట్ర అధ్యక్షులు కే యాదవరాజు, మాజీ కార్పొరేటర్ నిఫా రాష్ట్ర సెక్రటరీ కొలగాని శ్రీనివాస్ , కరీంనగర్ జిల్లా నిఫా అధ్యక్షులు గొల్ల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో పదవ తరగతి పరీక్షలు:జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు



సంగారెడ్డి, భారత శక్తి ప్రతినిధి, మార్చి 22:సంగారెడ్డి జిల్లా మండల కేంద్రమైన కొండాపూర్ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పదవ తరగతి పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రంలోని వివిధ తరగతి గదులలో పరీక్షలు రాస్తున్న విద్యార్థులను పరిశీలించారు.

విద్యార్థులు కోసం ఏర్పాటుచేసిన సౌకర్యాలను పరిశీలించారు. తాగునీటి వసతి కల్పించాలని , విద్యార్థులకు ఆరోగ్య సమస్యలు తలెత్తితే ఓఆర్ఎస్ అత్యవసర మందులు అందుబాటులో ఉంచి వైద్య ఆరోగ్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు.

ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరుగుతుండడం పట్ల కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# లీగల్ సర్వీసెస్ అథారిటీ ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు.

బూర్గంపాడు, మార్చి 22 (భారతశక్తి): మండల పరిధిలోని అంజనాపురం స్థానిక మండల పరిషత్ హై స్కూల్ నందు మండల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ వారి ఆధ్వర్యంలో న్యాయ అవగాహన సదస్సు, మెడికల్ క్యాంపు శనివారం నిర్వహించారు. ఈ సదస్సులో భద్రాచలం ప్రథమ శ్రేణి న్యాయమూర్తి, మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ చైర్మన్ శ్రీ వి. శివ నాయక్ మాట్లాడుతూ వివిధ చట్టాల కోసం గ్రామస్తులకు, విద్యార్థులకి అవగాహన కల్పిస్తూ, విద్యార్థి దశనుండే చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, ప్రతీ ఒక్కరు చట్టాలు తెలుసుకొని భాధ్యత కలిగిన పౌరులు గా ఉండాలని తెలిపారు. ఉచిత న్యాయ సహాయం అందించడమే లీగల్ సర్వీసెస్ ముఖ్య ఉద్దేశ్యం అని తెలిపారు. అనంతరం జరిగిన మెడికల్ క్యాంపు లో మోరంపల్లి బంజరు ప్రభుత్వ వైద్యులు, నర్సింగ్ సిబ్బంది పాల్గొని, రోగులను పరీక్షించి మెజిస్ట్రేట్ శివ నాయక్ చేతుల మీదుగా మందులు పంపిణీ చేశారు. పాఠశాల విద్యార్థులకు బిస్కెట్ ప్యాకెట్స్, పంపిణీ చేసారు. ఈ కార్యక్రమం లో భద్రాచలం



బార్ అసోసియన్ న్యాయవాదులు ముత్యాల కిషోర్, పామరాజు తిరుమలరావు, భజన సతీష్, భాషం శారద, సంధ్య, సాధనపల్లి సతీష్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక బృందం, బూర్గంపహాడ్ సబ్ ఇన్స్పెక్టర్ రాజేష్, అడిషనల్ డిఎంఅండ్ హెచ్ఓ డాక్టర్ చైతన్య, మండల్ లీగల్ సర్వీసెస్ సిబ్బంది ఉబ్బల రమేష్, పోలీస్ సిబ్బంది, అంజనాపురం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# సందడిగా అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ వార్షికోత్సవ వేడుకలు ప్రారంభించిన చైర్మన్ నరేందర్ రెడ్డి



కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన కల్పించాలని, వాటి పట్ల ఆసక్తి కనబరిచే విధంగా ప్రోత్సాహకాలను అందించాలని, తద్వారా వారు అందులో పట్టు సాధిస్తారని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం కరీంనగర్లోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో "రీజాయిస్" పేరుతో నిర్వహించినటువంటి అల్ఫోర్స్ ప్లానెట్ కిడ్స్ వార్షికోత్సవ వేడుకలకు హాజరై సాంప్రదాయబద్ధంగా జ్యోతి ప్రజ్వలన చేసి చదువుల తల్లి జ్ఞానసరస్వతి మాత విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థుల ఆనందోత్సవాల మధ్య ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు కళల వైభవాన్ని విశ్లేషించి చెప్పాలని తద్వారా వారికి కళల పట్ల ఆసక్తి పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల అవగాహన ఉండాలని, అందులో పాల్గొనడానికై ఎంతగానో ఆసక్తి తో ఉండాలని తెలుపుతూ వాటిపట్ల దృష్టి సారింపచేయాలని కోరారు. మన దేశచరిత్ర విభిన్న కళలకు విశిష్ఠమైనదని గుర్తుచేస్తూ మనదేశంలో ఉన్నటువంటి కళలు సాంప్రదాయాలు మరేదేశంలో అవలంబించరని చెప్పారు. విద్యార్థులకు వార్షిక ప్రణాళికలో భాగంగా వివిధ కళా నైపుణ్య కార్యక్రమాలను దశల వారిగా నిర్వహిస్తున్నామని, ప్రోత్సాహకాలను అందిస్తున్నామని తెలియజేశారు. విద్యార్థులకు వారాంతపు వినోద కార్యక్రమాలను సైతం నిర్వహిస్తూ వారిలో దాగిఉన్న ప్రతిభను వెలికి తీయడంలో సఫలీ సఫలీకృతులం అవుతున్నామని హర్షం వ్యక్తం చేసారు. నేడు అల్ఫోర్స్ తెలంగాణ విద్యారంగానికి తలమానికమని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని తెలుపుతూ వారి విద్యావిదానాలు చాలా మార్గదర్శకమని, అభినందనీయమని కొనియాడారు. విద్యార్థులను అన్ని రంగాలలో అభివృద్ధిపరుస్తు విద్యాభివృద్ధికి పర్యాయపదంగా మారారని అభివర్ణించారు. అల్ఫోర్స్ గత 35 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి విశిష్ట సేవలు అందిస్తు తలమానికంగా నిలుస్తున్నారని చెప్పారు. ముఖ్యంగా విద్యార్థులందరు ఉత్తమంగా స్థిరపడేలా అత్యుత్తమ శిక్షణనందిస్తున్నామని చెప్పారు. ఇటీవల కాలంలో ప్రకటించిన ప్రతిష్టాత్మక పరీక్ష అయిన గేట్-2025లో అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాల మరియు కళాశాలలో విద్యనభ్యసించిన యస్. హర్షిత్ రెడ్డి, ఆల్ఇండియా 60 ర్యాంకు సాధించిడం చాలా గొప్ప విషయమని తెలుపుతూ గ్రూప్ 1, 2 %డ% 3 ఫలితాల్లో సైతం చాలా మంది అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలు సాధించడం మా విద్య విదానానికి నిదర్శనమని తెలుపుతూ భవిష్యత్తులో సైతం అల్ఫోర్స్ అగ్రగామిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో విద్యార్థులను అన్ని రంగాల్లో ప్రోత్సహిస్తున్నామని తెలుపుతూ ప్రతి విద్యార్థి లక్ష్యంవైపు అడుగులు వేయాలని కోరారు. వార్షిక ప్రణాళికల్లో భాగంగా నిర్వహించిన పలు పరీక్షలలో, ప్రతిభపాటవ పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వేడుకలలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించినటువంటి గువ్వాగోరింక, మనసాతెలుసా, బుల్లెట్బండి, ఐఆమ్ పర్ఫెక్ట్ - మిస్టర్ పర్ఫెక్ట్, సాహెూ - సాహెూ పలు నృత్యాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలి: కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి వెల్లడి

కరీంనగర్, మార్చి 22(భారత శక్తి):వైద్యం అత్యంత ఖరీదైన ఈరోజుల్లో "ఉచిత మెగా వైద్య శిబిరం" ప్రారంభించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు మొదలు సర్జరీల దాకా అన్నీ ఉచితంగా సేవలందిస్తున్న మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం సేవలు అద్భుతమని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొనియాడారు. శనివారం కరీంనగర్ రూరల్ మండలంలోని చామన్ పల్లిలో మెడిసిటీ ఆసుపత్రి యాజమాన్యం 3 రోజులపాటు నిర్వహించే "ఉచిత మెగా వైద్య శిబిరం"ను బండి సంజయ్ కుమార్ ప్రారంభించి, అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షల కౌంటర్లను కలియదిరిగారు. నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో రోగులకు




అందిస్తున్న సేవలను, మందుల సరఫరా కౌంటర్లను పరిశీలించారు. అనంతరం మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్, జిల్లా అధ్యక్షులు క్రిష్ణారెడ్డి, నగర మాజీ మేయర్ సునీల్ రావులతో కలిసి సంజయ్ మాట్లాడుతూ చెవి, ముక్కు, గొంతు, చర్మవ్యాధులుసహా అన్ని రకాల వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించడంతోపాటు జనరల్ సర్జరీలకు సంబంధించిన టెస్టులన్నీ ఉచితంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. పేదలకు మంచి చేసే కార్యక్రమనీ, వాళ్ల ప్రాణాలను కాపాడే కార్యక్రమన్నారు. డబ్బున్న వాళ్లు ఎట్లాగూ పెద్ద పెద్ద ఆసుపత్రులకు పోయి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకుని చికిత్స చేయించుకుంటున్నారు. కానీ పేదలు అట్లా కాదనీ. వాళ్లకు అవగాహన తక్కువ. ఒకవేళ రోగమొచ్చినా టెస్ట్ చేయించుకోవడానికి డబ్బుల్లేక ఇబ్బంది పడుతుంటారనీ, మరికొందరు వ్యాధి ముదిరేదాకా నిర్లక్ష్యంగా ఉంటూ చావును కొనితెచ్చుకుంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేశారు. పేదలు, మధ్య తరగతి ప్రజలకు వ్యాధి నిర్ధారణే ఓ పెద్ద "పరీక్ష". ఇట్లాంటి వారి కోసమే 'ఉచిత మెగా వైద్య శిబిరాలు". ఉచితంగా ఆయా పరీక్షలు నిర్వహించడమే కాకుండా ఒకవేళ వ్యాధులేమైనా ఉన్నాయని తేలితే చికిత్స చేయడం తేలిక. ఆపరేషన్ చేయాల్సి వస్తే వాళ్లను బస్సుల్లో మెడిసిటీ ఆసుపత్రికి తీసుకుపోయి ఉచిత భోజన, వసతి కల్పిస్తారు. %వీ=×, జు% స్కాన్, %శ%-రే, రక్త పరీక్షలు కూడా ఉచితంగా చేస్తారు. అట్లాగే ఉచితంగా ఆపరేషన్ చేస్తారు. ఒకవేళ ఏదైనా ఇంప్లాంట్ అవసరమైతే మాత్రమే ఆసుపత్రి యాజమాన్యం దానికి అవసరమైన ఛార్జీలు వసూలు చేస్తారు. ఇంత మంచి అవకాశం కల్పిస్తున్న ఆసుపత్రి యాజమాన్యానికి, ముఖ్యంగా మెడిసిటి హాస్పిటల్ సిఇఒ ఇనిష్ మర్చంట్ కు నా ప్రత్యేక అభినందనలు. ప్రజలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోకపోవడంవల్ల రోగాలు ముదిరిపోయేదాకా బయటపడటం లేదనీ, తద్వారా ప్రాణాలు పోతున్నాయి. హెపటైటిస్ వ్యాధితో ప్రతిరోజు 3వేల 500 మంది చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ ఆందోళన వ్యక్తం చేస్తోందనీ, క్షయ వ్యాధితో నిత్యం వేలాది మంది చనిపోతున్నారనీ చెప్పారు. క్యాన్సర్ వ్యాధితో నిత్యం మృత్యువుతో పోరాడుతున్న వారు మన రాష్ట్రంలోనే లక్షల సంఖ్యలో ఉన్నారనీ తెలిపారు. దీనికి కారణం వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకోకపోవడమే. అట్లాగే గుండె పోటుతో చనిపోతున్న వారిలో ఎక్కువగా కరీంనగర్, ఖమ్మం జిల్లాల ప్రజలే ఉన్నట్లు అనేక గణాంకాలు చెబుతున్నాయనీ చెప్పారు. వైద్య పరీక్షలు నిర్వహించుకోవడంవల్ల ఆయా వ్యాధులున్నట్లు తేలితే మొదటి స్టేజీలోనే ఆ రోగాలను పూర్తిగా నయం చేయవచ్చన్నారు. సాధారణ మనషులుగా మార్చేలా చికిత్స మనకు అందుబాటులో ఉందనీ కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాన్ని అమలు చేస్తోంది. 5 లక్షల రూపాయల వరకు ఉచితంగా చికిత్స చేయించుకునే అవకాశ ముందన్నారు. దేశంలోని 10 కోట్ల కుటుంబాలు అంటే దాదాపు 40 నుండి 50 కోట్ల మంది 'ఆయుష్మాన్ భారత్' కార్డు ద్వారా లబ్ది పొందుతున్నారనీ చెప్పారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం ఏదైనా ఉందంటే అది 'ఆయుష్మాన్ భారత్' మాత్రమే అన్నారు. అట్లాగే రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ స్కీం ద్వారా సేవలందిస్తోంది. ప్రైవేట్ ఆసుపత్రులకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంవల్ల 'ఆరోగ్యశ్రీ' ద్వారా సేవలందించేందుకు చాలా ఆసుపత్రులు నిరాకరిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే ఆరోగ్యశ్రీ బకాయిలను చెల్లించాలని కోరుతున్నా. తద్వారా పేదల ప్రాణాలను కాపాడాలని కోరుతున్నా. ఉచిత మెగా వైద్య శిబిరాలను నిర్వహిస్తున్న ప్రజల ప్రాణాలను కాపాడటంతో మెడిసిటీ డాక్టర్లు చేస్తున్న క్రుషి భేష్. వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయడంతోపాటు ఏమైనా వ్యాధులు ఉన్నాయని తెలిస్తే వాటికి చికిత్సకు అవసరమైన మందులు ఇవ్వడం, సర్జరీలు అవసరమైతే పేదలను ఉచితంగా బస్సుల్లో ఆసుపత్రికి తీసుకెళ్లి ఉచిత భోజన, వసతి సౌకర్యం కల్పించి ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ వంటి హెల్త్ కార్డులుంటే వారికి ఆపరేషన్లు నిర్వహించి పూర్తిగా ఆరోగ్యవంతులుగా మార్చి ఇంటికి పంపుతున్నారు. ఆసుపత్రి యాజమాన్యాన్ని, డాక్టర్లను, సిబ్బందిని మనస్పూర్తిగా అభినందిస్తున్నా. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తల్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, పార్లమెంట్ కన్వీనర్ బోయినిపెల్లి ప్రవీణ్ రావు, మండల అధ్యక్షులు ఏం. సంతోష్ కుమార్, నాయకులు వేల్పుల శ్రీనివాస్, అడేపు శ్రీకాంత్, దూడం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# గర్భస్థ పిండ, లింగ నిర్ధారణ పరీక్షా చట్టం అమలు కోసం మల్టి మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం

(భారత శక్తి ప్రతినిధి) కామారెడ్డి, మార్చి 22: శనివారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పి.సి.పి.ఎన్.డి.టి.( గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా ) చట్టం అమలు కోసం జిల్లా మల్టి



మెంబర్ అప్రాప్రియేట్ అథారిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కలెక్టర్ ఛాంబర్ లో నిర్వహించబడినది. ఇట్టి సమావేశంలో జిలా జడ్జ్ మాట్లాడుతూ, స్కానింగ్ కేంద్రాల్లో రికార్డులు , రిజిష్టర్ ల నిర్వహణ పకడ్బందీగా ఉండేటట్లు చూడాలి, గర్భస్థ పిండ లింగ నిర్ధారణ పరీక్షా చట్టంలో గల నిబంధనలు అమలు జరిగేలా పర్యవేక్షించాలి, ఈ చట్టం లోని నిబంధనలు పాటించని స్కానింగ్ కేంద్రాల పట్ల కఠిన వైఖరితో తగు చర్యలు చేపట్టాలని సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ,స్కానింగ్ కేంద్రాలను తరచుగా వైద్య శాఖ అధికారులు తనిఖీలు చేస్తూ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాలపై తీవ్రమైన చర్యలు చేపట్టాలని, నిబంధనలు పాటించని కేంద్రాల గుర్తింపు రద్దు చేయాలని సూచించారు . ఇట్టి సమావేశం అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్ట్ నిబంధనలు పాటించని ఆసుపత్రులకు అనుమతులు మంజూరు చేయకూడదు, ఏవైనా ఆసుపత్రులు రిజిస్ట్రేషన్ లేకుండా ఉంటే వెంటనే వారికి నోటీసులు జారీ చేయాలని తెలిపారు. ఆర్.ఎం.పి.వైద్యుల పట్ల నిఘా పెంచి అర్హత లేకుండా ఆసుపత్రులు నిర్వహిస్తున్న వారి పైన కఠిన చర్యలు తీసుకోవాలని , అర్హత గల వైద్యులు రాసిన మందులనే మెడికల్ షాప్ లలో ఇవ్వాలని మందుల చీటీ లేకుండా మందులు ఇస్తున్న మెడికల్ షాప్ ల పైన చర్యల కోసం తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.. నిబంధనలు పాటించని ఆసుపత్రుల పైన స్కానింగ్ కేంద్రాల పైన చట్ట రీత్యా చర్య ల కోసం అవసరమైతే కేసులు పెట్టాలి సూచించారు.. ఈ సమావేశంలో జిల్లా కోర్టు జడ్జి వర ప్రసాద్ , అడిషనల్ ఎస్.పి. వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం అధికారులు.డా.శిరీష, డా.విద్య, డా.ప్రభు కిరణ్, ఇండియన్ మెడికల్ అసోసియేహన్ కార్యదర్శి డా.అరవింద్ , ఇంచార్జి డెమో వేణుగోపాల్ , ఆరోగ్య విస్తీర్ణ అధికారి చలపతి ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

Printed,Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed at Sri Muktheswara Publications, D.No. 10-1-70/A, Lingojiguda, Opp. H.P Gas Agency, Karmanghat, Saroornagar ,RangaReddy( Dist.), Hyderabad - 500035, Telangana .Published at Plot No.43,Flat No.210,Raja Rjeswari APTS,HUDA Complex,Saroornagar,Ranga Reddy(Dist),Hyderabad.500035, Telangana
Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy